అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్.
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్లటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## దంచి కొడుతున్న వానలు!



హైదరాబాద్ సంపుటి:04 సంచిక :339 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ ఆదివారం- 10 - ఆగస్టు- 2025

# మళ్లీ జన్మంటూ ఉంటే ఇక్కడే పుడతా
# ఇది దేవుడు సృష్టించిన అద్భుతం

- ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా పాడేరులో సీఎం చంద్రబాబు పర్యటన
- గిరిజనుల ఉద్యోగ రిజర్వేషన్లపై జీవో 3ను పునరుద్ధరిస్తామని కీలక ప్రకటన
- ఏజెన్సీలో రోడ్లు, తాగునీటి కోసం వేల కోట్ల నిధులు మంజూరు
- ఏజెన్సీలోని 1,483 గిరిజన గూడేలకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు రూ. 2,850 కోట్లు మంజూరు
- గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటుకు నిర్ణయం
- గత ప్రభుత్వ వైఫల్యం వల్లే జీవో 3 రద్దయిందని విమర్శ
- అరకు కాఫీ, పసుపు వంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెటింగ్ కల్పిస్తామని వెల్లడి




గిరిజనుల అభివృద్ధి రాష్ట్ర సమగ్ర వికాసానికి కీలకమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని లగిశపల్లిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి భారీ ప్యాకేజీ ప్రకటించారు. ఏజెన్సీ సమగ్రాభివృద్ధికి, గిరిజనుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పాడేరులో జరిగిన సభలో ప్రసంగించిన ఆయన, గిరిజనుల చిరకాల ఆకాంక్ష అయిన ఉపాధ్యాయ ఉద్యోగాల్లో 100 శాతం రిజర్వేషన్లు కల్పించే జీవో నంబర్ 3ను పునరుద్ధరించే బాధ్యత తనదేనని ఉద్ఘాటించారు. ఏజెన్సీ ప్రాంతాలను దేవుడు సృష్టించిన అద్భుతంగా అభివర్ణించిన చంద్రబాబు, ఇక్కడి స్వచ్ఛమైన కొండలు, సహజసిద్ధమైన ప్రజల మనస్తత్వం తనను ఆకర్షించాయని తెలిపారు. "మళ్లీ జన్మ ఉంటే ఈ ఏజెన్సీలోనే పుట్టాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. గిరిజనుల సహజ నైపుణ్యం, సామర్థ్యాలను ప్రశంసిస్తూ, వారి అభివృద్ధి ద్వారానే రాష్ట్రం సంపూర్ణ వికాసం సాధ్యమని ఆయన పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మొదటి నుంచి ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడిగా

- మిగతా 2 లో

## అడవిలో రోజంతా చంద్రబాబు
### గిరిజనులతో మమేకం, అరకు కాఫీతో ఉల్లాసం!

- జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పాడేరు ఏజెన్సీలో గిరిజనులతో కలిసి ఉల్లాసంగా జరుపుకున్నారు
- ఉదయాన్నే ఏజెన్సీకి వెళ్లిన చంద్రబాబు రోజంతా అడవిలో కలియ తిరుగుతూ ఆదివాసీలతో గడిపారు
- వంజంగిలో వనదేవత మోదకొండమ్మను ముఖ్యమంత్రి చంద్రబాబు దర్శించుకున్నారు



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇవాళ జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పాడేరు ఏజెన్సీలో గిరిజనులతో కలిసి ఉల్లాసంగా జరుపుకున్నారు. ఉదయాన్నే ఏజెన్సీకి వెళ్లిన చంద్రబాబు రోజంతా అడవిలో కలియ తిరుగుతూ ఆదివాసీలతో గడిపారు. ఈ సందర్భంగా వారి జీవన స్థితిగతుల్ని అడిగి తెలుసుకున్నారు. అక్కడే అరకు కాఫీ తాగారు. అనంతరం అక్కడే ఏర్పాటు - మిగతా 2 లో

## రాఖీ పండుగ అంటే కేవలం ఒక దారం కాదు

- రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్
- రాఖీ అంటే అనుబంధాల భావోద్వేగాలకు సంకేతమన్న డిప్యూటీ సీఎం
- ఆడపడుచులకు ఎప్పుడూ అండగా ఉంటానని హామీ
- మహిళలకు మేలు చేయడానికి తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యతను ఇస్తోందని పవన్ తెలిపారు
- ప్రజాజీవితంలో తాను వేసే అడుగుల్లో ఆడపడుచులకు ఎప్పుడూ అండగా నిలుస్తానని చెప్పుకొచ్చారు


2 లో

## ఢిల్లీలో భారీ వర్షాలు
# కూలిన 100 అడుగుల గోడ

- గోడ కూలిన ఘటనలో 8 మంది మృతి
- ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కూలిన ఓ ఇంటి గోడ
- మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులు
- ఢిల్లీలో కుండపోత వర్షం
- జైత్‌పూర్ ప్రాంతంలోని మురికివాడలో కూలిన గోడ
- ఇద్దరు చిన్నారులు సహా ఎనిమిది మంది మృతి



ఢిల్లీలో ఘోర ప్రమాదం జరిగింది. దాదాపు 100 అడుగుల పొడవు ఉన్న గోడ ఒక్కసారి కూలిపోయింది. ఆ శిథిలాలన్నీ అక్కడే ఉన్న మురికివాడలపై పడ్డాయి. దీంతో ఎనిమిది మంది మరణించారు. అనేక మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, అధికారులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జైత్‌పూర్‌లోని హరినగర్‌లో ఆ ఘటన జరిగింది. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఓ ఇంటి గోడ కూలింది. ఘటనాస్థలిలో ఒక పాత ఆలయం ఉంది. ఆ పక్కనే అనేక మంది గుడిసెల్లో నివసిస్తున్నారు. - మిగతా 2 లో

## 5 పాక్ యుద్ధ విమానాలను కూల్చేశాం



2 లో

- ఎయిర్ ఫోర్స్ చీఫ్ ఆపరేషన్ సిందూర్ లో పాక్ కు జరిగిన నష్టంపై తాజాగా వివరణ
- పాక్ భూభాగంలోని ఉగ్రవాద క్యాంపులను ధ్వంసం చేయడానికి క్షిపణులు వినియోగించామని చెప్పారు
- మరో భారీ విమానాన్ని కూడా నేలకూల్చామన్న ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్
- వీటిని కూల్చేసిన ఘనత ఎస్ - 400 దేనని వెల్లడి
- రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎస్ - 400 డిఫెన్స్ మిసైల్ లాంచర్ తో ఈ ఐదు విమానాలతో పాటు మరో భారీ విమానాన్ని కూడా కూల్చేశామని అమర్ ప్రీత్ సింగ్ వివరించారు

## బెంగళూరులో 3 వందే భారత్ రైళ్లు ప్రారంభించనున్న ప్రధాని మోదీ

- నాడు కర్ణాటకలో పర్యటించనున్న ప్రధాని నరేంద్ర మోదీ
- బెంగళూరు నుంచి మూడు కొత్త వందే భారత్ రైళ్ల ప్రారంభం
- నమ్మ మెట్రో రెండో దశలో 'ఎల్లో లైన్'ను జాతికి అంకితం
- సుమారు రూ. 15,610 కోట్లతో మెట్రో మూడో దశకు శంకుస్థాపన
- ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న బెంగళూరు-బెళగావి మధ్య రైలు సేవలు
- కొత్త ప్రాజెక్టులతో బెంగళూరులో భారీగా పెరగనున్న కనెక్టివిటీ



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం నాడు కర్ణాటక రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన బెంగళూరు నగర వాసులకు ఒకే రోజు రెండు కీలకమైన కానుకలు అందించనున్నారు. నగరంలో అత్యంత కీలకమైన మెట్రో ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు, మూడు కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు పచ్చజెండా ఊపి ప్రారంభించనున్నారు. వివరాల్లోకి వెళితే, ఆదివారం ఉదయం 11 గంటలకు

- మిగతా 2 లో

# హైదరాబాద్‌లో వరద కష్టాలకు చెక్ !

- ప్రతీ రోజు సాయంత్రమైందంటే చాలు వరుణుడు ఎక్కడ గర్జిస్తాడోనని సిటీలో జనం జంకుతున్నారు
- గంటల పాటు కురుస్తున్న వర్షాలతో రోడ్లన్నీ వాగులను తలపిస్తున్నాయి
- దారులపై వరద పోటెత్తుతుండటంతో చెరువుల్లో పడవల్లా వాహనాలు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది
- ఎట్టకేలకు అధికార యంత్రాంగానికి కీలక ఆదేశాలు జారీ చేసింది
- ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌లోని వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశాలు జారీ
- వచ్చే వందేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కొత్త మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు
- హైదరాబాద్‌లో వరద సమస్యకు మూసీ పునరుజ్జీవనమే శాశ్వత పరిష్కారం అని సీఎం స్పష్టం



గత కొన్నిరోజులుగా హైదరాబాద్‌ను వర్షాలు వదిలిపెట్టడం లేదు. భారీ వర్షాలు మహా నగరాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ప్రతీ రోజు సాయంత్రమైందంటే చాలు వరుణుడు ఎక్కడ గర్జిస్తాడోనని సిటీలో జనం జంకుతున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో భాగ్యనగర జీవనం అస్తవ్యస్తంగా మారుతోంది. గంటల పాటు కురుస్తున్న వర్షాలతో రోడ్లన్నీ వాగులను తలపిస్తున్నాయి. దారులపై వరద పోటెత్తుతుండటంతో చెరువుల్లో పడవల్లా వాహనాలు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇళ్లలోకి వర్షపు నీరు చేరి నానా అవస్థలు పడుతున్నారు. హైదరాబాద్‌లో ఈ బాధలు ఎప్పుడు తప్పుతాయా అని ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. ఎట్టకేలకు అధికార యంత్రాంగానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకపై వర్షాలతో ఇబ్బందులు తలెత్తకుండా పరిష్కార మార్గాలపై ప్రభుత్వం దిశానిర్దేశం చేసింది.

- మిగతా 2 లో


## రాజకీయాలు వద్దనుకుంటున్నా

- మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు
- తనకు 73 సంవత్సరాలు వచ్చాయన్న మల్లారెడ్డి
- వచ్చే ఎన్నికల నాటికి రాజకీయాల నుంచి తప్పుకునే ఆలోచనలో ఉన్నానని వెల్లడి
- ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో ఉన్నానన్న మల్లారెడ్డి
- ఇక ఏవైపు చూడాల్సిన అవసరం లేదని స్పష్టీకరణ



బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను బీజేపీ వైపా, టీడీపీ వైపా, బీఆర్ఎస్ వైపా అనేది కాదని... ప్రస్తుతం తాను బీఆర్ఎస్ పార్టీలో ఉన్నానని... వచ్చే ఎన్నికల నాటికి - మిగతా 2 లో


## హైదరాబాద్-విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్


2 లో

- రాఖీ పండగ సందర్భంగా సొంతూళ్లకు బయలుదేరిన నగరవాసులు
- హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై తీవ్రమైన ట్రాఫిక్ జామ్
- వనస్థలిపురం నుంచి అబ్దుల్లాపూర్‌మెట్ వరకు బారులు తీరిన వాహనాలు
- ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద కూడా దాదాపుగా స్తంభించిన రాకపోకలు
- గమ్యస్థానాలకు చేరడంలో ఆలస్యంతో ప్రయాణికుల తీవ్ర ఇబ్బందులు

# సంపాదకీయం

## పదోన్నతుల్లో మల్టీ సమస్య



తెలంగాణ ఏర్పాటు అనంతరం ఏర్పడ్డ కొత్త జిల్లాల వల్ల స్థానికులకే ఉద్యోగాలు దక్కుతాయన్న ఆశలు నిరుద్యోగుల్లో రేకెత్తాయి. పదోన్నతులు స్థానిక జిల్లా వారికే దక్కుతాయని ఉద్యోగులూ ఆశపడ్డారు. కానీ 317, 3 జీవోలు ఉపాధ్యాయుల ఆశలను అడియాసలు చేశాయి. 317 జీవో కారణంగా ఉమ్మడి జిల్లాల నుంచి కొత్త జిల్లాలకు ఉపాధ్యాయుల కేటాయింపు ఒక ప్రహసనంగా మారింది. స్థానికతకు ఏ మాత్రం ప్రాధాన్యం ఇవ్వకుండా సీనియారిటీని మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం వల్ల సొంత జిల్లాకు ఎందరో దూరమయ్యారు. ఈ పరిస్థితిని దూరం చేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం కొంత కృషి చేసింది. కానీ 'చేతులు కాలాక ఆకులు పట్టుకున్న' చందంగా ఆ కృషి ఫలితం అంతంత మాత్రంగానే ఉంది. జీవో నెం.3 కూడా ఉపాధ్యాయులకు పదోన్నతుల పట్ల నిర్లిప్తతను కలిగించింది. జిల్లా స్థాయిలోని ప్రధానోపాధ్యాయ పోస్టును ఒకేసారి మల్టీజోన్ స్థాయికి మార్చడంతో ఖమ్మం జిల్లా నుంచి మెదక్ జిల్లాకు, మెదక్ నుంచి ఆదిలాబాద్‌కు పదోన్నతిలోనో, బదిలీలోనో వెళ్లక తప్పని పరిస్థితి. హెచ్‌ఎం పోస్టుల భర్తీలో మల్టీజోన్ల వ్యవస్థ ఉపాధ్యాయుల పదోన్నతి ఆశలకు నీళ్లొదిలేలా చేస్తోంది.కొత్తగా ఏర్పాటైన జిల్లాల ప్రాతిపదికన 95 శాతం ఉద్యోగాలు స్థానిక యువతకే అందాలని గత ప్రభుత్వం సంకల్పించింది. తొలిదశలో 31 జిల్లాలతో కొత్త జోనల్ వ్యవస్థను రూపొందించారు. ఈ ప్రతిపాదనకు 2018 ఆగస్టు 29న నాటి రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఆ తర్వాత నారాయణపేట, ములుగు జిల్లాలు ఏర్పాటయ్యాయి. జోగుళాంబ జోన్‌లో ఉన్న వికారాబాద్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపడంతో పాటు, కొత్తగా ఏర్పడిన ఆ రెండు జిల్లాలను పరిగణనలోకి తీసుకుంటూ నాటి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రపతికి సవరణలు పంపింది. '371%-%డి'లోని 1, 2 క్లాజుల కింద తెలంగాణ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ (ఆర్గనైజేషన్ ఆఫ్ రెగ్యులేషన్ ఆఫ్ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్) ఆర్డర్%-%2018 ప్రకారం వీటికి రాష్ట్రపతి ఆమోదముద్ర లభించింది. తర్వాత కేంద్ర హోం మంత్రిత్వశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ప్రకారం మల్టీ జోన్%-%1 కింద కాళేశ్వరం, బాసర, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి జోన్లు వస్తాయి. మల్టీజోన్ - 2 కింద యాదాద్రి, చార్మినార్, జోగుళాంబ జోన్లు వస్తాయి. ఈ వ్యవస్థకు అనుగుణంగా విద్యాశాఖ కూడా కొన్ని మార్పులు చేసింది. ఉమ్మడి రాష్ట్రంలో 2009 జనవరి 23న వెలువడ్డ నెం. 10 జీవో ప్రకారం గెజిటెడ్ హెచ్‌ఎం పోస్టుకు భర్తీ యూనిట్‌ను జిల్లాగా పేర్కొన్నారు. ఆ తర్వాత సరిగ్గా 14 ఏళ్ల తర్వాత 2023 జనవరి 23న ఈ జీవోకు సవరణ చేస్తూ తెచ్చిన జీవో నెం. 3 ఉపాధ్యాయ వ్యవస్థను అతలాకుతలం చేసింది. ఈ సవరణ గెజిటెడ్ హెచ్‌ఎం పోస్టులను మల్టీజోనల్ పరిధిలోకి తెచ్చింది. నియామకాలు, సీనియారిటీ, బదిలీలు మొదలైన వాటన్నింటికీ ఈ జీవో వర్తిస్తుంది. ఈ జీవో ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని రెండు మల్టీ జోన్లుగా విభజించారు. పై విధంగానే మల్టీ జోన్%-%1 కిందికి కాళేశ్వరం, బాసర, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి జోన్లనుబీ మల్టీజోన్%-%2 కిందికి యాదాద్రి, చార్మినార్, జోగుళాంబ జోన్లను తెచ్చారు. ఈ విధంగా విభజించడం వల్ల హెచ్‌ఎం పోస్టు మల్టీజోన్ స్థాయికి రావడంతో మెదక్, సిద్దిపేట జిల్లాలకు చెందిన ఉపాధ్యాయులు సుదూర ప్రాంతాలకు కూడా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. సొంత జిల్లాలో ఖాళీలు లేకపోవడంతో బదిలీ అయిన జిల్లాలోనే బతుకీడుస్తున్న ఉపాధ్యాయులెందరో!వివిధ జిల్లాల సెలక్షన్ కమిటీల ద్వారా ఉద్యోగాలు పొంది, తర్వాత పదోన్నతుల్లో జోన్, మల్టీ జోన్ స్థాయిలో కామన్ సీనియారిటీ ఉండడం వల్ల కొన్ని జిల్లాల వారు తీవ్రంగా నష్టపోతారు. భర్తీ ప్రక్రియ వివిధ జిల్లాల్లో ఏకకాలంలో జరగకపోవడం, ఒకే డీఎస్సీ వారు నెలలు, సంవత్సరాల తేడాతో అపాయింట్‌మెంట్ ఆర్డర్లు పొందడం వల్ల కొన్ని జిల్లాల ఉద్యోగులకు తీవ్రంగా నష్టం జరుగుతుంది. రెండు దశాబ్దాలు ఒకే క్యాడర్‌లో పని చేసినా పదోన్నతి దక్కని పరిస్థితులు ఇప్పుడు విద్యా వ్యవస్థలో ఉన్నాయి. ఇప్పటికే పదోన్నతుల కారణంగా వివిధ జిల్లాల్లోని పోస్టులను స్థానికేతరులైనవారు పొందారు. వారి జిల్లాలో అవకాశం లేకపోవడంతో ఇతర జిల్లాలకు వెళ్లడం వల్ల అక్కడున్న వారి పదోన్నతి అవకాశాలు దెబ్బతింటున్నాయి. ఉదాహరణకు ఖమ్మం, కొత్తగూడెం, కరీంనగర్, హనుమకొండ, వరంగల్ తదితర జిల్లాల్లో పదోన్నతి పొందిన వారు%-% ఖాళీలు తక్కువ ఉండడంతో, తప్పనిసరి పరిస్థితుల్లో ఇతర జిల్లాలకు వెళ్లాల్సి వచ్చింది. మరోవైపు కామారెడ్డి, నిజామాబాద్, సిద్దిపేట, మెదక్ వంటి జిల్లాల్లోని ఖాళీలు అధిక శాతం ఇతర జిల్లాల ప్రధానోపాధ్యాయులతో నిండిపోయాయి. తత్ఫలితంగా తాము తమ జిల్లాకు వెళ్లడానికి అనువుగా ముందుగా బదిలీలు నిర్వహించాలన్న డిమాండ్ ఆయా ఉపాధ్యాయుల నుంచి వస్తోంది.ఇలా హెచ్‌ఎం పోస్టులు ఇతర జిల్లాల వారితో నిండిపోవడం వల్ల భవిష్యత్తులో ఆయా జిల్లాల్లో కింది క్యాడర్లలో పనిచేస్తున్న వారి పదోన్నతి ఆశలు అడుగంటుతాయి. నిరుద్యోగులకు తర్వాతి డీఎస్సీల్లో పోస్టులు భారీగా తగ్గిపోవడమో, అసలే లేకుండా పోవడమో జరుగుతుంది. ఉపాధ్యాయులకు, నిరుద్యోగులకు ప్రతికూల ప్రభావాన్ని కలిగించే మల్టీ జోనల్ వ్యవస్థ వల్ల ఏర్పడుతున్న సమస్యల నివారణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. హెచ్‌ఎం పోస్టులకు భర్తీ యూనిట్‌ను ఉమ్మడి జిల్లా స్థాయికి మార్చాలి. పదోన్నతి, బదిలీ కారణంగా గతంలో ఇతర జిల్లాలకు వెళ్లిన ప్రధానోపాధ్యాయులకు మొదట సొంత ఉమ్మడి జిల్లాకు బదిలీ సౌకర్యం కల్పించాలి. తర్వాత ఉమ్మడి జిల్లా స్థాయిలోనే పదోన్నతి కౌన్సిలింగ్ నిర్వహించాలి. 317, 3 జీవోల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న హెచ్‌ఎంలకు, పదోన్నతుల ఆశావహులకు ప్రభుత్వం న్యాయం చేయాలి.

## రాఖీ పండుగ అంటే కేవలం ఒక దారం కాదు

**మొదటిపేజీ తరువాయి** - రాఖీ పండుగ సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. అక్కచెల్లెళ్లకు, అన్నదమ్ములకు మధ్య అనుబంధాన్ని చూపే వేడుక రాఖీ పౌర్ణమి అని ఆయన చెప్పారు. రాఖీ అంటే కేవలం ఒక దారం కాదని... అది మన మధ్య అనుబంధాలకు భావోద్వేగాల సంకేతమని పేర్కొన్నారు. మహిళలకు మేలు చేయడానికి తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యతను ఇస్తోందని పవన్ తెలిపారు. తల్లికి వందనం, దీపం-2 పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఆగస్ట్ 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. ప్రజాజీవితంలో తాను వేసే అడుగుల్లో ఆడపడుచులకు ఎప్పుడూ అండగా నిలుస్తానని చెప్పుకొచ్చారు. తాను ఎప్పుడూ మహిళల అభివృద్ధి కోసం ఆలోచిస్తుంటానని చెప్పారు.

## 5 పాక్ యుద్ధ విమానాలను కూల్చేశాం

**మొదటిపేజీ తరువాయి** - ఆపరేషన్ సిందూర్ తో పాకిస్థాన్ కు భారీగా నష్టం వాటిల్లిందని భారత వాయుసేన చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తాజాగా వెల్లడించారు. పక్కా ప్రణాళికతో ఆపరేషన్ సిందూర్ నిర్వహించామన్నారు. పాక్ భూభాగంలోని ఉగ్రవాద క్యాంపులను ధ్వంసం చేయడానికి క్షిపణులు వినియోగించామని చెప్పారు. ప్రతిదాడులు చేసేందుకు పాకిస్థాన్ ప్రయత్నించగా మన సేనలు సమర్థమంతంగా అడ్డుకున్నాయని వివరించారు. ఈ క్రమంలో పాకిస్థాన్ యుద్ధ విమానాలు మన సరిహద్దుల్లోకి రాగా ఐదు ఫైటర్ జెట్లను కూల్చేశామని చెప్పారు.రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎస్ - 400 డిఫెన్స్ మిసైల్ లాంచర్ తో ఈ ఐదు విమానాలతో పాటు మరో భారీ విమానాన్ని కూడా కూల్చేశామని అమర్ ప్రీత్ సింగ్ వివరించారు. వీటన్నింటినీ గాల్లోనే ఎదుర్కొన్నామని చెప్పారు. అదే సమయంలో ఎయిర్ బేస్ లో పార్క్ చేసిన మరో రెండు విమానాలను కూడా మన క్షిపణులు ధ్వంసం చేశాయని వివరించారు. S-400 గగనతల రక్షణ వ్యవస్థ, డ్రోన్ వ్యవస్థలు బాగా పనిచేశాయని అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు.

## రాజకీయాలు వద్దనుకుంటున్నా



రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకునే ఆలోచనలో ఉన్నానని చెప్పారు. తనకు 73 సంవత్సరాలు వచ్చాయని... ఈ వయసులో ఏవైపూ చూడాల్సిన అవసరం లేదని అన్నారు.ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రి అయ్యానని... ఇంకా మూడేళ్లు రాజకీయాల్లో ఉంటానని చెప్పారు. ఆ తర్వాత రాజకీయం వద్దనుకుంటున్నానని... ప్రజలకు సేవ చేస్తూ కాలేజీలు, యూనివర్శిటీలు నడిపిద్దామనుకుంటున్నానని తెలిపారు. హైదరాబాద్ లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# మళ్లీ జన్మంటూ ఉంటే ఇక్కడే పుడతా ఇది దేవుడు సృష్టించిన అద్భుతం

**మొదటిపేజీ తరువాయి** -

ఎన్టీఆర్‌ను గుర్తు చేస్తూ, ఆ దిశగా తమ ప్రభుత్వం కృషి కొనసాగిస్తుందని చంద్రబాబు తెలిపారు.ఏజెన్సీలోని 1,483 గిరిజన గూడేలకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు రూ. 2,850 కోట్లు మంజూరు చేస్తున్నామని చంద్రబాబు ప్రకటించారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికీ పరిశుభ్రమైన తాగునీరు అందిస్తామని, దీని కోసం రూ. 220 కోట్లతో పనులు చేపడుతున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలను మెరుగుపరిచేందుకు రూ. 482 కోట్ల వ్యయంతో ఐదు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు పాడేరు, రంపచోడవరం, శ్రీశైలం ఐటీడీఏల పరిధిలోనూ ఆసుపత్రులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.జీవో నంబర్ 3 రద్దు కావడానికి గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని చంద్రబాబు ఆరోపించారు. తమ హయాంలో గిరిజన యువతకు న్యాయం చేసేందుకు రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ఆధారంగా జీవో తెచ్చామని, కానీ గత ప్రభుత్వం కోర్టులో సరిగ్గా వాదనలు వినిపించలేకపోయిందని విమర్శించారు. న్యాయపరమైన అంశాలను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా ఈ జీవోను పునరుద్ధరించి గిరిజనులకు న్యాయం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.ఏజెన్సీ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా బ్రాండింగ్ కల్పిస్తామని చంద్రబాబు తెలిపారు. కాఫీ, మిరియాలు, పసుపు వంటి ఆర్గానిక్ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి ధర లభించేలా చూస్తామన్నారు. వెదురు ఉత్పత్తుల ద్వారా 5 వేల మంది గిరిజన మహిళలకు ఏడాదికి లక్ష రూపాయల ఆదాయం వచ్చేలా ప్రత్యేక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు.

టూరిజం హబ్స్‌గా ఏజెన్సీ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని, యువతకు ఇక్కడే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాలైన పెన్షన్ల పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం వంటివి ఇప్పటికే అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం తనకు రెండు కళ్ల వంటివని, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అన్ని చర్యలు

## అడవిలో రోజంతా చంద్రబాబు..! గిరిజనులతో మమేకం..అరకు కాఫీతో ఉల్లాసం..!

**మొదటిపేజీ తరువాయి** -

చేసిన బహిరంగ సభలోనూ చంద్రబాబు పాల్గొన్నారు.ఉదయం పాడేరు మండలం, వంజంగిలో అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన సీఎం చంద్రబాబుకు జిల్లా మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పాడేరు మండలం వంజంగిలో వనదేవత మోదకొండమ్మను ఆయన దర్శించుకున్నారు. అనంతరం గ్రామంలోని కాఫీ ప్లాంటేషన్లోని తోటలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. అనంతరం కాఫీ ప్లాంటేషన్ పెంపకందారులతో చంద్రబాబు మాట్లాడారు. ప్రజావేదిక వద్ద గిరిజన ప్రాంతంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అలాగే గిరిజన ఉత్పత్తులకు సంబంధించిన స్టాళ్లను పరిశీలించారు. గిరిజన ఉత్పత్తులకు సంబంధించిన లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఉత్పత్తుల విక్రయాలు ఎలా ఉన్నాయని ఆరా తీశారు. గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెటింగ్ జరిగేలా చూడాలన్నారు. గిరిజన ఉత్పత్తులకు సంబంధించి మరింత మార్కెటింగ్ వచ్చేలా ప్రముఖ కంపెనీల భాగస్వామ్యం కల్పించేలా చేసే అంశంపై ఆలోచన చేయాలని చెప్పారు. ఆర్గానిక్ ఆహార ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహమివ్వాలని చంద్రబాబు సూచించారు. అలాగే గంజాయి సాగు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని అధికారుల్ని అడిగారు. త్వరలోనే జీరో గంజా ప్రాంతంగా ప్రకటిస్తామని వారు తెలిపారు. సెరీకల్చర్ ద్వారా వచ్చిన పట్టుదారాలతో నేసిన వస్త్రాలను పరిశీలించిన సీఎం చంద్రబాబు. నిఫ్ట్ వంటి సంస్థలతో కలిసి పని చేయడం ద్వారా ఏజెన్సీలో నేసిన వస్త్రాలకు మంచి డిమాండ్ వచ్చేలా చేయవచ్చని సూచించారు. ఏజెన్సీలో నేసిన వస్త్రాల మార్కెటింగ్ కోసం మంచి భాగస్వాములను అన్వేషించాలని సీఎం ఆదేశించారు. ఏజెన్సీలో నేసిన ఓ చీరను కొనుగోలు చేశారు. స్టాల్లో డ్వాక్రా మహిళ ఏర్పాటు చేసిన అరకు కాఫీ స్టార్ సందర్శించి కాఫీ సేవించారు. అలాగే ఆమెకు ఆదాయం ఎంత వస్తుందని అడిగిన ముఖ్యమంత్రి.. కుకీస్, మిల్లెట్ బిస్కట్లు,

# ఢిల్లీలో భారీ వర్షాలు కూలిన 100 అడుగుల గోడ

**మొదటిపేజీ తరువాయి** - శుక్రవారం రాత్రి కురిసన భారీ వర్షాలకు అకస్మాత్తుగా గోడ కూలింది. దీంతో అనేక మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. ఎనిమిది మంది చనిపోయారు.మృతుల్లో ఇద్దరు



మహిళలు, ఇద్దరు బాలికలు ఉన్నట్లు సమాచారం. మృతులను షబీబుల్ (30), రబీబుల్ (30), అలీ (45), రుబీనా (25), డాలీ (25), రుఖ్సానా (6), హసీనా (7)గా అధికారులు గుర్తించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కూలిపోయే స్థితిలో ఉన్న నివాసాలలో ఉండొద్దని అధికారులు వెల్లడించారు.అయితే విష్యత్తులో అలాంటి సంఘటన జరగకుండా ఉండటానికి ప్రజలను తరలించామని అడిషనల్ డీసీపీ సౌత్ ఈస్ట్ ఐశ్వర్య వర్మ తెలిపారు. గోడ కూలినట్లు సమాచారం అందిందని చెప్పారు. 5-7 నిమిషాల్లో పోలీసులు అక్కడికి చేరుకున్నారని చెప్పారు. గాయపడిన వారిని హుటాహుటిన ఆస్పత్రి తరలించామని పేర్కొన్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని వెల్లడించారు.మరోవైపు, ఢిల్లీలో శుక్రవారం రాత్రి నుంచి కురుస్తున్న కుంభవృష్టితో పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులు నదులను తలపిస్తున్నాయి. శనివారం కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో వాతావరణ శాఖ రెడ్ అలర్ట్?ను ఇప్పటికే జారీ చేసింది. అదే సమయంలో వర్షాల నేపథ్యంలో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. 200లకు పైగా విమానాలు ఆలస్యమయ్యాయి. విమాన సర్వీసులకు సంబంధించి ప్రయాణికులు ఎప్పటికప్పుడు తమ తమ ఎయిర్‌లైన్ల నుంచి తాజా సమాచారం తెలుసుకోవాలని సూచించింది దిల్లీ ఎయిర్‌పోర్ట్.ఢిల్లీలో ఘోర ప్రమాదం జరిగింది. దాదాపు 100 అడుగుల పొడవు ఉన్న గోడ ఒక్కసారి కూలిపో యింది. ఆ శిథిలాలన్నీ అక్కడే ఉన్న మురికివాడలపై పడ్డాయి. దీంతో ఎనిమిది మంది మరణించారు. అనేక మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, అధికారులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జైత్‌పుర్‌లోని హరినగర్‌లో ఆ ఘటన జరిగింది. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఓ ఇంటి గోడ కూలింది. ఘటనాస్థలిలో ఒక పాత ఆలయం ఉంది. ఆ పక్కనే అనేక మంది గుడిసెల్లో నివసిస్తున్నారు. శుక్రవారం రాత్రి కురిసన భారీ వర్షాలకు అకస్మాత్తుగా గోడ కూలింది. దీంతో అనేక మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. ఎనిమిది మంది చనిపోయారు.మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు బాలికలు ఉన్నట్లు సమాచారం. మృతులను షబీబుల్ (30), రబీబుల్ (30), అలీ (45), రుబీనా (25), డాలీ (25), రుఖ్సానా (6), హసీనా (7)గా అధికారులు గుర్తించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కూలిపోయే స్థితిలో ఉన్న నివాసాలలో ఉండొద్దని అధికారులు వెల్లడించారు.అయితే విష్యత్తులో అలాంటి సంఘటన జరగకుండా ఉండటానికి ప్రజలను తరలించామని అడిషనల్ డీసీపీ సౌత్ ఈస్ట్ ఐశ్వర్య వర్మ తెలిపారు. గోడ కూలినట్లు సమాచారం అందిందని చెప్పారు. 5-7 నిమిషాల్లో పోలీసులు అక్కడికి చేరుకున్నారని చెప్పారు. గాయపడిన వారిని హుటాహుటిన ఆస్పత్రి తరలించామని పేర్కొన్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని వెల్లడించారు.మరోవైపు, ఢిల్లీలో శుక్రవారం రాత్రి నుంచి కురుస్తున్న కుంభవృష్టితో పలు లోతట్టు ప్రాంతాలు జలమయ మ య్యాయి. రహదారులు నదులను తలపిస్తున్నాయి. శనివారం కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో వాతావరణ శాఖ రెడ్ అలర్ట్‌ను ఇప్పటికే జారీ చేసింది. అదే సమయంలో వర్షాల నేప థ్యంలో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. 200లకు పైగా విమానాలు ఆలస్యమయ్యాయి. విమాన సర్వీసులకు సంబం ధించి ప్రయాణికులు ఎప్పటికప్పుడు తమ తమ ఎయిర్‌లైన్ల నుంచి తాజా సమాచారం తెలుసుకోవాలని సూచించింది దిల్లీ ఎయిర్‌పోర్ట్.

## బెంగళూరులో 3 వందే భారత్ రైళ్లు ప్రారంభించనున్న ప్రధాని మోదీ

**మొదటిపేజీ తరువాయి** - బెంగళూరులోని కేఎస్ఆర్ రైల్వే స్టేషన్‌లో ప్రధాని మోదీ 3 వందే భారత్ రైళ్లను ప్రారంభిస్తారు. వీటిలో బెంగళూరు-బెళగావి, అమృత్‌సర్-శ్రీ మాతా వైష్ణో దేవి కాట్రా, నాగ్‌పూర్ (అజ్నీ)-పుణె మార్గాల్లో నడిచే రైళ్లు ఉన్నాయి. దాంతో, కర్ణాటక రాష్ట్రం నుంచి నడిచే వందే భారత్ రైళ్ల సంఖ్య 11కి పెరిగింది.అంతేకాదు... బెంగళూరు-బెళగావి మధ్య ప్రీమియం రైలు సేవలకు సంబంధించి ప్రజల చిరకాల డిమాండ్ నెరవేరనుంది. ఈ కొత్త రైలుతో ఇరు నగరాల మధ్య ప్రయాణ సమయం దాదాపు గంట వరకు తగ్గనుంది. ఈ రైలు ఉదయం 5:20 గంటలకు బెళగావిలో బయలుదేరి మధ్యాహ్నం 1:50 గంటలకు కేఎస్ఆర్ బెంగళూరుకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 2:20 గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి రాత్రి 10:40 గంటలకు బెళగావికి చేరుకుంటుంది. ఏసీ చైర్ కార్ టికెట్ ధర రూ. 1,575 కాగా,



ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ ధర రూ. 2,905గా ఉంది.రైళ్ల ప్రారంభోత్సవం అనంతరం, మధ్యాహ్నం 1 గంటకు ప్రధాని మోదీ పట్టణ కనెక్టివిటీ ప్రాజెక్టులపై దృష్టి సారిస్తారు. బెంగళూరు మెట్రో రెండో దశలో భాగంగా నిర్మించిన 'ఎల్లో లైన్'ను ఆయన జాతికి అంకితం చేస్తారు. సుమారు రూ. 7,160 కోట్ల వ్యయంతో, 19 కిలోమీటర్ల పొడవున 16 స్టేషన్లతో ఈ మార్గాన్ని నిర్మించారు. ఆర్‌వీ రోడ్ నుంచి ఎలక్ట్రానిక్ సిటీ మీదుగా బొమ్మసంద్ర వరకు ఈ లైన్ అందుబాటులోకి వస్తుంది. ఈ లైన్ ప్రారంభంతో బెంగళూరులో మొత్తం మెట్రో నెట్‌వర్క్ 96 కిలోమీటర్లకు పైగా విస్తరించనుంది. అంతేకాకుండా, సుమారు రూ. 15,610 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బెంగళూరు మెట్రో ఫేజ్-3 ప్రాజెక్టుకు కూడా ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 44 కిలోమీటర్ల పొడవున 31 ఎలివేటెడ్ స్టేషన్లను నిర్మించనున్నారు. ఈ కార్యక్రమాల అనంతరం ప్రధాని బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. ఈ కొత్త ప్రాజెక్టులతో ప్రాంతీయ అనుసంధానం మెరుగుపడటంతో పాటు, ప్రయాణికులకు వేగవంతమైన, ప్రపంచ స్థాయి ప్రయాణ అనుభూతి లభిస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# హైదరాబాద్‌లో వరద కష్టాలకు చెక్

**మొదటిపేజీ తరువాయి** - **శాశ్వత పరిష్కారం దిశగా**

వరదనీటి ప్రవాహానికి అడ్డంకులు ఉండడమే హైదరాబాద్ నగరంలో ఈ దుస్థితి తలెత్తుతోందని అధికారులు వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌లోని వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంలోని వరదనీరు మూసీని చేరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ చెరువు, నాలాలు, ఇతర కాలువలను మూసీకి అనుసంధానం చేయాలని సూచించారు.

**పూర్తి 'ప్రక్షాళన' దిశగా అడుగులు**

ప్రస్తుతం నగరంలోని రోడ్లు, డ్రైనేజీలు 5 సెంటీమీటర్ల వర్షాన్ని కూడా భరించలేవు. కానీ ఇప్పుడు ఒక్కసారిగా 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదవుతోంది. ఈ నేపథ్యంలో తాగునీరు, వరదనీరు, డ్రైనేజీలు, ట్రాఫిక్ వంటి అన్ని వ్యవస్థలను పూర్తిగా అప్‌డేట్ చేసి, వచ్చే వందేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కొత్త మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**పట్టాలెక్కనున్న మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్**

హైదరాబాద్‌లో వరద సమస్యకు మూసీ పునరుజ్జీవనమే శాశ్వత పరిష్కారం అని సీఎం స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ కింద 55 కిలోమీటర్ల పొడవునా మూసీని పునరుద్ధరించనున్నారు. హుస్సేన్‌సాగర్, దుర్గం చెరువు, మీర్ అలం చెరువు వంటి ప్రధాన జలాశయాలను నాలాల ద్వారా మూసీతో అనుసంధానం, నాలాల వెడల్పు ప్రక్రియ వేగవంతం చేయడం, కలుషిత నీటి ప్రవాహాన్ని పూర్తిగా ఆపి, శుద్ధి చేసిన నీరు మాత్రమే మూసీకి చేరేలా సిస్టమ్ అమలు, ఈ చర్యలు పూర్తయితే నగరంలోని లోతట్టు ప్రాంతాలు ముంపు సమస్య నుండి పూర్తిగా బయటపడతాయి.

**మూసీకి అనుసంధానంగా చెరువులు**

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్‌తో పాటు నగరంలోని చెరువులు, కుంటలను కూడా పునరుద్ధరించనున్నారు. హుస్సేన్‌సాగర్, దుర్గం చెరువు, మీర్ అలం చెరువుతో పాటు చిన్నచిన్న చెరువులు కూడా నాలాల ద్వారా మూసీకి అనుసంధానం చేయబడతాయి. దీనివల్ల వర్షపు నీరు నేరుగా కాలనీల్లోకి చేరకుండా, చెరువుల ద్వారా నిల్వవుతుంది. ఎంత వర్షం పడినా, గ్రేటర్ హైదరాబాద్‌లో నీరు నిల్వ కాకూడదు, లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురి కాకూడదని సీఎం అన్నారు. దీనికోసం ఆధునిక డ్రైనేజ్ నెట్‌వర్క్, చెరువుల అనుసంధానం, మూసీ పరిరక్షణ, మరియు సముద్ర మట్టానికి సరిపడే ఇంజనీరింగ్ సొల్యూషన్లు ఉపయోగించబడతాయి.

**మల్టీ లెవెల్ పార్కింగ్ జోన్‌లతో పార్కింగ్ సమస్యకు చెక్**

వర్షాల సమయంలో ట్రాఫిక్ సమస్య మరింత పెరుగుతోందని గుర్తించిన సీఎం, ముఖ్యంగా పాతనగరంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం, హైకోర్టు, ఉస్మానియా ఆసుపత్రి ప్రాంతాల్లో పెడెస్ట్రియన్ జోన్ ఏర్పాటు చేయాలన్నారు. మల్టీ లెవెల్ పార్కింగ్ జోన్‌లతో పార్కింగ్ సమస్యకు పరిష్కారం, వర్షాకాలంలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు.

**విపత్తు విభాగం అప్రమత్తత అవసరం**

వర్షాలు, వరదల సమయంలో నగరవాసుల ప్రాణాలు, ఆస్తులు సురక్షితంగా ఉండాలంటే విపత్తు నిర్వహణ విభాగం,

## హైదరాబాద్-విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్

**మొదటిపేజీ తరువాయి** - రాఖీ పౌర్ణమి పండగను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకునేందుకు నగరవాసులు పెద్ద సంఖ్యలో సొంతూళ్లకు బయలుదేరడంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి వాహనాలతో కిక్కిరిసిపోయింది. పండగ రద్దీ కారణంగా శనివారం ఉదయం నుంచే రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.హైదరాబాద్ నగర శివార్లలోని వనస్థలిపురం, భాగ్యలత, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది.

ఒక్కసారిగా వేల సంఖ్యలో వాహనాలు రోడ్లపైకి రావడంతో ప్రధాన రహదారితో పాటు సర్వీసు రోడ్లు కూడా వాహనాలతో నిండిపోయాయి. కిలోమీటర్ల కొద్దీ వాహనాలు బారులు తీరడంతో ట్రాఫిక్ నెమ్మదిగా కదులుతోంది.మరోవైపు, ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద కూడా ఇదే తరహా పరిస్థితి నెలకొంది. పండగ రద్దీ కారణంగా ఇక్కడ ట్రాఫిక్ దాదాపుగా స్తంభించిపోవడంతో, వాహనాలు ముందుకు కదలలేని దుస్థితి ఏర్పడింది. ఈ ఊహించని ట్రాఫిక్ జామ్ వల్ల గంటల తరబడి ప్రయాణం సాగుతుండటంతో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. తమ గమ్యస్థానాలకు సకాలంలో చేరుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు..





**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో శనివారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రక్షలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ పెద్దలు స్వయంసేవకులు ఒకరికి ఒకరు నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనిద్దరం కలిసి దేశానికి ధర్మానికి రక్ష అంటూ రాఖీలను కట్టుకున్నారు . గృహాలలో అన్న తమ్ములకు అక్క చెల్లెలు రాఖీలు కట్టడంతోపాటు మిఠాయిలు తినిపించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్. మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. మాజీ ఎంపిటిసి సుభాష్ గౌడ్.. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కందుకూరి రవీందర్.. ఆర్ఎస్ఎస్.. శిశు మందిర్ ప్రబంధ కార్యని బాధ్యులు పున్నయ్య. శ్రావణ్ కుమార్. మోహన్ లాల్. రవి వర్మ. జైహింద్ రెడ్డి. సీతారామారావు. సతీష్ గౌడ్ వీరప్ప.. మధు. మల్లేశం. ఆనంద్. లక్ష్మీనారాయణ అధిక సంఖ్యలో స్వయంసేవకులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు



**అక్షరవిజేత బయ్యారం :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని కోదండరామ స్వామి ఆలయం ముందు కొమురం బీమ్ విగ్రహం వద్ద ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా గిరిజన ఉద్యమ నాయకులు కొమరం భీం విగ్రహానికి పూలమాలవేసినివాళులర్పించారుగిరిజన ఉద్యమ నాయకులు కొమరం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారు మాట్లాడుతూ..ఆదివాసుల హక్కులు భాష భూమి పరిరక్షణపై అవగాహన కల్పించడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం అన్నారు.ఆదివాసుల చరిత్ర సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ అవసరాలని వివరించారు.ఆదివాసుల ఆర్థిక సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం గిరిజనులకు ఎల్లప్పుడు అండగా ఉండి వారి అభివృద్ధికి కృషి చేస్తుందని తెలియజేశారు.మరొకసారి గిరిజనులందరికి ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని రామ్మూర్తి,బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,తాటి జనార్ధన్,తొట్టి అశోక్,కోడి అరుణ్,బొగ్గారాపు నాగేశ్వర్ రావ్,బండి యాదగిరి,భూక్య హరీరామ్,నాయక్,అంగోత్ ఏసు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల నిర్మూలనకై పోరాడుదాయి

**ఆగస్టు 11న రాష్ట్రవ్యాప్తంగా పి వై ఎల్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీలు**

**ఎన్ వి రాకేష్ పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు**



**అక్షర విజేత ఖమ్మం:-** యువత జీవితాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల నిర్మూలనకై ఆగస్టు 11న ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలలో జరిగే బైక్ ర్యాలీలను జయప్రదం చేయాలని పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్ యువతకు పిలుపునిచ్చారు ఒక ప్రకటన విడుదల చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడంతో చెడు వ్యసనాలు డ్రగ్స్ గంజాయి మద్యం మత్తు పదార్థాలు సేవిస్తూ జీవితాలను కుటుంబాలను కోల్పోతున్నారని ప్రభుత్వం పట్టీ పట్టనట్టుగా ఉంటుందని వారన్నారు.గంజాయి, డ్రగ్స్, మద్యం గ్రామీణ, పట్టణప్రాంతంలో ఏరులై పారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయి మత్తులో పడి యువత అత్యాచారాలకు దొంగతనాలకు ఒడిగడుతున్నారు.డ్రగ్స్ గంజాయి మద్యం మత్తు పదార్థాలకు బానిస అవుతున్న యువతను కాపాడాలని వారన్నారు యువతలో చైతన్యం నింపుతూ డ్రగ్స్ గంజాయి కొకైన్ గుట్కాలు మద్యం వంటి మత్తు పదార్థాల నిర్మూలనకై ఆగస్టు 11న జిల్లాలలో జరిగే బైక్ ర్యాలీలలో యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని యువతకు పిలుపునిచ్చారు.

# మంత్రి తుమ్మల కు రాఖీ కట్టిన బ్రహ్మాకుమారీస్



**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి రాఖీపౌర్ణమి సందర్భంగా హైదరాబాద్ లోని మంత్రి క్వాటర్స్ లో ఆయనకు రాఖీకట్టి శుభాకాంక్షలు తెలియజేసిన బ్రహ్మాకుమారీస్ నా తెలంగాణ ఆడపడుచులకు, నా ప్రియమైన అక్కాచెల్లెళ్లకు రాఖీ పండుగ శుభాకాంక్షలు. అన్నా చెల్లెళ్ల అనుబంధం వ్యక్తం చేస్తూ 'నీ కోసం నేనున్నాను' అనే భరోసా కల్పించే శుభ సందర్భమే రాఖీ పర్వదినం. అందుకే రాఖీ పౌర్ణమి మనందరికి ప్రత్యేకం. మీ అందరికి ఒక అన్నగా మీకు రక్షణ కల్పించే, మీ జీవితాల్లో వెలుగులు నింపే బాధ్యత నాది అని రాఖీ పండుగ సందర్భంగా మరో సారి ప్రకటిస్తున్నాను. ఆడబిడ్డల బాగుకోసం అహర్నిశలూ పని చేస్తానని హామీ ఇస్తూ అందరికి మరొక్కమారు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి తుమ్మల.

# నూతన యజ్ఞోపవీత దారణ కార్యక్రమం



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** పెద్దశంకరంపేట పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్థానిక మార్కండేయ ఆలయంలో శనివారం యజ్ఞోపవిత కార్యక్రమం నిర్వహించారు. వేదబ్రాహ్మణ పండితుల మంత్రోశ్చరణలతో జంజాల పూర్ణిమ సందర్భంగా పద్మశాలీలు నూతన యజ్ఞోపవీత (జంజం)కు పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మెడలో ధరించారు. అంతకు ముందు మార్కండేయ ఆలయంలో శివలింగానికి, మార్కండేయ విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అందరూ సామూహికంగా గాయత్రీ ధారణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు గుజ్జరి కనకరాజు, తదితరులున్నారు.

# డిసిసి కార్యాలయంలో క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవ వేడుకలు

**స్వాతంత్ర్య సంగ్రామంలో క్విట్ ఇండియా ఉద్యమం కీలక పాత్ర**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

**పార్టీ జెండా ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**





**అక్షర విజేత ఖమ్మం:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు 1942 ఆగస్టు 8న మహాత్మా గాంధీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ముంబై సమావేశాల ప్రసంగించిన ఉద్యమం క్విట్ ఇండియా ఉద్యమం ఈ సందర్భంగా స్వతంత్ర భారత కోసం ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగిసిపడటానికి క్విట్ ఇండియా ఉద్యమం ముఖ్య పాత్ర పోషించింది ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ. స్వతంత్ర భారత%శీ% కోసం, బ్రిటిష్ పాలనను అంతం చేయాలని డిమాండ్ చేస్తూ రెండో ప్రపంచ యుద్ధ సమయంలో క్విట్ ఇండియా ఉద్యమాన్ని 1942 ఆగస్టు 8న మహాత్మా గాంధీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బాంబే సమావేశంలో ప్రారంభించిన ఉద్యమం దీనిని ఆగస్టు ఉద్యమం అని కూడా అంటారు. క్లిప్స్ మిషన్ విఫలమైంది, 1942 ఆగస్టు 08 న, బొంబాయిలో గోవాలియా ట్యాంక్ మైదానంలో చేసిన క్విట్ ఇండియా ప్రసంగంలో, గాంధీ చావో బ్రతుకో (డూ ఆర్ డై) కి పిలుపునిచ్చారు.. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ భారతదేశ నుంచి క్రమబద్ధమైన బ్రిటిష్ ఉపసంహరణ కోరుతూ భారీ నిరసనలు ప్రారంభించింది. యుద్ధంలో మునిగి ఉన్నప్పటికీ దీనిపై చర్యలు తీసుకోవడానికి బ్రిటిష్ ప్రభుత్వం సిద్ధంగానే ఉంది గాంధీ ప్రసంగించిన గంటలోనే భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వం మొత్తాన్ని విచారణనేది లేకుండా జైల్లో వేసింది.. ఇలాంటి అనేక ఉద్యమాలు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో మహాత్మా గాంధీ ని అనుసరించుకు దేశ మొత్తం క్విట్ ఇండియా ఉద్యమాన్ని డూ ఆర్ డై అనే నినాదంతో ప్రారంభించి దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. ఈ ఉద్యమాల ఎందరో ఉద్యమ వీరులు అసువులు బాసారు ఆనాటి ఉద్యమ పట్టిమను ప్రశంసిస్తూ ఈనాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించడం మనం ఈనాడు స్వతంత్ర భారతంలో జీవించటం ఆనాటి ఉద్యమం పటిమేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో వీరితో పాటు మాజి శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఐ యన్ టి యు సి అద్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అద్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా మైనారిటీ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్,కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ,కమతం రామకృష్ణ, వాసీం, జాకీర్ హుస్సేన్, జాని మియా,పర్వత శ్రీనివాస్, కాళంగి కనకరాజు, గద్దం వెంకటయ్య,తిరుమలశెట్టి జయప్రకాష్ నాయుడు, కాశిని శ్రీనివాస్ ,కొలికపొంగు రమేష్, రమణ, చల్లాప్రతిభారెడ్డి, ఊరుకొండ చంద్రిక, కొత్తపల్లి పుష్ప, అన్నపూర్ణ, సుకన్య, రమాదేవి, యశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్‌లు









**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**ఇందిరా సౌర గిరిజల వికాసం వేగవంతం చేయాలి.**

**ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆర్ఓఎఫ్ఆర్ భూముల వివరాలు పంపాలి.**

**అక్షర విజేత ఖమ్మం:-** సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇట్టి సమీక్ష లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఎస్పీడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫారూఖీ, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాదు నుంచి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టర్ కార్యాలయాల్లో మంచి డిజైన్లు ఉంటే ఆయా కలెక్టర్లు హైదరాబాద్ కు పంపవచ్చని డిప్యూటీ సీఎం సూచించారు. గ్రామపంచాయతీ బిల్డింగ్ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నామని, అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీ భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ఓఎఫ్ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిందని, ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం కలెక్టర్లకు వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించామని, ఈ నెలలోనే 16, 17 తేదీల్లో ఆదిలాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, కలెక్టర్లు ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా వారంలోగా వివరాలు పంపాలని, ఈ విషయాల్లో ఎలాంటి సందేహాలు ఉన్న విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, ఎన్పిడిసిఎల్ సీఎండీలు, రెడ్కో విసి%డ%ఎండి ని సంప్రదించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లను ఆదేశించారు.సమీక్ష లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఖమ్మం కలెక్టరేట్ లో పార్కింగ్ షెడ్ లు సోలార్ ప్యానెళ్లతో నిర్మించినట్లు తెలిపారు. ఆదేశాల మేరకు కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాలు, ఇరిగేషన్ భూములు, దేవాదాయ భూముల వివరాలు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ సమీక్ష లో విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఏడిఇ కమర్షియల్ నాగమల్లేశ్వర రావు, రెడ్కో జిల్లా మేనేజర్ అజయ్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు కేంద్రం నుండి వస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** మహా సంపర్క్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ వీరపట్నం మండలం పోచారం గ్రామ శక్తి కేంద్రం ఇంచార్జ్ కంబాలపల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ పోచారం గ్రామ పోలింగ్ బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో బూతు స్థాయి మీటింగు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామాలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. కావున మనం ప్రజలకు కేంద్రం నుండి వస్తున్న సంక్షేమ పథకాలను వివరించి రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో భారతీయ జనతా పార్టీ అత్యధిక వార్డ్ నెంబర్లు, సర్పంచ్, ఎంపీటీసీ స్థానాన్ని గెలుచుకోవాలని పోచారం భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులకు మార్గ నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా భారతీయ జనతా పార్టీ వీరపట్నం మండలం అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అమలు కానీ ఆరు గారంటీలు 420 అబద్దాలను చెప్పి ప్రజలను మోసం చేసి గద్దెను ఎక్కి గ్యారడి మాటలు చెప్పి 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తానని ఢిల్లీ వేదికగా అబద్ధాలు చెప్పి కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ కు పూర్తి మద్దతు ఇవ్వడం లేదని కావున 42 శాతం రిజర్వేషన్ ఇచ్చేంతవరకు కొట్లాడుతామని రాబోవు కాలంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పటం రాష్ట్ర ముఖ్యమంత్రికి సిగ్గుచేటు నిజంగా బీసీలపైన మీకు చిత్తశుద్ధి ఉంటే 60 ఏళ్లు మీ కాంగ్రెస్ పార్టీ అధికారం అనుభవించింది కదా అప్పుడేమైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్డి గుర్రం పళ్ళు ఏమైనా తుమారా అని ఈ సభాముఖంగా ప్రశ్నిస్తున్నాను, ఇప్పటికైనా భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు వారు చేసే గారడీ మాటలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అబద్ధపు హామీలను బీసీలకు ఇస్తున్న 42 శాతం రిజర్వేషన్లలో ముస్లింలకు ఎంత వాటా ఉందో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలి అని ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్త ఇల్లు ఇల్లు తిరిగి సామాన్య ప్రజలకు వివరించి దేశంలో ప్రధానమంత్రి ప్రజల కోసం ఏ విధంగా పనిచేస్తున్నాడో వివరించి రాబోవ స్థానిక సంస్థ ఎలక్షన్లలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు ఒక అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలను అభ్యర్థించాలి అని కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి మండల నాయకులు గుండ్ల బాలశివుడు, రమేష్, బాలరాజు, శ్రీనివాస్, రాజు, సంతోష్ అర్జున్, పోచారం గ్రామ సీనియర్ నాయకులు ఇర్లపల్లి బాబు, ఆచారి, బూత్ అధ్యక్షులు బండి కృష్ణ, కాటం నరసింహ, సిద్ధ గౌని రాజు, గ్రామ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయతకు ప్రతిబింబం... రక్షాబంధన్


**తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క**



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట్ లో ఘనంగా రాఖీపౌర్ణమి వేడుకలు ప్రతి ఇంటఅనురాగానికి ప్రతీకకగా నిలిచే రాఖీపౌర్ణమి వేడుకలను పెద్దశంకరంపేట మండలంతో పాటు చుట్టూ ఉన్న గ్రామాల్లో కూడా శని వారం ఘనంగా జరుపుకున్నారు.మండలంలోని ఆయా గ్రామాల్లో సాంప్రదాయబద్ధంగా ఆడపడచులు తమ పుట్టింటిలకు వెళ్లి అన్నయ్యలకు చెల్లెల్లు... తమ్ముళ్లకు చెల్లెల్లు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు తినిపించారు. మహిళలు కుటుంబసభ్యులతో నూతన వస్త్రాలు ధరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

# తాళ్లపల్లి కృష్ణ స్వగృహంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి కృష్ణ స్వగృహంలో వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి కృష్ణ స్వగృహంలో శ్రీవరలక్ష్మీ పర్వదినం సందర్భంగా శుక్రవారం రాత్రి విద్యుత్ దీపాల అలంకరణతో ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో 16 రకాల పిండి వంటలతో అమ్మవారికి నైవేద్యం అర్పించి శాస్త్రక్తంగా వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం నిర్వహించి అన్న ప్రసాద వితరణ గావించారు. అనంతరం పూజలో పదుల సంఖ్యలో పాల్గొన్న మహిళలకు పసుపు బొట్టు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి వాణి మాట్లాడుతూ పవిత్రమైన శ్రావణమాసంలో మహిళలు అత్యంత పవిత్రంగా జరుపుకునే వరలక్ష్మీ వ్రతం రోజు ఈ వ్రతం ఆచరించి పదిమంది మహిళలకు పసుపు బొట్టు, అన్నప్రసాద వితరణ గావిస్తే వారి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లుతారని అమ్మవారి దీవెనలు ఉంటాయని తెలిపారు.

# సోదర భావం రక్షాబంధన్ సందేశం







## అన్నయ్యలకు రాఖీ కడుతున్న చెల్లెమ్మ

## ఘనంగా రాఖీ వేడుకలు

**అక్షర విజేత రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ పట్టణంలో ఘనంగా రాఖీ పౌర్ణమి పండగ జరుపుకున్నారు. స్థానిక సూపర్ బజార్. బి జోన్ సెంటర్లలో రద్దీగున్న రాఖీల దుకాణలు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతి కరంగా నిలిచే రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. సృష్టిలో ఉన్న చెల్లెళ్ల అనుబంధానికి ఒక ప్రత్యేకత సోదర భవం పవిత్రత రక్షాబంధన్ పండగ.ప్రతి ఇంట అనురాగానికి ప్రతీకకగా నిలిచే రాఖీపౌర్ణమి వేడుకలను జరుపుకున్నారు. సాంప్రదాయబద్ధంగా ఆడపడచులు తమ పుట్టింటిలకు వెళ్లి అన్నయ్యలకు తమ్ముళ్లకు చెల్లెల్లు అక్కలు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు తినిపించారు.

# విస్తృత స్థాయిలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి

## గ్రామ పంచాయతీ మొదలుకుని రాష్ట్ర సచివాలయం వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలలో సోలార్ యూనిట్ల ఏర్పాటు

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి

## మంత్రి లక్ష్మణ్ కుమార్ తో కలిసి కలెక్టర్లతో వీ.సీ ద్వారా సమీక్ష జరిపిన డిప్యూటీ సీఎం





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** గ్రామ పంచాయతీ భవనం నుంచి మొదలుకుని రాష్ట్ర సచివాలయం వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సూచించారు. రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ విధానపరమైన నిర్ణయం తీసుకుందని ఆయన వెల్లడించారు. శనివారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఎస్.పీ.డీ.సీ.ఎల్ సీఎండి ముషారఫ్, రెడ్కో సీఎండీ.అనిలా తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం అమలు, ఇరిగేషన్, దేవాదాయ తదితర శాఖల పరిధిలోని ఖాళీ భూములలో, అవకాశం ఉన్న అన్ని చోట్ల సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని జిల్లాల సమీకృత కార్యాలయాల భవనాలపై, పార్కింగ్, క్యాంటీన్ ల వద్ద సోలార్ యూనిట్ల ఏర్పాటు కోసం ప్రణాళికలు రూపొందించి, ప్రభుత్వానికి పంపాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు అనుకూలమైన డిజైన్లను హైదరాబాదు నుంచి ఎంపిక చేసి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇప్పటికే కలెక్టర్ కార్యాలయాల్లో సోలార్ యూనిట్లకు సంబంధించిన మంచి డిజైన్లు ఉంటే, వాటిని పంపాలని సూచించారు. అన్ని కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి నిర్ణీత ఫార్మాట్ పంపిస్తున్నామని, అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం రోజుల్లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, విశ్వ విద్యాలయాలు వంటి ఉన్నత విద్యా సంస్థల భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని, అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లకు సూచించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటి వివరాలు సైతం పంపాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ఓఎఫ్ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిందని, ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్టు డిప్యూటీ సీఎం కలెక్టర్లకు వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించామని, ఈ నెలలోనే ఆదిలాబాద్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని జాప్యానికి తావు లేకుండా వారం రోజుల్లోపు వివరాలు పంపాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, టీజీ రెడ్కో డీ.ఎం రమణ, ట్రాన్స్కో ఎస్.ఈ రవీందర్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి



## సోదర భావానికి ప్రతీక రాఖీ పండగ

## ఏళ్లకాలం తోడునీడగా నిలిచేది సోదర, సోదరీమణుల బంధం రాఖి

## ప్రేమ, ఆప్యాయతలు పంచుకునే ప్రేమబంధం.

## శ్రావణ మాస పౌర్ణమి రోజు జరుపుకునే ఈ రాఖి పండుగ

## టేక్మాల్ మండలం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో రాఖీ పండుగలో పాల్గొన్న కలెక్టర్

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







**టేక్మాల్ (మెదక్ )అక్షర విజేత :-** మెదక్ జిల్లా టేక్మాల్ మండలం అందోల్ నియోజకవర్గం లో సోదర భావానికి ప్రతీక గా రాఖీ పండగ నిలుస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు వైద్యులు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. టేక్మాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని పలు రికార్డులను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల, తీసుకుంటున్న చర్యల పట్ల వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు. ప్రజలకు వైద్యం పట్ల ఇబ్బందులు కలుగకుండా చూడాలని వైద్యులకు సూచించారు.అనంతరంశనివారం టేక్మాల్ మండలం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. అక్కడ బాలికలు కలెక్టర్ కు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలకు దీవెనలు అందించారు. మన దేశ సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీకగా రాఖీ పండుగ నిలుస్తుందని అన్నారు.ఇది సాధారణంగా సోదరీమణులు తమ సోదరులైన అధికారులకు రాఖీ కట్టి, వారి రక్షణ కోసం ప్రార్థించే ఒక కార్యక్రమం అని వివరించారు.ఇది సమాజంలో సోదరభావం మరియు ఐక్యతను పెంపొందించడానికి ఒక అవకాశంగా ఉపయోగపడుతుంది. అని చెప్పారు.

# కేజీబీవీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలి







## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

## మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టేక్మాల్(మెదక్) అక్షర విజేత:-** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని , కేజీబీవీ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం టేక్మాల్ మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీసిన కలెక్టర్ అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. ప్రతి రోజు ఎంత మంది పేషంట్లు వస్తున్నారు, సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో పని చేయాలని హితవు పలికారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించి తరగతి గదులు, స్టోర్ రూమ్, డార్మెట్రీ, వంటగదిని తనిఖీ చేశారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థినులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. స్టోర్ రూమ్ లోని కూరగాయలు, నిత్యావసర వస్తువులను పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం, పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినుల అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలని అన్నారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు



**అక్షరవిజేత బయ్యారం :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని కోదండరామ స్వామి ఆలయం ముందు కొమురం బీమ్ విగ్రహం వద్ద ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా గిరిజన ఉద్యమ నాయకులు కొమరం భీం విగ్రహానికి పూలమాలవేసినివాళు లర్పించారుగిరిజన ఉద్యమ నాయకులు కొమరం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారు మాట్లాడుతూ..ఆదివాసుల హక్కులు భాష భూమి పరిరక్షణపై అవగాహన కల్పించడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం అన్నారు.ఆదివాసుల చరిత్ర సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ అవసరాలని వివరించారు.ఆదివాసుల ఆర్థిక సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం గిరిజనులకు ఎల్లప్పుడు అండగా ఉండి వారి అభివృద్ధికి కృషి చేస్తుందని తెలియజేశారు.మరొకసారి గిరిజనులందరికి ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని రామ్మూర్తి,బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,తాటి జనార్ధన్,తొట్టి అశోక్,కోడి అరుణ్,బొగ్గారాపు నాగేశ్వర్ రావ్,బండి యాదగిరి,భూక్య హరీరామ్,నాయక్,అంగోత్ ఏసు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడుల విషయంలో విచారణకు ఆదేశం: ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య





**అక్షర విజేత మాసాయిపేట :** చేగుంట మండలం బోనాల కొండాపూర్ గ్రామం లో దళితులపై దాడి చేసిన చేగుంట పోలీసులపై విచారణ జరిపేందుకు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మాల మహానాడు రాష్ట్ర సెక్రటరీ శ్యామల అశోక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండి స్వామి, సాయిరాజ్ విచారణలో, తూప్రాన్ డిఎస్పి, రామయంపేట్ సిఐ, తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి, చేగుంట ఎమ్మార్వో శ్రీకాంత్, బాధిత కుటుంబాన్ని పరామర్శించి విచారించగా చేగుంట పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ పేర్కొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

## సూర్యాపేట డిఎస్పి ప్రసన్న కుమార్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డిఎస్పి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఎవరైనా వ్యభిచారం.జూదం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు,పట్టణం లోని ఆర్వి హాస్పిటల్ పక్కన శ్రీశ్రీ నగర్ లో కొందరు వ్యక్తులు నామ సైదులు అనే వ్యక్తి ఇంటిని స్థావరంగా చేసుకొని జూదం ఆడుతున్నట్లు పక్కా సమాచారంతో పోలీసులు దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు, 8 మందిని అరెస్టు చేసినట్లు వారి వద్ద నుండి 42 వేల నగదు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు జిల్లాలో ఎవరైనా బహిరంగంగా మద్యపానం చేసిన, జూదం, వ్యభిచారం,రాత్రి వేళల్లో ఆకతాయిలో పట్ల పోలీసులు ప్రత్యేక నిఘ ఉంచినట్లు తెలియజేశారు.

# రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్-ఆది





**అక్షర విజేత వేములవాడ :** శనివారంరోజున వేములవాడ లోరాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పునస్కరించుకొని వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చెల్లలు లీల ,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాహిత బ్రహ్మ కుమారి ఈశ్వరియా విశ్వవిద్యాలయ రాజా యోగ శిక్షణ కేంద్ర సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది...ప్రభుత్వ విప్ మట్లాడుతూ అక్కతమ్ముడు అన్నా చెల్లెళ్ళ మధ్య అపారమైన ప్రేమను సూచించే ఈ రాఖీ పండుగ సౌభ్రాతృత్వం వెల్లివిరిసేల ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. ఈ రాఖీ పండగ ప్రతి మహిళా జీవితంలో ఆనందం నింపాలని ఆ దేవుడిని ప్రార్థిస్తు, రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రజలందరికీశుభాకాంక్షలు తెలిపారు.

# డిచ్పల్లి సీ.హెచ్.సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

## తహసీల్దార్ కార్యాలయం సందర్శన









**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. శనివారం ఆయన డిచ్పల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిసెప్షన్ సెంటర్, ఇన్ పేషంట్, ఫిమేల్, జనరల్ వార్డులు, ల్యాబ్ తదితర విభాగాల పనితీరు పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీసిన కలెక్టర్ అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. ప్రతి రోజు ఎంత మంది పేషంట్లు వస్తున్నారు, స్థానికంగానే కాన్పులు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో పని చేయాలని హితవు పలికారు. రౌండ్ ది క్లాక్ ఆసుపత్రులలో అన్ని సమయాలలో వైద్యులు, సిబ్బంది విధుల్లో ఉండాలని ఆదేశించారు. ప్రతీ నెల రెండవ శనివారం ప్రత్యేకంగా నిర్వహించే ఆరోగ్యశ్రీ శిబిరానికి అన్ని విభాగాల స్పెషలిస్టు డాక్టర్లు హాజరయ్యేలా చూడాలని, పీ హెచ్ సీ లు, సీ హెచ్ సీల పనితీరును ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ డిచ్పల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యల గురించి తహసీల్దార్ సతీష్ రెడ్డిని ఆరా తీశారు. త్వరితగతిన అర్జీలు పరిష్కరించాలని సూచించారు.

# యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాలి

### సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

### జిల్లా అధ్యక్షుల ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై ఉందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నాటినుండి నేటి వరకు యూత్ కాంగ్రెస్ కు పార్టీ అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టి ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేసిన వాటిని ప్రజలకు వివరించడంలో విఫలము అమన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే తెలంగాణ రాష్ట్రం మిగులు బడ్జెట్ తో ఏర్పడిన 2014 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పార్టీ చేసిన కృషిని ప్రజలకు వివరించడంలో కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ చొరవ చూపకపోవడంతోనే ఓటమి చెందామన్నారు. మిగులు బడ్జెట్ తో ఏర్పడిన తెలంగాణను కల్వకుంట్ల కుటుంబం ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల అప్పుల్లో నెట్టి ప్రజాధనాన్ని దోచుకుందని ఆరోపించారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ పాలకులు తెలంగాణ రాష్ట్రాన్ని ఏ విధంగా దోచుకున్నారో ప్రజలకు వివరించాలన్నారు. సూర్యాపేటలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేసిన అభివృ?ద్ధిపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ మాట్లాడుతూ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ తోనే రాజకీయాల్లో ఉన్నత స్థాయి పదవులను అలంకరించారని గుర్తు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ల సలహాలు, సూచనలతో క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం యూత్ కాంగ్రెస్ శక్తి వంచన లేకుండా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ, యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు బైరు శైలేందర్, రాపర్తి శ్రీనివాస్, గండూరి రమేష్, అనంతుల యాదగిరి, నాయకులు నాగుల వాసు, శభరి, రుద్రంగి రవి, సాయి నేత, లింగస్వామి, సాజీత్ ఖాన్, వెన్న మధుకర్ రెడ్డి, పందిరి మల్లేష్, రాంబాబు, బొజ్జ సంజయ్, ఉపేందర్ సుదీర్, వినయ్, మధు, నవీన్, సందీప్, లక్ష్మణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి, సంతోషిమాత జన్మదిన పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ దీపిక





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** శనివారం రాఖీ పౌర్ణమి మరియు సంతోషిమాత జన్మదినం సందర్భంగా రెజిమెంటల్ బజార్‌లోని శ్రీ కాశీవిశ్వనాథ స్వామి ఆలయంలో సంతోషిమాతకి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో 150 వార్డు కార్పొరేటర్ కొంతం దీపిక పాల్గొని సంతోషిమాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ఆలయ కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ వాతావరణాన్ని ఆస్వాదించారు.

## మల్లికార్జున్ నగర్‌లో డ్రైనేజీ షెల్ట్ లిఫ్టింగ్ సమస్యలపై కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ స్పందన



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్, మల్లికార్జున్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 4లో వర్షాకాలం కారణంగా డ్రైనేజీ వ్యవస్థ ఓవర్‌ఫ్లో అవ్వడం, షెల్ట్ లిఫ్టింగ్ సమస్యలు నెలకొన్నాయి. ఈ విషయాన్ని కాలనీవాసులు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. శనివారం కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, వాటర్ వర్క్స్ మేనేజర్ తేజతో కలిసి కాలనీని సందర్శించారు. పరిస్థితిని పరిశీలించి, డ్రైనేజీ సమస్య మరియు షెల్ట్ లిఫ్టింగ్ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని తేజకి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మనోహర్ యాదవ్, ప్రసాద్, సత్యనారాయణ, ఓబుల్ రెడ్డి, అరవింద్ రెడ్డి, శ్రీనివాస్, రమేష్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నివాసంలో శనివారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కి రాఖీ కట్టి, స్వీట్లు పెట్టి, సోదరభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సతీమణి ముద్దం భాగ్యమ్మ ఆడపడుచులకు కానుకలు అందజేసి, అందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు లలిత గౌడ్, ఉదయ్ రాణి, దుర్గా స్వరూప గౌడ్, ఉమక్క, శశికళ, రోజా, సునంద, సంతోషి, అఫీజా, దేవి, కొండమ్మ, పద్మక్క, కమల, ఉమా, లక్ష్మి, మరియమ్మ, మేరీ, విజయ, కమలమ్మ, లక్ష్మి, అలాగే సీనియర్ మహిళా నాయకురాలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంతోషి మాత జన్మదిన పూజల్లో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** వార్డు 4, పికెట్‌లోని సంతోషి మాత దేవాలయంలో శనివారం అమ్మవారి జన్మదినం సందర్భంగా పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలందరూ అమ్మవారి ఆశీర్వాదంతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పూజా కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఆడబిడ్డల ఆర్థిక సాధికారతే అసలైన రక్షాబంధన్

### కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఆడబిడ్డల ఆర్థిక సాధికారతే అసలైన రక్షాబంధన్ అని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంటోన్మెంట్ బోర్డ్ జిహెచ్ఎంసి పరిధిలో పనిచేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులు, ఆశా ,అంగన్ వాడీ కార్యకర్తలు మరియు నియోజకవర్గంలోని మహిళా సోదరీమణులు ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు రాఖీలు కట్టి దీవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని, మహిళా సోదరీమణులను కోటీశ్వరులను చేయాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, మహిళ బాగుంటేనే కుటుంబం బాగుంటుందని, మహిళల భద్రత, సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీ పడే ప్రసక్తి లేదని, రాష్ట్ర అభివృద్ధిలో మహిళలంతా భాగస్వాములు అయ్యేంతవరకు ప్రజా ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని, మీ అందరి ఆశీర్వాదంతో భవిష్యత్తులో నియోజకవర్గ ప్రజలకు మరింత సేవ చేస్తానని తెలిపారు.

## ఊరూరా ఇందిరమ్మ ఇళ్ల పండుగ

### ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన్న తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డి



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపల్ పరిధి దేవుని ఎర్రవల్లి వార్డు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని లబ్ధిదారులకు రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా నిరుపేదలకు సొంత ఇండ్లు కట్టుకునేందుకు ఐదు లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నారు.పేదవాడి సొంత ఇంటి కల నెరవేతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చంద్రయ్య, కరికే శ్రీనివాస్,చింపుల మల్లారెడ్డి, మైపాల్, కరికే సత్యనారాయణ, విట్టల్, పెద్ద గొల్ల శ్రీను, శ్రీశైలం, రవీందర్ రెడ్డి, చంటి, శ్రీనివాస్, రమేష్, అండాలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నీకు నేను రక్ష నీవు నాకు రక్ష మనందరము ఈ దేశానికి మన సంస్కృతికి రక్ష

### ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాష్



**అక్షర విజేత, చేవెళ్ల :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో పలు స్థానిక వివేకానంద కళాశాల మరియు కస్తూరి భా పాఠశాలలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులలో సోదర సోదరీమణి భావం, కులమత భేదం లేకుండా విద్యార్థుల్లో ఐక్యత భావం కోసం, సమాజం పట్ల మనమంతా ఒకటే కుటుంబం అనే భావం పెంపొందించడానికి మన సాంస్కృతి తెలియజేయడానికై విద్యార్థిని విద్యార్థులకు రక్షాబంధన్ పండుగ యొక్క విశిష్టతను తెలియజేసి ఈ రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు, ఏ విద్యార్థికి ఆపద వచ్చిన అందరం కలిసి మెలిసి పోరాడాలని అన్నాచెల్లె అక్క తమ్ముడు అనే సోదర భావంతో మెలగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద , నిఖిత ,మల్లేశ్ ,జైపాల్, నితిష్. హారిక, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చేవెళ్ల మున్సిపాలిటీ ప్రజలందరికీ రక్షా బంధన్ శుభాకాంక్షలు

### శుభాకాంక్షలు తెలియజేసిన యువ నాయకుడు కుర్వ మల్లేష్



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ, కందవాడ సోదర సోదరీమణులందరికీ బిఆర్ఎస్ యువ నాయకుడు కుర్వ మల్లేష్ రాఖీ పండుగ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రక్షా బంధన్ అనేది సోదరులు మరియు సోదరీమణులకే పరిమితం కాదని, రాఖీని స్నేహితుడికి, జీవిత భాగస్వామికి లేదా బిడ్డలకు కూడా కట్టవచ్చని, దాని వెనుక ఉన్న సూక్ష్మ సంకల్పం నిజంగా ముఖ్యమైనదని, రక్షా భావంతో కూడుకున్నదని అన్నారు. ఈ రక్షా బంధన్ మన ప్రియమైనవారి పట్ల శ్రద్ధ మరియు రక్షణ అనే హృదయపూర్వక ఉద్దేశ్యాన్ని పెంపొందిస్తుందని, ఇది ఒక సంకేత దారంతో లేదా లేకుండా కొనసాగుతుందని, మన సంకల్పం లోతైనది మరియు శాశ్వతమైనది అయినప్పుడు, పండుగ ఒక ఆచారం కంటే ఎక్కువ అవుతుందని అది ప్రేమ యొక్క సజీవ వ్యక్తీకరణగా మారుతుందన్నారు. సోదర సోదరీమణుల ప్రత్యేక అనుబంధాలకు గుర్తుగా, రక్త సంబంధాలకు ప్రతీకగా, రక్ష అనే పదానికి ఆవలంబనగా, ఒకరికి ఒకరు మేమున్నాం అనే బాంధవ్య భరోసాగా విరాజిల్లేటటువంటి రాఖీ పండుగ సందర్భంగా ప్రతి సోదరీమణునికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాఖీ పండుగ సందర్బంగా మల్లారెడ్డి ఇంట్లో పండుగ సందడి





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** రాఖీ పండుగ సందర్భంగా మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నివాసంలో ఆనందోత్సాహంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మల్లారెడ్డి అక్క చెల్లెల్లు నాగ మణి, కళావతి, ప్రమీలలు, అన్నదమ్ములు అయిన మల్లారెడ్డి, నర్సింహా రెడ్డి, గోపాల్ రెడ్డిలకు సాంప్రదాయబద్ధంగా రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంటిమీదే స్నేహభావం, ప్రేమ, అనుబంధాలను ప్రతిబింబించే ఈ రక్షాబంధన్ వేడుకలో కుటుంబ సభ్యులంతా పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.

## రాఖీ పండుగ అన్నాచెల్లెల్ల అనుబంధానికి ప్రతీక

### బాగా చదివి ప్రయోజకులుగా ఎదగాలి

### బాల సదన్ భవన్ లో రాఖీ పండుగ వేడుకలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్







**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :** రాఖీ పండుగ అన్నాచెల్లెల్ల అనుబంధానికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం బాలభవన్ లో చిన్నారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాఖీ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాలసదన్ లోని చిన్నారులు కలెక్టర్ కి రాఖీలు కట్టి, ఆప్యాయత పంచుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు బాగా చదివి ప్రయోజకులుగా ఎదగాలని ఆకాక్షించారు. ఏమైనా సమస్య లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. 2 నెలలో నూతన చిల్డ్రన్ హోమ్ పూర్తి అవుతుందని తెలిపారు. కలెక్టర్ చిన్నారులకు డ్రస్ లు, రైన్ కోట్స్, పెన్నులు, లూడో, చెస్, షటిల్ ఆట వస్తువులు మిఠాయిలు, బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా బాల సంరక్షణ అధికారి రవి, సూపరిటీడెంట్ మంగాతాయమ్మ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు జారీ చేసిన వారు, జిల్లా పౌర సంబంధాల అధికారి, సూర్యాపేట

## ప్రేమ ఆప్యాయలతో అన్నా చెల్లెళ్ల బంధంమే రాఖీ పండుగ

### మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్



**టేక్మాల్(మెదక్) అక్షర విజేత:-** అన్నాచెల్లెళ్ల అనుబంధానికి..అక్కా తమ్ముళ్ల అనురాగానికి ప్రతీక రాఖీ పండుగ మెదక్ జిల్లా అందోల్ నియోజకవర్గం, టేక్మాల్ మండల సోదర సోదరీమణుల ఆత్మీయ బంధాన్ని చాటే ఈ వేడుకను ఆనందోత్సాహాలతో,సంతోషంగా జరుపుకోవాలని ప్రేమ ఆప్యాయలతో అన్నా చెల్లెళ్ల బంధం మరింత బలపడాలని కోరుకుంటూ, పవిత్ర రాఖీ పౌర్ణమి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెల్పిన మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..ఈ శుభదినం రోజున అందరి ఇళ్లలో ఆనందం, ఆరోగ్యంతో గడపాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో మహిళాభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఆడబిడ్డల కోసం గృహజ్యోతి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరా క్యాంటీన్లు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులోనూ మహిళలకే పెద్దపీట వేయడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో మహిళలందరూ భాగస్వాములయ్యే వరకు ప్రజా ప్రభుత్వం వారికి అండగా ఉంటుందన్నారు. మహిళల రక్షణ, భద్రత విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని, మహిళల అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఎక్కడా రాజీ పడబోమని అన్నారు. అక్కా చెల్లెళ్లందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, అందరి దీవెనలతో విజయవంతంగా ప్రజాపాలన సాగిస్తుందని అన్నారు.

## ప్రభుత్వాలు రాజ్యాంగ చట్టాలను విరుద్ధంగా ఆదివాసులను చేస్తే ఊరుకోం

### తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ ఫోరం రాష్ట్ర నాయకులు జీ సక్రు




**అక్షర విజేత గార్ల :** ప్రపంచ ఆదివాసుల పోరాటం దినం సందర్భంగా శనివారం గార్ల మండల కేంద్రంలోని ఆదివాసి ముద్దుబిడ్డ కొమరం భీం విగ్రహాన్ని ఏఐటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలతో నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం ఏఐటిఎఫ్ రాష్ట్ర నాయకులు జీ సక్రు ప్రసంగిస్తూ సామ్రాజ్యవాద విధానంపై విల్లు ఎక్కుపెట్టిన బీర్సా ముండా గుండాధర్ ఖాన్ సింధు కొమరం భీమ్ రాంజీ గుండుల పోరాటాలు నేటితరం ఆదర్శం తీసుకొని ఉద్యమించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.నేడు తమ సంపద తమ భూమి అంటున్నందుకు ప్రభుత్వం ఆదివాసీలైన మహిళలతో సహా అనేకమంది నీ హత్య చేస్తున్నారని పార్లమెంటరీ ప్రజాస్వామ్య ము స్కూల్లు ఆదివాసులను హతం అందించే చర్యలను పూనుకుంటున్నారని ఇలాంటి విషయాలన్నింటినీ ఈ సందర్భంగా చర్చించుకుని మన చట్టాలను తూట్లుపొడుస్తున్న బిజెపి ప్రభుత్వవ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాన్య వెంకట నర్సు మనోహర్ శంకర్ అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంఘాల జేపీసీ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవ వేడుకల









**అక్షర విజేత ఖమ్మం:-** ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం సందర్భంగా గిరిజన సంఘాల జేపీసీ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియం దగ్గర నుండి గిరిజన భవనం వరకు బంజారా సాంప్రదాయాలతో , డిజె సౌండ్ తో , బంజారా నృత్య ప్రదర్శన చేసుకుంటూ భారీ ర్యాలీని నిర్వహించారు . గిరిజన భవనంలో ఐటీడీఏ ఏర్పాటు చేసిన సభలో డిడి విజయలక్ష్మి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మహనీయుల చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా సేవాలాల్ సేన జాతీయ నాయకులు బానోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పాలకుల తీరు ఉందని దీనికి రేవంత్ సర్కారే నిదర్శనం అన్నారు . తెల్ల వెంకట్రావు సుప్రీం కోర్టులో కేసు వేయించారని , లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకుండా అడ్డుపడుతూ అలాగే పోడు భూమి పట్టాలు ఇవ్వకుండా మైదానం ప్రాంతంలో గిరిజనులకు ఐటీడీఏలు ఏర్పాటు చేయకుండా , తమ పంచాయతీ ఎన్నికలు జరపకుండా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఏఐబిఎస్ఎస్ అధ్యక్షులు ధరావత్ రామ్మూర్తి , గిరిజన సమైక్య అధ్యక్షులు ఏ రామ్మూర్తి , ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు బిక్షపతి రాథోడ్ , టిటిఎఫ్ అధ్యక్షులు మంగ్య నాయక్ , శోభన్ నాయక్ , రాంబాబు నాయక్ , హరి నాయక్ , జగన్ , బోద రమేష్ , కిషన్ నాయక్ , రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు .

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎట్టి లక్ష్మయ్య ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రంగారెడ్డి

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఘనంగా జన్మదిన వేడుకలు.

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం.

యాచారం సీనియర్ జర్నలిస్టు, మాజీ వార్డు సభ్యులు ఏట్టి లక్ష్మయ్య.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యాచారం సీనియర్ జర్నలిస్టు, మాజీ వార్డు సభ్యులు, బడుగు బలహీన వర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఏట్టి లక్ష్మయ్య జన్మదిన వేడుకల సందర్భంగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ కార్యాలయంలో ఎమ్మెల్యే రంగారెడ్డి సమక్షంలో మొండి గౌరెల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రంగారెడ్డి మాజీ వార్డు నెంబర్ లక్ష్మయ్యను శాలువాతో సన్మానించి, కేకు కట్ చేసి తినిపించి ఆశీర్వదించారు. మొండి గౌరెల్లి గ్రామానికి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఆ గ్రామ అభివృద్ధికి అండర్ డ్రైనేజ్, సీసీ రోడ్ల పనులకు 30 లక్షలు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, ఎంపిటిసి, వార్డు సభ్యులు గెలుపు దిశగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఎట్టి లక్ష్మయ్య మాట్లాడుతూ నా జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే సమక్షంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రంగారెడ్డి చెప్పిన సూచనలు మేరకు యాచారం మండల పార్టీ అధ్యక్షులు మస్క నరసింహ, ఇతర సీనియర్ నాయకుల ఆ దేశాల అనుసారం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గుర్రం రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎడెల్లి యాదయ్య, మాజీ వార్డు సభ్యులు ముత్యాల రెడ్డి, సంఘం. రవి, ఎట్టి యాదయ్య, గుర్రం రఘు మా రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చందాలు వేసి రోడ్డు నిర్మాణం చేపట్టిన కాలనీవాసులు







ముస్సిపల్ అధికారులకు వినతి పత్రాలు సమర్పించి అలసిపోయిన కాలనీ వాసులు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా మహాలక్ష్మి కాలనీ సాయి టవర్స్ వాసులు చందాలు వేసి రోడ్డు నిర్మించుకున్నారు. కొంత కాలంగా రోడ్డు గుంతల మయంగా మారింది. ఆ రోడ్డు వెంట వెళ్ళిన పలువురు గుంతల్లో పడి గాయపడ్డారు. కాలనీ లో కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటురు. ఇటీవల కురిసిన వర్షాల కు గుంతల్లో నీళ్లు చేరి.. పిల్ల కాలువలను తలపించింది రోడ్డు. దీంతో అలసిపోయిన సాయి టవర్స్ వాసులు మున్సిపల్ అధికారులకు తమ సొసైటీ నుంచి వినతి పత్రం అందించారు. అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో తమ సమస్యలను తామే తీర్చుకున్నారు. సాయి టవర్స్ అపార్ట్ మెంట్ వాసులు చందాలు వేసుకుని రోడ్డు పై పడ్డ గుంతలను పూడ్చారు. గతుకుల రోడ్డు ను కాస్తా అందంగా ముస్తాబు చేశారు. కాలనీ లో డ్రైనేజీ సౌకర్యం,తాగునీటి సౌకర్యం లేదని అధికారులు స్పందించి డ్రైనేజీ, తాగునీటి వసతి కల్పించాలని లేని పక్షంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్క రించాలని నిర్ణయించారు. మున్సిపల్ అధికారులకు ఇంటి పన్నులు సైతం చెల్లించవద్దని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సాయి టవర్స్ వెల్ఫర్ సొసైటీ అధ్యక్షులు మహేష్, కార్యదర్శి బాల్ రావు, కోశాధికారి రాజు, సలహాదారులు సింహాచలం, సంజీవ రెడ్డి, వరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నా చెల్లెలు,అక్క తమ్ముళ్ళ అనుబంధానికిప్రతీక "రక్షాబంధన్"





**అక్షర విజేత, రాయికల్ :** అక్క తమ్ముళ్ల అన్నా చెల్లెల అనురాగం, ప్రేమ మమకారాలకు ప్రతీకగా రక్షాబంధన్ వేడుకను నిర్వహించుకుంటున్నారు. సోదరిమణులు, సోదరులకు నుదుట తిలకమునుదిద్ది, ""యేనబద్దో బలిరాజ దానవేంద్రో మహాబలాః తేనత్వామభి బద్నామి రక్ష మాచల! మాచల! "' అనే శ్లోకాన్ని ఉచ్చరిస్తూ చేతికి రక్షను కట్టి, మంగళహారతిని ఆశీస్సులుగా ఇస్తూ, సోదరుల నోటిని తీపి గా చేసే ఆడబిడ్డే "సోదరి" భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకలయిక లో భాగంగా అక్కా తమ్ముళ్ల, అన్న చెల్లెల ఆప్యాయత అనురాగాల పవిత్ర బంధాలతో ప్రకాశించే కిరణాల వేడుకనే "రక్షాబంధన్" భారతీయ సనాతనధర్మం, సాంప్రదాయాల ఆచారాల ప్రకారంప్రతిసంవత్సరం హైందవులు శ్రావణ పూర్ణిమ రోజున రక్షాబంధన్ పండుగను నిర్వహించుకుంటారు. ఏదైనా కార్యం చేయదలచినప్పుడు ఎలాంటి విఘ్నాలు కలగకుండా కార్యం విజయం కావాలని రక్షలు ధరింపచేస్తారని శ్రీకృష్ణ భగవానుడు తెలిపాడని పురాణాల, ఇతిహాసాల ప్రతీతి. సోదరుల క్షేమాన్ని కాంక్షిస్తూ ప్రేమకు గుర్తుగా సోదరీమణులు సోదరులకు రక్షణ కట్టుట ఈ పవిత్ర భారతభూమి లో సాంప్రదాయంగా వస్తుంది.

# యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ చౌరస్తా లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి జాతీయ యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. జాతీయ కాంగ్రెస్ దేశానికి ఎంతోమంది గొప్పనాయకులను అందించిందని కొనియాడారు. జాతీయ యువజన కాంగ్రెస్ కు ప్రతినిత్యం వహిస్తున్న నాయకులకు, మహిళ నాయకురాలకు,కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎన్ ఎస్ యు ఐ మాజీ అధ్యక్షులు కూన రఘు గౌడ్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్ సురేష్,మల్కాజ్గిరి జిల్లా జనరల్ సెక్రటరీ నిఖిల్ సాయి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్, జిల్లా యువజన నాయకులు, నియోజకవర్గం యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు లబ్ధి

నిరుపేదల ఇంటి కల సాకారం.

వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** ఇందిరమ్మ ఇంటి మొదటి బిల్లు అందజేసిన ఎమ్మెల్యే. వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు రాజేశ్వరికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రభుత్వం తరపున మంజూరైన మొదటి ఇందిరమ్మ ఇంటి బిల్లు చెక్కును అందించారు ఈ సందర్భంగా లబ్ధిదారు రాజేశ్వరి మాట్లాడుతూ గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో ఇల్లు మంజూరు చేయాలంటూ ఎన్నోసార్లు అధికారులు చుట్టూ తిరిగిన పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేడు ఇందిరమ్మ ఇంటి పట్టా సర్టిఫికెట్ను నాకు పిలిచి అందజేశారని ఇందిరమ్మ రాజ్యంలో నిజమైన నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇల్లు నిర్మించుకుంటున్న తనకి మొదటి 1 లక్ష రూపాయల బిల్లును ఎమ్మెల్యేనే స్వయంగా వచ్చి అందజేయడం తనకెంతో ఆనందంగా ఉందని ఆమె ఎమ్మెల్యే మేఘారెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, సింగల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, ఆగరం ప్రకాష్, రవి నాయక్, బాలకృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, మున్నూరు జయకర్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ యాదగిరి, క్యామ రాజు, శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారులిబి

# వ్యాపారం లో మోసం ఉంటే ఫిర్యాదు చేయండి

వినియోగదారులకు డి టి "మాచన" సూచన.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** వ్యాపారంలో మోసం జరుగుతున్నట్టు వినియోగదారులు భావించినా, గ్రహించినా సదరు వ్యాపారులపై గాని, వ్యాపార సంస్థపై కానీ ఫిర్యాదు చేసేందుకు వినియోగదారులు వెనకాడవద్దని వినియోగదారుల వ్యవహారాలు పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. శనివారం ఆయన చందానగర్ లో తన బంధువుల ఇంట్లో జరిగిన ఓ రక్షా బంధం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ మోసం ఏ స్థాయి లో జరిగినా, జరుగుతుందని గ్రహించినా.. తూకం, పరిమాణం విషయంలో మోసం జరుగుతున్నట్టు భావించినా స్థానిక ఎమర్వో కు లేదా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని మాచన రఘునందన్ సూచించారు. పెట్రోల్ బంక్ లు, ధర్మకాంట నిర్వాహకులు, ఎలక్ట్రానిక్ త్రాసుతో వ్యాపారం చేసే వాళ్ళు వినియోగదారుల నుంచి ఫిర్యాదులు రాకుండా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రఘునందన్ హెచ్చరించారు. ప్రతి వ్యాపారికి, వ్యాపార సంస్థకు వినియోగదారుడే విఐపి అని రఘునందన్ వివరించారు.

# రంతరం విద్యుత్ సరఫరా

అంతరాయం ఏర్పడకుండా తక్షణమే చర్యలు చేపట్టాలి

విద్యుత్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







**అక్షరవిజేత,పాపన్నపేట :** విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు ఏర్పడకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు చేపట్టాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. పాపన్నపేట మండల పరిధిలోని మిన్పూర్ 220/132/33 %ఎజ% సబ్ స్టేషన్ ను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న విద్యుత్ సరఫరా, నిర్వహణ ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన పరికరాలు, నిర్వహణ ఏర్పాట్లు, భద్రతా చర్యలు మొదలైన వాటినిపరిశీలించారు. సబ్ స్టేషన్ లోని సాంకేతిక పరికరాల పనితీరును పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. సబ్ స్టేషన్ లోని సాంకేతిక సిబ్బందికి సూచనలు చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి కి రాఖీ కట్టిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి





**అక్షర విజేత సత్తుపల్లి:-** రాఖీ పండుగ అనుబంధాన్ని సత్తుపల్లి పట్టణం ఈసారి మరింత ఆత్మీయంగా ఆస్వాదించింది. సత్తుపల్లి నియోజకవర్గ పర్యటనలో ఉన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి సోదర భావంతో రాఖీ కట్టి శుభాకాంక్షలు అందించారు. మంత్రి చేతికి రాఖీ కడుతూ.... "మీరు ప్రజల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తారు%ౌ% మా ప్రాంతానికి మరింత అభివృద్ధి చేకూరాలని కోరుకుంటున్నాను" అని హృదయపూర్వకంగా రాగమయి అన్నారు. మంత్రి కూడా ఆప్యాయంగా స్పందిస్తూ "రాఖీ అనేది కేవలం దారమే కాదు%ౌ% హృదయాలను కట్టే బంధం. మీ విశ్వాసం నాకు ప్రేరణ" అని పేర్కొన్నారు. ఈ ఆత్మీయ సందర్భంలో ఇరువురి మధ్య నవ్వులు, స్నేహపూర్వక సంభాషణలు చోటుచేసుకున్నాయి. రాఖీ పండుగ సోదరసోదరీ అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని, అలాంటి బంధాలు సమాజాన్ని మరింత బలపరుస్తాయని పొంగులేటి వ్యాఖ్యానించారు.

# నాకు నువ్వు రక్షా . . .నీకు నేను రక్షా . . . మనమిద్దరం ఈ దేశానికి రక్షా

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ









**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాఖి పండగ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన రాఖి వేడుకల్లో బిజెపి మహిళా నాయకురాళ్లు ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తాకి రాఖి కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని విదంగా కేవలం మన భారత దేశంలో సోదరాభావానికి ప్రతీకగా దేశం అంతట రాఖి పండుగ జరుపుకోవడం మన సోదర భావానికి నిదర్శనమన్నారు. ఇది అనాది కాలంగా వస్తుందని భారతదేశానికి ఒక గొప్ప చరిత్ర సంస్కృతి, సాంప్రదాయలు కలిగి ఉందని భారతీయులంతా నా సోదరిమనులంటు పరాయి స్త్రీ ని కూడా అక్కగా, చెల్లిగా చూసే గొప్ప సంస్కృతి మన దేశంలోనే ఉందని అన్నారు. అలాంటి సంస్కృతిని, సోదరాభావన్నీ పెంపొందించే పండుగే రాఖి అని ఈ రాఖి అనేది అన్న - చెల్లికి, అక్క - తమ్మునికి రక్షాగా ఉంటు మనమంతా ఈ దేశానికి భరతమాతకు రక్షా ఉండాలని సూచించారు. చిన్నప్పటి నుండే పిల్లలో సోదరాభావన్నీ, దేశ భక్తిని నింపే ఇలాంటి సాంప్రదాయ పండుగల ప్రాముఖ్యతను భావి తరాలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచరెడ్డి ప్రవళిక, మమతా, ఇందిరా, సుమిత్ర, హేమలత, వనిత, జ్యోతి,వరలక్ష్మి న్యాలం రాజు, నాగోల్ల లక్ష్మీనారాయణ, మాస్టర్ శంకర్, నారాయణ యాదవ్, మండల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్షణకు ప్రతీక రాఖీ పండుగ

వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** రాఖీ పౌర్ణమిన్ని పురస్కరించుకొని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డికి పలువురు మహిళలు రాఖీలను కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రంలో పలు కార్యక్రమాల వచ్చిన ఎమ్మెల్యేకు మహిళలు రక్షాబంధన్ శుభాకాంక్షలు ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ సోదర సోదరీమణులందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ రాఖీ పండుగ కేవలం ఒక దానం కట్టడం కాదు అది ప్రేమ నమ్మకం మరియు రక్షణకు ప్రతీక అన్నారు రాఖీ పండగ మీ సోదర సోదరీమణులు బంధాన్ని మరింత బలోపేతం చేయాలని మనసారా కోరుకుంటున్నా అన్నారు నీ జీవితంలో ఎల్లప్పుడూ సంతోషంగా వెల్లి విరియాలని కోరుకుంటూ అందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు అన్నదమ్ములు అక్క చెల్లెలు బంధాన్ని పెంపొందించే ఈ ప్రత్యేకమైన రోజుకు మీ మధ్య అనురాగం గౌరవం మరింత పెరగాలని ఆకాంక్షిస్తూ ఈ పండగ మీ జీవితంలో కొత్త ఆశలను ఆనందాలను తీసుకురావాలని ఆశిస్తున్న అన్నారు.

# వృద్ధులకు రెడ్ క్రాస్ సొసైటీ మల్టీ సర్వీస్




**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న వృద్ధులకు రెడ్ క్రాస్ సొసైటీ మల్టీ సర్వీస్ ఆధ్వర్యంలో సేవలు అందించనున్నాయని సొసైటీ చైర్మన్ వెలిగేటి చంద్రమోహన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జీవనోపాధి లేకుండా ఉన్న వృద్ధులకు, ఒంటరి వృద్ధులకు, రెడ్ క్రాస్ సెంటర్ లో సభ్యుడిగా చేర్చుకుంటామని పేర్కొన్నారు. ఈ సొసైటీలో లైబ్రరీ, టీవీ, ఇంటర్ నెట్, ఆటలకు కేరం బోర్డు, వ్యాయామాలకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ 9గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తుంద తెలిపారు. మొదటగా వచ్చిన 50 మందికి ఈ సౌకర్యం వర్తిస్తుందని సొసైటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్ రావు, కమిటీ సభ్యులు మూలగండ్ల శ్రీహరి, నరసయ్య, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రాఘవయ్య, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర108 వాహనం ప్రజలకు అందుబాటులో ఉండాలి

జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్




**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలో ఉన్నటువంటి అత్యవసర 108 అంబులెన్స్ నీ తనిఖీ చేయడం జరిగింది. అందులో ఉన్నటువంటి మెడిసిన్స్, మెడికల్ ఎక్విప్మెంట్స్ రిజిస్టర్ను తనిఖీ చేసి వర్కింగ్ కండిషన్ చెక్ చేయడం జరిగింది .అదే విధంగా రికార్డ్స్ కూడా తనిఖీచేయడం జరిగింది. గత మూడు నెలల నుంచి 108 ప్రజలకు అందించిన సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు మెడిసిన్స్ అప్డేట్ చేసుకుంటూ అందుబాటులో ఉంచుకొని కాల్ రాగానేతొందరగాబయలుదేరాలని మండల ప్రజలకు అందుబాటులో ఉండాలని, సిబ్బందికి సూచనలు చేయడం జరిగింది. ముఖ్యంగాఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండాతీసుకోవలసినటువంటి జాగ్రత్త ల గురించివివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ బాలరాజు, పైలెట్ రషీద్ పాష పాల్గొన్నారు.


# రాఖీ పౌర్ణమి సందర్భంగా యజ్ఞం నిర్వహించిన

మార్కండేయ నగర్‌లోని ఆలయ ప్రతినిధులు స్థానికులు




**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్‌లోని శ్రీ వీరంజనేయ స్వామి దేవాలయంలో రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తిపూర్వకంగా యజ్ఞం నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు. యజ్ఞం ప్రారంభానికి ముందు ఆలయ ప్రాంగణంలో వేదమంత్రాలతో వాతావరణం అలముకున్నాయని ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, రాఖీ పౌర్ణమి అనేది సహోదర స్నేహ బంధాన్ని బలపరిచే పవిత్ర దినం. ఈ రోజున యజ్ఞం,గాయిత్రి ధరణ వంటి ఆధ్యాత్మిక సేవలు చేయడం ద్వారా కుటుంబంలో ఐక్యత, ఆరోగ్యం శాంతి చేకూరుతుందని కాలనీ వాసులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అని తెలిపారు. యజ్ఞం అనంతరం భక్తులు గాయిత్రి ధరణ ధరించి, పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తి వాతావరణంతో నిండిపోయాయి. భక్తులకు ప్రసాదం పంపిణీ చేసి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఎర్రోని కొట్టాల లో ఆంజనేయ స్వామి ఉత్సవాలు



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మండలం ఎర్రోని కోటాల గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయం స్థాపించి ఐదు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఆదివారం హనుమాన్ ఆలయంలో హర్షిక ఉత్సాహాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు ఉదయం గణపతి పూజ, హెూమాలు, శాంతి పూజ, నవగ్రహాల పూజ, కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమం ఉందన్నారు ఉత్సవాలకు భక్తులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ చిన్నలు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# జాతీయ నులిపురుగుల నిర్మూల దినోత్సవం సద్వినియోగం చేసుకోవాలి



**అక్షర విజేత మెదక్ :** 2,11,964 . మందికి 1వ సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే ఆల్బెండజోల్ మాత్రలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ తెలిపారు ఈనెల 11 సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని సద్వినియోగం చేసుకొని 1 వ సంవత్సర నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే ఆల్బెండజోల్ మాత్రలను తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ తెలిపారు. నిలుపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ.. 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే ఆల్బెండజోల్ మాత్రలను అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 2,11,964! పిల్లలను టార్గెట్ గా గుర్తించామని...అంగన్‌వాడి పాఠశాలలు, అన్ని విద్యా సంస్థలు,కళాశాలలు, పాఠశాలల్లో నులిపురుగుల నివారణ 400 గ్రాముల మాత్రాలను అందిస్తున్నట్లు చెప్పారు. ఎన్ డి డి కార్యక్రమము లో ప్రైవేటు పాఠశాల యాజమాన్యుల పాత్ర చాలా కీలకమైనదని..ప్రైవేటు యజమానులు తమకు సంబంధించిన పాఠశాలలోని పిల్లలకు ఎన్ డి డి కార్యక్రమము రోజున తప్పకుండా మాత్రలు మింగించాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. అంగన్వాడి టీచర్స్, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం అందరూ పిల్లల ఆరోగ్యం కోసం నులిపురుగుల నివారణ మాత్రలు అందిస్తారని ఒకవేళ స్కూలుకు రాని పిల్లలను డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి ఈనెల 18వ తేదీన వారికోసం ప్రత్యేకంగా తొలి పురుగుల నివారణ మాత్రలు ఇస్తారని చెప్పారు ఎన్ డి డి రోజు పిల్లలు అందరూ హాజరు అయ్యేటట్లు ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు, మిషనరీ పాఠశాలల పిల్లలందరిని ఎన్ డి డి కార్యక్రమములో పాల్గొనేటట్లు మానటరింగ్ చేశామన్నారు. ప్రతి పాఠశాల, కళాశాల నుండి ఒక ఉపాధ్యాయుడిని లేక లెక్చరర్ ని నోడల్ ఆఫీసర్ గా ఎన్నుకోని.. సంయుక్తంగా పాఠశాలలు, కళశాలలు ఎన్ డి డి కార్యక్రమములో పాల్గొనాలాన్నారు ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత, బుద్ధిమధ్యం, చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. సబ్ సెంటర్, పీహెచ్సి లలో మాత్రలు అందుబాటులో ఉన్నాయని... విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడీలు సమన్వయంగా పనిచేసే ఎ ఒక్కరిని విడిచిపెట్టకుండా మాత్రలను వేయాలన్నారు భోజనం తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. మాత్రలు వేసే ప్రదేశంలో తగినంత త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అర్బెండజోల్ మాత్రల ఉపయోగాలపై కవిస్తృత అవగాహన కల్పించి, పిల్లలందరూ మాత్రలు తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఎట్టి పరిస్థితులలో మాత్రలు ఇంటికి ఇవ్వరాదని...స్కూల్ గ్రూప్ నుండి తల్లి దండ్రులకు ఎస్ఎంఎస్ పంపించాలాన్నారు ఎన్ డి డి కార్యక్రమము తరువాత ఖచ్చితమైన రిపోర్ట్ వైద్య శాఖ కు పంపించాలాన్నారు అంగన్ వాడి సెంటర్ లో చిన్న పిల్లలు ఉంటారు కనుక మాత్రలను (1/2 మాత్ర) నీటిలో గాని, పాలలో గాని కరిగించి మింగించాలని..కార్యక్రమము తరువాత ఖచ్చితమైన రిపోర్ట్ వైద్య సిబ్బందికి అందించాలన్నారు .

# నేడు మెదక్? పట్టణంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

మోహన్ బాబు ఏడీఈ



**అక్షర విజేత మెదక్ :** మెదక్ పట్టణంలో విద్యుత్తు స్తంభాలు, వైర్ల మరమ్మతులు, తదితర పనుల నిర్వహణ ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అంతరాయం లేకుండా అందించేందుకు జిల్లా కేంద్రమైన మెదక్?, పిల్లికొట్టాల్? సబ్?స్టేషన్ల పరిధిలో విద్యుత్తు స్తంభాలు, వైర్ల మరమ్మతులు, ట్రీ కటింగ్? తదితర విద్యుత్ సంబంధిత మరమ్మతు పనులు నిర్వహించనున్నందున ఆదివారం మెదక్? పట్టణంలోని అవసరమైన ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్ విద్యుత్ శాఖ ఏడీఈ మోహన్?బాబు, శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో విద్యుత్ తీగలను సరి చేయడం, కొత్త స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు ఇతర పనులు చేపట్టనున్న దృష్ట్యా ఆదివారం పట్టణంలో ఆయా ప్రాంతాల్లో పనులు చేపడుతున్నందున ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పనులు నిర్వహించే ప్రాంతాల్లో అవసరమైన చోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏడీఈ, పేర్కొన్నారు. ఈ విషయంలో పట్టణ ప్రజలు తమకు సహకరించాలని ఏడీఈ మోహన్?బాబు, ? కోరారు.

# వ్యవసాయ శాస్త్రంలో డాక్టరేట్ సాధించిన జాలగూడ యువతి




**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మండలంలోని అల్లవాడ అనుబంధ గ్రామమైన జాలగూడ కు చెందిన యువతి వ్యవసాయ శాస్త్రంలో అమెరికాలోని ఫ్లోరిడా యూనివర్సిటీ నుంచి పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకుంది. అతెల్లి రవీందర్ రెడ్డి, అనిత దంపతుల కుమార్తె అక్షర పదో తరగతి వరకు చేవెళ్లలోని సత్యసాయి గ్రామర్ హైస్కూల్లో చదువుకుంది. హైదరాబాదులో ఇంటర్ పూర్తి చేసి రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న పాలెం వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ అగ్రికల్చర్ చేసింది. ఉన్నత విద్యను అభ్యసించాలన్న ఉద్దేశంతో మాస్టర్ చేసేందుకు అమెరికాలోని లూథియానా యూనివర్సిటీలో చేరింది. అక్కడ అగ్రికల్చర్ ఎమ్మెస్ పూర్తి చేసుకుని ఫ్లోరిడా యూనివర్సిటీలో పిహెచ్డిలో చేరిన యువతి దాదాపు నాలుగేళ్లు కష్టపడి డాక్టరేట్ సాధించింది. ఫ్లోరిడా యూనివర్సిటీ నుంచి వ్యవసాయ శాస్త్రంలో డాక్టరేట్ సాధించడం పట్ల ఆమె కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ధరూర్ లో వెలగని విద్యుత్ దీపాలు

చిమ్మ చీకట్లో ఉంటున్న ధారూర్ ప్రజలు

అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ దీపాలను అమర్చాలి

మాజీ కో ఆప్షన్ మెంబర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు హఫీజ్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ధరూర్ లోని గ్రామపంచాయతీ ముందు ఉన్న మెయిన్ రోడ్ లో విద్యుత్ దీపాలు వెలగడం లేదని, ధారూర్ ప్రజలు చిమ్మ చీకట్లో ఉండవలసిన పరిస్థితి దాపురించిందని మాజీ కోఆప్షన్ మెంబర్, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఆఫీస్ ఆవేదనను వ్యక్తం చేశారు. శనివారం ధారూర్ మాజీ కో ఆప్షన్ నెంబర్, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు హఫీజ్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, ధరూర్ లో గ్రామపంచాయతీ ముందు ఉన్న మెయిన్ రోడ్ లో విద్యుత్ దీపాలు వెలగడం లేదని, ప్రజలందరూ చిమ్మ చీకట్లో ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని, వెంటనే ఉన్నతాధికారులు స్పందించి గ్రామపంచాయతీ సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాలకు విద్యుత్ దీపాలను అమర్చాలని అన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శనిగారపు తిరుపతి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బ్లాక్ ఆఫీస్ వద్ద గల సోనియమ్మ గుడి దగ్గర శనివారం జాతీయ యువజన జెండా ఆవిష్కరించి,మొక్కలు మిఠాయిలు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. యువత సామాజిక సేవలో ముందుడాలి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి,బత్తిని శ్రీనివాస్ గౌడ్,దార%శీ% ఆదిరెడ్డి,వెల్మ లక్ష్మారెడ్డి,అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, నాగులపేట సంజీవ్,మేక లక్ష్మణ్,కంచర్ల లక్ష్మణ చారి, ఎండి ఇమామ్,శ్రీ కోటి శ్రీకాంత్,నల్లపు మల్లేశం,కటకం వినయ్,కోరేపు వెంకటేష్,వంశీధర్,నరసింహారెడ్డి, స్వామి రెడ్డి,దిండు ప్రవీణ్,మోసిన్,భగత్,చైతన్య, హరీష్,కిషన్ రెడ్డి,శ్రీనివాస్,శంషుద్దీన్,రఫీఖాన్,చిరుత మారుతి,ఎండి సల్మాన్,తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో ట్రంపు దిష్టిబొమ్మ దగ్ధం



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండల పరిధిలోని వెల్లండ గ్రామంలో సమత కిచెన్ మోర్చా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు . అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్షులు మేకల కనకారావు పాల్గొని మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడైన ట్రంపు ప్రపంచం మొత్తం నేను చెప్పినట్టుగానే వినాలని , భారతదేశం కూడా రష్యాతో చేసుకున్న చమురు దిగుమతి ఒప్పందం ఏదైతే ఉందో దానిని విరమించుకొని మా దేశం నుండే సమరు దిగుమతి చేసుకోవాలని డిమాండ్ ను ఖండించాలని ,ట్రంపు విధించినా చెరతులను భారత్ ప్రభుత్వం ఖండించేంతవరకు 25 శాతానికి పెంచి మొత్తం50% సుంకాలను విధించిన ట్రంపు చర్యలను ఖండించాలని కోరుతూ అలాగే దేశ ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తున్న బ హూ లా జాతి కంపెనీలు భారతదేశం నుండి వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ సీనియర్ నాయకులు సిహెచ్ పెద్ద సాంబయ్య మాజీ సర్పంచ్ మా చిట్టి అంజయ్య అరుణోదయ జిల్లా నాయకులు గండు నాగేశ్వరరావు గండు రాంబాబు సిహెచ్ నారాయణ చింత మల్ల అంజయ్య సిహెచ్ పర్వతాలు. తదితరులు పాల్గొన్నారు

# సోదరీ సోదరీమణుల ఆత్మీయ బంధాన్ని చాటే పండగే రక్షాబంధన్

చిన్నారులచే రాఖి కట్టించుకున్న ఎస్సై మోహన్ రెడ్డి




**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో రక్షాబంధన్ పండగ ప్రజలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న చిల్డ్రన్ పార్కులో ఆడుకోవడానికి వచ్చిన చిన్నారులతో ఎస్సై మోహన్ రెడ్డి రాఖీ కట్టించుకున్నారు. వారితో ఆప్యాయంగా పలకరించి రక్షబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోదర, సోదరీమణుల ఆత్మీయ బంధాన్ని చాటి పండగనే రక్షబంధన్ అని తెలిపారు. అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల మధ్య ఆప్యాయత ఎన్నాళ్ళయిన చెక్కుచెదరకుండా ఉంటుందన్నారు. రక్షాబంధన్ పండుగ రోజు కాకుండా ఎప్పటికీ అన్నదమ్ములు అక్క చెల్లెళ్లకు, దేశానికి రక్షణగా నిలవాలని పేర్కొన్నారు. ఒకరికొకరు రక్షగా ఉండి దేశాన్ని రక్షించాలన్నారు.

# ఘనంగా రాఖీ పౌర్ణమి సంబరాలు









**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. రక్షాబంధన్ సందర్భంగా అక్క, తమ్ముళ్లు అన్నా ,చెల్లెలు అందరూ ఒకచోట చేరి రాఖీని ఎంతో వేడుకగా ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా దూరప్రాంతాలలో నివసించే వారు తమ సొంత ఇంటి కి వచ్చి అక్కలతో చెల్లెల తో రాఖీసంబరాలుజరుపుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్నదమ్ములు,అక్కచెల్లెళ్లు ఒకే చోట చేరి సందడిగా జరుపుకునే పండగ రాఖీ పండగ ప్రతి ఇంట అక్క తమ్ముళ్లకు, అన్నా చెల్లెలు రాఖీ కడుతూ నేను నీకు రక్ష, నువ్వు నాకు రక్ష అని అక్క, చెల్లెలు అన్న తమ్ముళ్ళు సుఖసంతోషాలతో ఉండాలని వారు దీవిస్తూ ఇది మన సాంప్రదాయ విలువలను పెంచే పండగగా రాఖీని జరుపుకోవడం జరిగింది.

# నేడే వీరపట్నం శ్రీశ్రీశ్రీ ఊర పోచమ్మ బోనాల జాతర



అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని బోనాల జాతరను విజయవంతం చేయండి.

ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాల భాస్కర్.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** వీరపట్నం బోనాల జాతరకు శ్రీశ్రీశ్రీ ఊర పోచమ్మ దేవాలయం సిద్ధమైనట్లు ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాల భాస్కర్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ఊరపోచమ్మ బోనాల జాతరకు సర్వం సిద్ధమైందని ఊర పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ ముత్యాల భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వీరపట్నంలో పురాతన కాలం నుండి నేటి వరకు ఆ పోచమ్మ ఆశీస్సుల వల్ల ప్రతి సంవత్సరం బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ బోనాల ఉత్సవాలకు వేలాది సంఖ్యలో భక్తులు హాజరవుతారని, భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ తరఫున అన్ని ఏర్పాట్లు చేశామని, ఆలయాన్ని సుందరంగా అలంకరించామన్నారు. అమ్మవారి ఆశీస్సుల వల్ల వీరపట్నంలో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో భక్తులను కాపాడాలని అమ్మవారి దీవెనలు వీరపట్నం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ముత్యాల రవి, కంచ కట్ల భాస్కర్, నాగరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.

గిరిజనులు తమ సాంప్రదాయాలను కాపాడుకోవాలి.

ఆదివాసీలు ఉన్నత లక్ష్యం సాధించే దిశగా ముందుకు సాగాలి.





**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** ఆదివాసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ఆదివాసీలు ఉన్నత లక్ష్యం సాధించే దిశగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా శనివారం ఐటిడిఏ ఏటూరు నాగారం కార్యాలయ ఆవరణంలో జిల్లా కలెక్టర్ దివాకరటి. ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలసి శ్రీ కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ముందుగ ఆదివాసీ నాయకులు, ఐటీడీఏ అధికారులు కలిసి వై-జంక్షన్ దగ్గర ఉన్న కొమురం భీమ్ స్తూపానికి కొబ్బరి కాయలు కొట్టి పూల దండలతో నివాళ్ళు అర్పించి గిరిజన సంప్రదాయ నృత్యాలతో ఐటీడీఏకు చేరుకున్నారు. అనంతరం సమగ్ర గిరిజనా భివృద్ధి సంస్థ కార్యాలయం లోని కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గిరిజన భవన్ లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల ను కలెక్టర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భం గా అదివాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసులు అంటేనే మానవత్వం అని, తాను చదువుకున్న సమయం లో ఆదివాసి చట్టాలు గూర్చి పూర్తిగా తెలుసుకోవడం జరిగిందని అన్నారు. గిరిజనులు తమ సాంప్ర దాయాలను కాపాడుకుంటూ గిరిజన చట్టాలపై అవగాహన కల్పించుకోవాలని సూచించారు. గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసిందని దీని ద్వారా గిరిజనులకు అందవలసిన పథకాలను అర్హులైన వారికి అందించడం జరుగుతుందని వివరించారు. రానున్న రోజుల లో ఆదివాసి గిరిజనుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు చేసిన ఆదివాసి నృత్యం అందరికీ ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, డి. డి. పోచం, ఎస్ ఓ రాజ్ కుమార్, పీసా కోఆర్డినేటర్ ప్రభాకర్,ఆదివాసీ నాయకులు, సంబంధిత అధికారులు, మహిళలు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జమ్మిగూడెం గ్రామంలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

## ఆదివాసీల ఐక్యత ప్రదర్శన



**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం ఆగస్టు, 9: ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా అశ్వారావుపేట మండలం జమ్మిగూడెం గ్రామంలో ఆదివాసి నాయకపోడు సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆదివాసీ నాయకపోడు మండల ప్రధాన కార్యదర్శి దాది చంటి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదివాసి నాయకపోడు జిల్లా అధ్యక్షులు సోమిని శివప్రసాద్, మండల అధ్యక్షులు నారం సీతారాం సింగ్ పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం గ్రామంలో ఆదివాసీ నాయకపోడు దిమ్మ వద్ద ఆకుపచ్చ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సోమిని శివప్రసాద్ మాట్లాడుతూ, ఆదివాసీలు అభివృద్ధి దిశగా తీసుకురావడం కోసం ఐక్యరాజ్యసమితి ఆదివాసులకి ప్రత్యేకంగా ఒక రోజు ఉండాలని ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవంగా ప్రకటించిందని తెలియజేశారు. కాబట్టి ప్రతి ఒక్క ఆదివాసి బిడ్డ సాంప్రదాయ ఆచారాలతో పాటు చదువుపై మక్కువ చూపెట్టి ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆదివాసి హక్కులు సాధించుకోవడానికి అందరూ ఐకమత్యతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకపోడు సేవా సంఘం మండల సభ్యులు దానపు జగపతి, మిద్దిన రాంబాబు, మాజీ సర్పంచ్ ముద్దిన రాముడు, ముద్దిన లక్ష్మణరావు, జి వెంకటేశ్వరావు, యువకులు ముద్దిన వెంకటేశ్వర్లు, కాటం తిరుపతి రావు, గణప చిరంజీవి, రెడ్డి రాము, కె కార్తీక్, డి సోమరాజు, జి నవీన్, ఆర్ శ్రీను, వి రాంబాబు, మహిళలు చల్లం మహా లక్ష్మి, గణప పుల్లమ్మ, రెడ్డి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సోదరీమణులకు భరోసాగా లిజంపన్న ప్రతాప్" అండ

## జంపన ప్రతాప్ నివాసంలో ఘనంగా రాఖి పర్వదిన వేడుకలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** రాఖీ పండగ తో అన్నదమ్ములు అక్కాచెల్లెళ్లు మధ్య అనుబంధాలు. ప్రేమానురాగాలు మరింత పెరుగుతాయని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. న్యూ బోయినపల్లి, న్యూసిటీ కాలని లోని జంపనప్రతాప్ నివాసంలో రాఖీ పండుగ ఘనంగా జరిగింది. జంపన ప్రతాప్, జంపన రవి లకు ఆయన సోదరీమణులు సరోజ, సక్కుబాయి రాఖీలు కట్టి స్వీట్స్ తినిపించి ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో ఉండాలని దీవించారు. అదేవిధంగా కంటోన్మెంట్ కు చెందిన రిసోర్స్ పర్సన్స్ ( ఆర్పి )లు సందడి చేశారు. జంపనప్రతాప్ కు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి వాళ్ళ ప్రేమ అనురాగాన్ని చాటుకున్నారు. ఆర్పి లకు తోడుగా ఉంటానని జంపన ప్రతాప్ హామీచ్చారు. ఈ కార్యక్రమంలో అర్పి లు ఆదిలక్ష్మి, మంజుల, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి విరిగిపడ్డ చెట్టు





**అక్షరవిజేత, రాయికల్ :** రాయికల్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వఆసుపత్రి వెనకాల ప్రహరీ గోడకు అనుకుని ఉన్న భారీ వృక్షం యొక్క కొమ్మ చిన్నపాటి వర్షానికి ప్రమాదవశాత్తు విరిగి అక్కడే స్థానికంగా ఉంటున్న సిక్కుల కుటుంబాల యొక్క రేకుల షెడ్డు పై పడింది పాక్షికంగా షెడ్డు దెబ్బ తిన్నది దాంట్లో నివాసముంటున్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులతో సమాచారం అందుకున్న రాయికల్ మున్సిపల్ కమిషనర్ టి. మనోహర్ గౌడ్ ఆదేశాలతో మచ్చ సుదర్శన్, ఇటిక్యాల వినయ్ మున్సిపల్ సిబ్బంది, కార్మికులుప్రమాదస్థలికి చేరుకొనివిరిగిపడినచెట్టుకొమ్మలను తొలగించారు.

# గురుకులంలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం








**అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్ :** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో శనివారం ఆగస్టు 9, ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపల్ గోవర్ధన్, స్టార్ ఫిఫ్టీ కోఆర్డినేటర్ మారుతి శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ప్రసంగాలు, సాంప్రదాయ నృత్యాలు చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ గోవర్ధన్ మరియు మారుతి శర్మ సార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదివాసి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ రోజున ఆదివాసి ప్రజల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలు మరియు వారి ఉనికిని మనం గౌరవించుకోవాలి. వారి సంస్కృతిని, జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో కొమురం భీమ్ ఉద్యమించిన వీర గడ్డ గిరిజన గోండు బిడ్డ చరిత్రను మరియు భాషను పరిరక్షించడంలో మనందరం భాగస్వామ్యం కావాలని ఈ రోజు మనకు గుర్తు చేస్తుంది.ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదివాసి సమాజాలు ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడుతూ మనందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. వారి జీవన విధానం మరియు అపారమైన జ్ఞానం మనకు ఎంతో ప్రేరణనిస్తాయి. వారి ఆదర్శమైన బాటలో విద్యార్థులు నడుస్తామని మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని మంచి క్రమశిక్షణతో మా చదువును కొనసాగిద్దామని కళాశాల యొక్క సామాగ్రిని పాడు చేయకుండా కాపాడుతామని ఉపాధ్యాయుల పట్ల స్నేహితుల పట్ల పెద్దలపట్ల మెలుగుతామని మంచి భవిష్యత్తుని నిర్మించుకుంటామని, సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకుంటూ పాటిస్తూ ప్రపంచానికి చాటి చెబుతూ ఆదివాసులు ఐక్యమత్యంతో ఉండాలని తమ హక్కులను కాపాడుకుంటూ ముందుకు సాగుతామని ఈ సందర్భంగా విద్యార్థులు అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గోవర్ధన్, స్టార్ ఫిఫ్టీ కోఆర్డినేటర్ మారుతి శర్మ, ఉపాధ్యాయులు ప్రకాష్ ,సతీష్ జాదవ్ ,సంతోష్ , ప్రవీణ్, అనిల్, నిషత్, దీప మరియు విద్యార్థులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేస్తాు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన





**అక్షరవిజేత, రాయికల్ :** రాజకీయాలకు అతీతంగా జగిత్యాల్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు పనిచేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం సింగర్ రావు పేట గ్రామంలో శనివారం రోజున శ్రీ శివభక్తమార్కండేయ,శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి, శ్రీ జ్ఞానసరస్వతి మాత దేవాలయంలో దేవతలను దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ 10 లక్షల రూ:ల నిధులతో సి.సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తదుపరి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. అనంతరం ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జగిత్యాల నియోజకవర్గానికి ఇండ్లు లేని పేదవారికి మంజూరైన 3500 ఇందిరమ్మ ఇండ్లలో నా చేతుల మీదుగా 2300 ఇండ్లు పేద లబ్ధిదారులకు అందించే అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నానని, ఎస్సీ సబ్ ప్లాన్ ఈ.జి.ఎస్ నిధులతో మన నియోజకవర్గంలో అత్యధికంగా పనులు జరుగుతున్నాయని, ఇందిరమ్మ ఇండ్లతో పేదవారి సొంతింటి కల సాకారం అవుతుందన్నారు. గ్రామంలో మహిళలు రాఖీ పండగ సందర్భంగా ఎమ్మెల్యేకు రాఖీలు కట్టారు. కార్యక్రమాలలో రవీందర్రావు, రామచంద్రావు, జాన గోపి స్వరూప, సారిక, గంగాధర్, ముఖిద్, భీమయ్య, తిరుపతి, సిరిపురంసత్తయ్య, శఖర్ రెడ్డి, బొంతల ఆది రెడ్డి హరికృష్ణ, చిలుక శ్రీనివాస్, చాంద్, నరసయ్య, జీవన్ రెడ్డి పంచాయతీరాజ్ ఏ.ఈ. ప్రసాద్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవవేడుకలు



**అక్షర విజేత నేలకొండపల్లి:-** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం. నేలకొండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మరియు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ ఖలీల్ బాయ్ ఆదేశాలు మేరకు యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు... అనంతరం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కేక్ కట్ చేసి,వృద్ధులకు, వికలాంగులకు పండ్లు చేశారు..అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యువజన కాంగ్రెస్ పాత్ర కీలకమైనది,చాలామంది కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి నాయకులు ఒకప్పుడు యువజన కాంగ్రెస్ నాయకత్వం నుండి వచ్చిన వారే కష్టపడి పని చేసిన వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని అన్నారు..ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు,నేలకొండపల్లి మండల ఉపాధ్యక్షుడు మారుతి కోటి,నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గొలుసు పవన్,నేలకొండపల్లి మండల ఉపాధ్యక్షుడు లంజపల్లి వీరబాబు, నేలకొండపల్లి మండల కార్యదర్శి గుండు మహేష్,సోమన బోయిన సాయి నవీన్,కైలాసపు గోపి,ఎస్కే.సోందు,అనంతు నాగేంద్రబాబు,లాలు పాషా,సైదా,పాషా కొండ ఉపేందర్,బచ్చలకూరి ప్రతాప్,అప్పన్న కార్తీక్, కడియాల నరేష్,కాసాని మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖి

మర్రి రాజశేఖర్ రెడ్డికి రాఖి కట్టిన సోదరీమణులు.

రాఖి కట్టిన ఆడపడుచుల ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్యే మర్రి



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి అని, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా బోయిన్ పల్లిలోని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కార్యాలయానికి వారి సోదరీమణులతో పాటు, నియోజకవర్గ మహిళలు అధిక సంఖ్యలో వచ్చి రాఖీ కట్టి రక్షబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ... అమ్మాయిలు, మహిళలు సమాజ అభివృద్ధికి మూలస్తంభాలు, మహిళల రక్షణ, సంక్షేమంమే నా మొదటి కర్తవ్యం అని అన్నారు. రాఖీ కట్టి నాకు ఆ బాధ్యతను మరింత గుర్తు చేస్తుంది. అదే విధంగా రాఖీ పౌర్ణమి ప్రేమానుబంధాలకు, సహోదరత్వానికి ప్రతీక అని తెలిపారు. దేశవ్యాప్తంగా జరుపుకునే రక్షా బంధన్ పండుగ, ఆడబిడ్డలు తమ అన్నలకు జీవితాంతం అండగా ఉండాలని ఆశిస్తూ కట్టే రక్షాబంధనం భారతీయ జీవన ఔన్నత్యానికి నిదర్శనమని అన్నారు. ప్రజల్లో సహోదరభావాన్ని పెంపొందించే ఈ పండుగను నియోజకవర్గ ప్రజలంతా ఆనందోత్సాహాల్లో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీతరాము యాదవ్, బీఆర్ఎస్ మహిళా నాయకులు శ్రీదేవి, సూలోచన, సరిత, శారద దేవి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు అభిమానులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగ అన్నా చెల్లెళ్ల అనుబంధానికి అక్క తమ్ముళ్ల ప్రేమ అనురాగాల బంధమే రాఖీ పండగ..



శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు

**అక్షరవిజేత, కోరుట్ల ప్రతినిధి :** కోరుట్ల నియోజకవర్గ సోదర సోదరీమణుల రాఖి పండుగ అన్నా చెల్లెలు అనుబంధానికి ప్రతీక అని ఈ వేడుకను ఆనందోత్సావాలతో, సంతోషంగా జరుపుకోవాలని ప్రేమ ఆప్యాయలతో అన్నా చెల్లెళ్ల బంధం మరింత బలపడాలని కోరుకుంటూ, పవిత్ర రాఖీ పౌర్ణమి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెల్పిన జువ్వడి కృష్ణారావు మాట్లాడుతూ..ఈ శుభదినం రోజున అందరి ఇళ్లలో ఆనందం, ఆరోగ్యంతో గడపాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో మహిళాభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఆడబిడ్డల కోసం గృహజ్యోతి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఫ్రీ బస్సు, మహాలక్ష్మి పథకం 500 కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులోనూ మహిళలకే పెద్దపీట వేయడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో మహిళలందరూ భాగస్వాములయ్యే వరకు ప్రజా ప్రభుత్వం వారికి అండగా ఉంటుందన్నారు.మహిళల రక్షణ, భద్రత విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని, మహిళల అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఎక్కడా రాజీ పడబోమని అన్నారు. అక్కా చెల్లెళ్లందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, అందరి దీవెనలతో విజయవంతంగా ప్రజాపాలన సాగిస్తుందని అన్నారు.

## నియోజకవర్గంలో ఘనంగా రాఖీ పండుగ సంబరాలు









**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ నియోజకవర్గంలో అక్క తమ్ముళ్లు అన్నా చెల్లెలు అనురాగం ప్రేమ మమకారం ప్రత్యేకంగా రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనుబంధం, చెల్లెలి క్షేమం కోరుకొని అన్న శ్రేయస్సు కాంక్షించని చెల్లెలు ఉండరు. తల్లిదండ్రులు ఉన్న గతించిన "తల్లి అంశ" చెల్లిలో తండ్రి "అంశ అన్నలో"చూసుకుంటారు. పరస్పరం అన్నా చెల్లెలు రక్తసంబంధం అన్నాచెల్లెళ్ల మధ్య ఉండే భావోద్వేగాలు ఎన్నో సినిమా కథలుగా మారాయి.ఆత్మవిశ్వాసం.. అన్నీ సమపాళ్లలో కలిసిన బంధమే రక్తసంబంధం, ఎల్లలు లేని ప్రేమకు, వెలకట్టలేని విలువలకు ఇది ఓ చిహ్నం. కలిసిమెలిసి పెరిగినా.. అల్లరి చేస్తూ గడిపినా.. కష్టాల్లో తోడుగా నిలిచినా సోదర సోదరీమణుల ప్రేమ ఎప్పుడూ త్యాగాన్నే కోరుకుంటుంది. నేడు (శనివారం) రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని కష్ట సుఖాల్లో కంటికిరెప్పలా కలిసిమెలిసి ఉంటున్న తోబుట్టువులందరికీ శుభాకాంక్షలు...

## ఆయిల్ పామ్ పరిశ్రమ శంకుస్థాపన ఏర్పాట్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**అక్షర విజేత ములుగు ప్రతినిధి :** ఆయిల్ పామ్ పరిశ్రమ శంకుస్థాపన ఏర్పాట్ల పనులను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు శనివారం ములుగు మండలం ఇంచర్లలో ఆయిల్ పామ్ పరిశ్రమ శంకుస్థాపన పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్ , సహకారం, చేనేతలు, వస్త్రాలు శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క లు ఆయిల్ పామ్ పరిశ్రమ నిర్మాణ పనులను శంకుస్థాపన చేయనున్నారని, అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం లేని బీజేపీ




గాజాలో మారణహోమానికి మతం రంగు పులిమే చర్యలు

శాంతి ర్యాలీపై బీజేపీ నేత సుధాకర్రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం.

ప్రజలను తప్పుదోవ పట్టించేలా చౌకబారు రాజకీయాలు

భారత విదేశాంగ విధానానికి భిన్నంగా మోడీ వైఖరి

విలేకరుల సమావేశంలో అఖిలపక్షాల నేతలు సున్నా, పువ్వాళ్ల, దండి, పగడాల, గోకినేపల్లి, లక్ష్మీనారాయణ

**అక్షర విజేత ఖమ్మం:-** పాలస్తీనాలో ఇజ్రాయిల్ సృష్టిస్తున్న మారణ హెూమాన్ని వ్యతిరేకిస్తూ... ప్రపంచశాంతిని కోరుతూ ఈనెల 7వ తేదీన ఖమ్మంలో నిర్వహించిన శాంతి ర్యాలీకి అపూర్వ జనాదరణ రావటాన్ని బీజేపీ జీర్ణించుకోలేకపోతోందని అఖిలపక్షాల నేతలు, సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ (ఎంఎల్) మాస్లైన్ జిల్లా కార్యదర్శులు సున్నా నాగేశ్వరరావు, దండి సురేష్, గోకినేపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ అన్నారు. మానవత్వాన్ని మరిచి బీజేపీ జాతీయ నేత పొంగులేటి సుధాకర్రెడ్డి శాంతి ర్యాలీపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత అత్యంత దారుణమైన మారణ హెూమాన్ని గాజాలో ఇజ్రాయిల్ సృష్టిస్తోందన్నారు. ఇప్పటికే 80వేల మందికి పైగా పాలస్తీనియన్లు మరణించినా మానవత్వం లేకుండా బీజేపీ వ్యాఖ్యలు చేస్తుండటాన్ని ఖండించారు. ఖమ్మంలోని సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అఖిలపక్షాల నేతలు మాట్లాడారు. బీజేపీకి మనస్సు...మానవత్వం లేదు. బీజేపీర్ మనస్సు, మానవత్వం లేదని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి సున్నా నాగేశ్వరావు అన్నారు. ప్రపంచశాంతిని కాంక్షిస్తూ ఖమ్మంలో ర్యాలీ నిర్వహిస్తే బీజేపీ నేత పొంగులేటి సుధాకర్రెడ్డి ఓట్ల కోసం ప్రచారమంటూ చౌకబారు వ్యాఖ్యలు చేయటం అర్థరహితమని ఖండించారు. దేశం, రాష్ట్రం, జిల్లాలో ఉన్న సమస్యల్లో వేటిపై బీజేపీ పోరాటాలు చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ఆందోళనలు చేయటంలో కమ్యూనిస్టులను మించిన పార్టీలు ఏవైనా ఉన్నాయా అన్నారు. ఇజ్రాయిల్ మారణహెూమంలో భాగంగా గాజా ప్రజలపై బాంబులు వేయటమే కాకుండా ఆకలితో మాడుస్తున్నారని, సహాయక చర్యలు చేపట్టకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి ప్రదాత మహాత్మాగాంధీ సైతం పాలస్తీనా ప్రజలకు మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అటువంటిదీ మోడీ ప్రభుత్వం భారత విదేశాంగ విధానానికి భిన్నంగా వ్యవహరించటం అత్యంత దారుణమన్నారు. పాలస్తీనాకు 149 దేశాలు మద్దతిస్తే మోడీ ప్రభుత్వం ఇజ్రాయిల్ తో అంటకాగుతోందన్నారు. యుద్ధానికి కావాల్సిన పరికరాలు మనదేశం నుంచి సరఫరా చేస్తుండటం దుర్మార్గమన్నారు. బీజేపీకి మతం తప్ప ఏ సమస్య పట్టదన్నారు. తానే భారత్- పాకిస్తాన్ యుద్ధాన్ని ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అంటే మోడీ ఎందుకు ఖండించటం లేదన్నారు. భారత ఆర్థికవ్యవస్థ మృత ఆర్థిక వ్యవస్థ అని వ్యాఖ్యానించినా ఖండించటం లేదన్నారు. దిగుమతులపై అమెరికా 50శాతం పన్నులు పెంచినా బీజేపీకి పట్టడం లేదని తెలిపారు. ప్రయివేటు విద్యాసంస్థల విద్యార్థులు స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొన్న విషయాన్ని బీజేపీ నేతలు గ్రహించాలన్నారు. బీజేపీది గాడ్సే మనస్థత్వం... బీజేపీది గాడ్సే మనస్థత్వం అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. ప్రాణనష్టం జరిగినప్పుడు స్పందించాల్సింది పోయి అనుచిత వ్యాఖ్యలు చేయటం బీజేపీ నేతలకే చెల్లిందన్నారు. బీజేపీ వెలివేసిన పార్టీ... అదో పాసిస్ట్ పార్టీ అని సీపీఐ(ఎంఎల్) మాస్లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు వ్యాఖ్యానించారు. హిట్లర్ పంథాను అనుసరించే పార్టీ అన్నారు. ఓట్ల దొంగతనం చేసి అధికారంలోకి వచ్చిన పార్టీగా పేర్కొన్నారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో ఎలాంటి పాత్రలేని పార్టీ బీజేపీ అని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ వ్యాఖ్యానించారు. బీజేపీకి ఏనాడూ ప్రజా సమస్యలపై పోరాడిన నేపథ్యం లేదన్నారు. విధ్వంసాలు చేసి ప్రాణాలు తీయటాన్ని ఖండిస్తూ ప్రదర్శన చేస్తే... సున్నితమైన విషయాన్ని రాజకీయం చేయటం బీజేపీకే చెల్లిందని బీఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు అన్నారు. కమ్యూనిస్టులు ఏ అధికారం కోసం పోరాటాలు చేస్తున్నారో చెప్పాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. ఆస్ట్రేలియా లాంటి దేశాల్లో ఇజ్రాయిల్ యుద్ధకాండకు వ్యతిరేకంగా లక్షలాది మంది ప్రజలు రోడ్ల మీదకు వచ్చి శాంతి ర్యాలీలు నిర్వహిస్తుంటే కనిపించటం లేదా? అని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో అఖిలపక్షాల నేతలు వై. విక్రమ్, అవుల అశోక్, శింగు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ములుగు జిల్లాకు మంత్రుల పర్యటన

జిల్లాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, వాకిటి శ్రీహరి పర్యటన.

సమ్మక్క సాగర్, దేవాదుల పంపు హౌస్ వద్ద ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**అక్షర విజేత ములుగు ప్రతినిధి :** శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కన్నాయిగూడెం మండలం తుపాకుల గూడెం, సమ్మక్క సాగర్ బ్యారేజ్, దేవాదుల ప్రాజెక్టు ను సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆదివారం ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలం, తుపాకుల గూడెం, సమ్మక్క సాగర్ బ్యారేజ్, దేవాదుల ప్రాజెక్టు ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క, రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు మరియు భవనల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పశుసంవర్ధక, డెయిరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సమ్మక్క సాగర్ బ్యారేజ్, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ కి సంబంధించిన పంపింగ్ స్టేషన్ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించ నున్నారనీ, అనంతరం ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిపై ఇంజనీర్లతో మంత్రులు సమీక్షను నిర్వ హించ నున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులకు రాఖీ కట్టిన ముస్లిం సోదరి



**అక్షర విజేత పటాన్చెరువు :** పటాన్చెరువు ఆగస్టు9 (నాదం):రక్షాబంధన్ పర్వదినం పురుషరించుకుని గాంధీ భవన్ లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు జరిగాయి. మతాలకు అతీతంగా ముస్లిం సోదరీమణులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమురళీకృష్ణ, దయాకర్ లకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బాలమురళీకృష్ణ మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ సోదర%-%సోదరీమణుల మధ్య ప్రేమ, పరస్పర రక్షణకు ప్రతీకని, ఈ బంధం సమాజంలో సౌభ్రాతృత్వాన్ని, ఐక్యతను పెంపొందిస్తుంది" అని తెలిపారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా జిల్లా వ్యవస్థ ప్రముఖ్ మండే మల్లికార్జున స్వామి హాజరై, రక్షాబంధన్ పండుగ ప్రాముఖ్యతను వివరించి,సోదర%-%సోదరీమణుల బంధాన్ని సాంప్రదాయాల పరిరక్షణలో సమాజం పాత్రను వివరించారు. పంచ పరివర్తన అంశాలైన పర్యావరణ పరిరక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సమరస్యత, స్వదేశీ ఉత్పత్తుల వినియోగం, పౌర నియమాల పాటించటం గురించి విశదీకరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఖండ కార్యవహా తాటిపెల్లి మహేష్, కాసుపాక కిషన్, నాగసముద్రాల బాలకృష్ణ, బొల్లం ధనుంజయ్, కంకటి శ్రీకాంత్, స్వయం సేవకులు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**అల్లాదుర్గం, అక్షర విజేత:-** మెదక్ జిల్లా అందోల్ నియోజకవర్గం అల్లాదుర్గం మండల కేంద్రంలో ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. యువజన టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ గౌడ్, ఆందోల్ అసెంబ్లీ అధ్యక్షులు పృథ్వి సాగర్ రెడ్డి అధ్యక్షతన యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆగస్టు 9 1960 లో ఏర్పడిన యువజన కాంగ్రెస్ ఇందిర గాంధీ ఆదేశాల మేరకు పార్టీ ప్రజలు లోకి బూత్ స్థాయి లో తీసుకెళ్లడానికి క్షేత్ర స్థాయి లోకి వెళ్ళడానికి కృషి చేయాలని ఆరోజు ఇందిర జీ మాటలు జ్ఞాపకం చేస్తున్నాను ఈ రోజు మనకు ముందు తరాలకు ఎంతో మంది నాయకులను అందించిన ఘనత యూత్ కాంగ్రెస్ ది, ఆదర్శాలను అచంచలమైన దృఢ సంకల్పంతో యూత్ కాంగ్రెస్ ను పటిష్టం చేయడానికి, మరియు రాహుల్ గాంధీ ను పీఎం చేయడానికి అహర్నిశలు కష్ట పడతామని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు వినోద్ కుమార్,మహేష్ రెడ్డి,ఖాజా పాషా,గడ్డం గోపాల్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## అన్న చెల్లెల అనుబంధమే రాఖీ పండుగ

రాఖి పండుగ ఘనంగా నిర్వహించిన శివరాంపల్లి హైదర్ గూడ వాసులు







**అక్షర విజేత రాజేంద్రనగర్ :** అన్నా చెల్లెల అనుబంధానికి రాఖీ పండుగ ప్రతీక శనివారం నాడు రాఖీ పండుగ సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి హైదర్ గూడ రక్షాబంధన్ ఘనంగా నిర్వహించు కున్నారు.అనగానే అన్న చెల్లెల అనుబంధం గుర్తుకు వస్తుంది శివరాంపల్లి హైదర్ గూడ వాసులు రాఖీ పండుగను ఘనంగా నిర్వహిస్తూ ఆడపడుచులు వారి అన్నలకు తమ్ముళ్లకు రాఖీ కట్టి సంతోషంగా ఉండాలని దీవించారు. రాఖీకి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని ఆనందంతో చెల్లి రాఖీ కట్టగానే సంతోషంలో ఉండిపోయిన కుటుంబ సభ్యులు అన్నా చెల్లెల అనుబంధానికి రాఖీ పండుగ అనుబంధం

## రాఖీ బంధం వెల్లువిరిసిన మతసామరస్య శీ.



**అక్షర విజేత:రఘునాధపల్లి :** రాఖీ బంధంతో మతసామరస్యం వెల్లి విరుస్తోందిజనగామ జిల్లా గబ్బెట గ్రామంలపేరబోయిన సమ్మక్కఅదే గ్రామంలో దూదేకుల రంజాన్‌గత 15 ఏళ్లుగా రాఖీ కడుతున్నారుసమ్మక్క రాఖీ కడుతూ అన్న చెల్లెల ఆప్యాయత అనుబంధాన్ని పంచుకుంటున్నామని తెలిపారు మతాలకు అతీతంగా తమ మధ్య అన్నాచెల్లెళ్ల బంధం ఆ దేవుడిచ్చారనిరంజాన్ అన్నాడు

## రాత్రి 7 గంటలకు ముందే భోజనం ఎందుకు చేయాలి? ఆలస్యం చేస్తే నష్టాలు ఏంటి?



రాత్రి ఆలస్యం భోజనం చేయడం వల్ల ముఖ్యంగా రాత్రివేళ మన శరీరంలో మెటబాలిజం మందగించడంతో ఆలస్యంగా తీసుకునే ఆహారంలోని కాలరీలు పూర్తిగా ఖర్చవకుండా, కొవ్వు రూపంలో నిల్వ అయ్యే అవకాశముంది. ఇది ఎక్కువకాలం కొనసాగితే శరీరభార పెరగడం ప్రమాదం ఉంటుంది.. ప్రతి రోజు సరైన సమయంలో ఆహారం తీసుకోవాలని, అప్పుడే ఆరోగ్యంగా ఉంటామని వైద్య నిపుణులు చెబుతున్నారు. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ఏ ఆహారం తినాలి? ఏయే సమయంలో తినాలో తెలుసుకుందాం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రాత్రి భోజనాన్ని సాయంత్రం 7 గంటల లోపు పూర్తి చేయడం ఉత్తమం. ఎందుకంటే మన శరీరం రాత్రివేళ అతి స్వల్పంగా పనిచేస్తుంది. రాత్రి సమయంలో జీర్ణవ్యవస్థ పనితీరు నెమ్మదిగా మారుతుంది. దీని వల్ల అప్పుడు తీసుకునే ఆహారం పూర్తిగా జీర్ణం కాకపోతే అసిడిటీ, వాంతులు, వాయువు, లేదా పొట్ట నొప్పులు వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. ముఖ్యంగా రాత్రి ఆలస్యంగా అధిక మోతాదులో ఆహారం తీసుకుంటే రాత్రి నిద్రకు అంతరాయం కలుగుతుంది. దీనివల్ల శరీరం రిఫ్రెష్ కాకుండా, అలసటగా మారి, తదుపరి రోజున పూర్తిగా చురుకుగా ఉండలేనంతగా ప్రభావితం అవుతుంది. ఇంకా ముఖ్యంగా రాత్రివేళ మన శరీరంలో మెటబాలిజం మందగించడంతో ఆలస్యంగా తీసుకునే ఆహారంలోని కాలరీలు పూర్తిగా ఖర్చవకుండా, కొవ్వు రూపంలో నిల్వ అయ్యే అవకాశముంది. ఇది ఎక్కువకాలం కొనసాగితే శరీరభార పెరగడం ప్రమాదం ఉంటుంది. రాత్రి భోజన సమయం, రక్తంలో షుగర్ స్థాయి మధ్యన గట్టి సంబంధం ఉంటుంది.

# నోటి ఆరోగ్యం కోసం ఆయిల్ ఫుల్ బెస్ట్ చిట్కా.. 21 రోజుల పాటు చేయడం వలన కలిగే ఫలితాలు ఏమిటంటే..



శారీరక ఆరోగ్యంగా ఉండాలంటే నోటి ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. దంతాల సమస్యలు కొన్ని సార్లు ఇబ్బంది కలిగిస్తాయి. అపుడు చాలా మంది మార్కెట్లో లభించే రకరకాల రసాయన ఉత్పత్తులను ఉపయోగిస్తారు. అయితే ఇలాంటి రసాయన ఉత్పత్తులకు బదులుగా వంటింటి చిట్కా అయిన ఆయిల్ పుల్లింగ్ బెస్ట్ అని నిపుణులు చెబుతున్నారు. 21 రోజుల పాటు ఆయిల్ పుల్లింగ్ చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు పొందవచ్చో నిపుణుల చెప్పిన విషయాలను గురించి తెలుసుకుందాం. శరీరంతో పాటు, నోటి ఆరోగ్యం కూడా చాలా ముఖ్యం. పసుపు దంతాలు, దుర్వాసన, దంతాల నుంచి రక్తం కారడం వంటి సమస్యలు ఇబ్బందిని కలిగిస్తాయి. ఈ సమస్యలు ఆత్మవిశ్వాసాన్ని కూడా తగ్గిస్తాయి. దీని కోసం ప్రజలు అనేక పద్ధతులను అవలంబిస్తారు. వాటిలో ఒకటి ఆయిల్ పుల్లింగ్. ఇది మొత్తం నోటిని ఒకేసారి శుభ్రం చేసుకునే టెక్నిక్. నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో చాలా సహాయపడుతుంది. ముఖ్యంగా ఆయిల్ పుల్లింగ్ చాలా సులభం. దీని కోసం కొబ్బరి నూనె , నువ్వుల నూనెను ఉపయోగించమని సిఫార్సు చేయబడింది. కొబ్బరి నూనెలో లారిక్ ఆమ్లం ఉంటుంది. దీనిలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ ఏజెంట్లు ఉన్నాయి. అయితే 21 రోజుల పాటు రోజూ ఆయిల్ పుల్లింగ్ చేయడం వలన ఏమి జరుగుతుంది? నిపుణుల చెప్పిన విషయాలు తెలుసుకుందాం. నిపుణులు ఏమంటున్నారు? ఎండోడాంటిస్ట్, డెంటల్ సర్జన్ అనిల్ కోహ్లీ ఈ విషయంపై మాట్లాడుతూ.. ఆయిల్ పుల్లింగ్ అనేది మన దేశంలో ఉపయోగించే పురాతన ఆయుర్వేద పద్ధతి. నువ్వుల నూనె లేదా కొబ్బరి నూనెను ఆయిల్ పుల్లింగ్ కోసం ఉపయోగిస్తారు. ఆయిల్ పుల్లింగ్ నోటి నుంచి హానికరమైన బ్యాక్టీరియాను తొలగిస్తుంది. ప్లేక్‌ను తొలగిస్తుంది. దుర్వాసనను తొలగిస్తుంది. అయితే 21 రోజులు ఆయిల్ పుల్లింగ్ చేయడం వల్ల పెద్దగా తేడా ఉండదు. దంత సమస్య తీవ్రంగా ఉంటే ఖచ్చితంగా నిపుణుడిని సంప్రదించాలని చెప్పారు. ఆయిల్ పుల్లింగ్ ఎవరు చేయకూడదు? నోటిలో పుండ్లు ఉన్నవారు, కొబ్బరి, నువ్వుల నూనె అంటే అలెర్జీ ఉన్నవారు, గ్యాస్ట్రిక్ రిఫ్లెక్స్‌లు ఉన్నవారు లేదా మింగడంలో ఏదైనా సమస్య ఉన్నవారు ఆయిల్ పుల్లింగ్ చేయకూడదని నిపుణులు అంటున్నారు. అంతేకాదు 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు కూడా ఈ పద్ధతిని చేయకూడదు. ఆయిల్ పుల్లింగ్ ఎంతసేపు చేయాలంటే అనిల్ కోహ్లీ ఆయిల్ పుల్లింగ్ 10 నుంచి 15 నిమిషాలు మాత్రమే చేయాలని చెప్పారు. నోరు తరచుగా పొడిగా ఉండే వారికి ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే ఆయిల్ పుల్లింగ్‌ను దంతాలను శుభ్రం చేసుకునేందుకు దీనిని ప్రత్యామ్నాయంగా పరిగణించలేమని చెప్పారు. ఆయిల్ పుల్లింగ్‌తో పాటు సరిగ్గా బ్రష్ చేసుకోవాలి. ఎవరైనా దంతాల సమస్యతో ఇబ్బంది పడుతుంటే.. మంచి దంతవైద్యుడి వద్దకు వెళ్ళాలని సూచించారు. ఆయిల్ పుల్లింగ్ , ఇతర గృహ నివారణలు కొంతవరకు ఉపశమనం కలిగిస్తాయి. అంతేకానీ దంతాల సమస్యను పూర్తిగా నయం చేయవని చెప్పారు.

# బిడ్డ పుట్టాలంటే స్పెర్మ్ కౌంట్ ఎంత ఉండాలి? జంటలు తెలుసుకోవాల్సిన కీలక విషయాలు!



స్త్రీలు పిల్లలు పుట్టలేకపోతే వారిలో లోపం ఉందని చెబుతారని, వైద్యుడి వద్దకు వెళ్లాల్సి వస్తే చెకప్ కూడా మహిళలకు మాత్రమే జరుగుతుందని మీరు తరచుగా చూసి ఉంటారు. ఎందుకంటే చాలాసార్లు కుటుంబ సభ్యులు పురుషులను పరీక్షించడానికి ఇష్టపడరు. అటువంటి పరిస్థితిలో బిడ్డను.. తల్లిదండ్రులు కావాలనే కల ప్రతి జంటకు ప్రత్యేకమైనది. పెళ్లి తర్వాత ప్రతి జంటలో ఉండే కోరిక ఇది. కానీ కొన్నిసార్లు ఈ కలను నెరవేర్చుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. చాలా జంటలు నెలలు లేదా సంవత్సరాలు ప్రయత్నిస్తారు. కానీ విజయం సాధించలేరు. ఈ సమయంలో పురుషుల సంతానోత్పత్తికి సంబంధించిన ఒక ముఖ్యమైన అంశం వీర్యకణాల సంఖ్య.

### సంతానం పొందాలంటే వీర్యకణాల సంఖ్య ఎంత ఉండాలి?

అది తక్కువగా ఉంటే ఏమి చేయాలో తెలుసుకోవడం ముఖ్యం. స్త్రీలు పిల్లలు పుట్టలేకపోతే వారిలో లోపం ఉందని చెబుతారని, వైద్యుడి వద్దకు వెళ్లాల్సి వస్తే చెకప్ కూడా మహిళలకు మాత్రమే జరుగుతుందని మీరు తరచుగా చూసి ఉంటారు. ఎందుకంటే చాలాసార్లు కుటుంబ సభ్యులు పురుషులను పరీక్షించడానికి ఇష్టపడరు. అటువంటి పరిస్థితిలో బిడ్డను గర్భం ధరించడంలో స్పెర్మ్ కౌంట్ చాలా ముఖ్యమైన విషయం అని తెలుసుకోవడం ముఖ్యం. ప్రపంచ ఆరోగ్య సంస్థ డాక్టర్ సునీల్ జిందాల్ ప్రకారం.. ఒక ఆరోగ్యకరమైన పురుషుడికి మిల్లీలీటర్‌కు కనీసం 15 మిలియన్లు లేదా అంతకంటే ఎక్కువ స్పెర్మ్ కౌంట్ ఉండాలి. ఈ సంఖ్య 15 మిలియన్ల కంటే తక్కువగా ఉంటే, దానిని 'తక్కువ స్పెర్మ్ కౌంట్' అంటారు. ఇది గర్భం దాల్చడంలో అడ్డంకులు ఏర్పడవచ్చు.

### తక్కువ స్పెర్మ్ కౌంట్‌కు కారణాలు:

అనారోగ్యకరమైన జీవనశైలి ధూమపానం, మద్యం, అసమతుల్య ఆహారం.
ఒత్తిడి, నిద్ర లేకపోవడం
విపరీతమైన వేడి ల్యాప్‌టాప్‌ను ఒడిలో పెట్టుకోవడం, బిగుతుగా ఉండే దుస్తులు ధరించడం
హార్మోన్ల అసమతుల్యత
ఇన్ఫెక్షన్ లేదా గాయం

### స్పెర్మ్ కౌంట్ పెంచడానికి చిట్కాలు:


ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి ఆకుపచ్చ కూరగాయలు, పండ్లు, డ్రై ఫ్రూట్స్, ప్రోటీన్లు
క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి యోగా, నడక చేయండి
ఒత్తిడిని తగ్గించుకోండి ధ్యానం, విశ్రాంతి పద్ధతులను ప్రయత్నించండి
చెడు అలవాట్లను వదులుకోండి ధూమపానం, మద్యం మానేయండి
సప్లిమెంట్లు డాక్టర్ సలహా మేరకు జింక్, విటమిన్ సి, విటమిన్ ఇ మొదలైనవి తీసుకోండి

### మీరు ఎప్పుడు వైద్యుడిని సంప్రదించాలి?

ఒక సంవత్సరం క్రమం తప్పకుండా ప్రయత్నించిన తర్వాత కూడా గర్భం రాకపోతే ఇద్దరు భాగస్వాములు సంతానోత్పత్తి పరీక్ష చేయించుకోవాలి. పురుషులు వారి స్పెర్మ్ కౌంట్, స్పెర్మ్ కదలిక, నాణ్యతను తనిఖీ చేసుకోవడం చాలా ముఖ్యం. బిడ్డ పుట్టాలనే చేసే ప్రయత్నాలు ఎంత ముఖ్యమో శారీరక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం. సరైన స్పెర్మ్ కౌంట్, ఆరోగ్యకరమైన జీవనశైలి, వైద్యుడి సకాలంలో సలహాతో తల్లిదండ్రులు కావాలనే కలను సులభంగా నెరవేర్చుకోవచ్చు అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించాము. ఇలాంటి విషయాలలో ముందుగా వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం.)


# మైనారిటీ విద్యార్థులకు ట్రంప్ షాక్.. వారి డాటా కోసం ఆదేశం

**బ్లాక్, బ్రౌన్ స్టూడెంట్ల చేరికలను కట్టడి చేస్తున్నారని ట్రంప్‌పై విమర్శలు**



అమెరికన్ విశ్వవిద్యాలయాల్లో బ్లాక్, బ్రౌన్ వర్ణాల విద్యార్థుల ప్రవేశాలను పరిమితం చేసేందుకు డొనాల్డ్ ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ విశ్వ ప్రయత్నం చేస్తున్నది. విద్యార్థుల జాతి, లింగ, టెస్ట్ స్కోర్, గ్రేడింగ్ పాయింట్లు వంటి వివరాలను విద్యా శాఖకు సమర్పించాలని ట్రంప్ గురువారం ఆదేశాలు ఇచ్చారు. కళాశాలలు మైనారిటీ విద్యార్థులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయేమో గుర్తించడమే ఈ ఉత్తర్వుల లక్ష్యమని విమర్శలు వస్తున్నాయి. విద్యార్థుల జాతిని పరిగణనలోకి తీసుకుని కళాశాలల్లో ప్రవేశాలు కల్పించే విధానాన్ని సుప్రీంకోర్టు 2023లో కొట్టివేసింది. కానీ విద్యా సంస్థలు ఈ తీర్పును పట్టించుకోవడం లేదని, దానిని అమలు చేయాలని అమెరికన్ సంప్రదాయవాదులు చాలా కాలం నుంచి డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్లకు అనుగుణంగానే ట్రంప్ తాజా ఆదేశాలు ఉన్నాయి. ఇది విద్యా సంస్థల్లో వామపక్ష భావజాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యల్లో భాగమేనని కొందరు విమర్శిస్తున్నారు. విద్యార్థుల జాతిని పరిగణనలోకి తీసుకుని ప్రవేశాలు కల్పించే విద్యా సంస్థలపై ఈ ఆదేశాలు ప్రతికూల ప్రభావం చూపుతాయని నిపుణులు తెలిపారు.

# మొలకెత్తిన మెంతులను రోజూ తింటే ఎన్నో లాభాలు.. అనేక వ్యాధులకు చెక్ పెట్టవచ్చు..



మెంతులను మనం రోజూ పలు రకాల వంటల్లో వేస్తుంటాం. ఆయుర్వేద పరంగా మెంతులు మనకు అనేక లాభాలను అందిస్తాయి. మెంతుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. మెంతులను ఉపయోగించి పలు ఆయుర్వేద ఔషధాలను కూడా తయారు చేస్తుంటారు. అందులో భాగంగానే రోజూ మెంతులను నానబెట్టి తినాలని లేదా కనీసం మెంతుల నీళ్లను అయినా తాగాలని ఆయుర్వేద వైద్యులు చెబుతుంటారు. అయితే మెంతులు కొందరికి వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యలను కలిగిస్తాయి. కనుక అలాంటి వారు మెంతులను తినలేరు. మెంతుల నీళ్లను కూడా తాగలేరు. కానీ వారితోపాటు ఎవరైనా సరే మెంతులను మొలకెత్తించి తినవచ్చు. ఇవి రుచిగా ఉండడమే కాదు, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మెంతులను నీటిలో నానబెట్టి తరువాత వాటిని మొలకెత్తించి రోజూ ఒక కప్పు మోతాదులో తింటుండాలి. దీంతో అనేక లాభాలను పొందవచ్చు.

### డయాబెటిస్ ఉన్నవారికి..

మెంతులను మొలకెత్తించి తింటే వాటిల్లో ఉండే ఫైబర్, గలాక్టోమనన్, ఇతర సమ్మేళనాలు రక్తంలో గ్లూకోజ్ విడుదలయ్యే ప్రక్రియను నెమ్మదింపజేస్తాయి. దీంతో భోజనం చేసిన వెంటనే షుగర్ లెవల్స్ పెరగకుండా చూసుకోవచ్చు. డయాబెటిస్ ఉన్నవారికి మొలకెత్తిన మెంతులు ఎంతో మేలు చేస్తాయి. వీటిని రోజూ తింటుంటే ఇన్సులిన్‌ను శరీరం మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. మొలకెత్తిన మెంతుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇవి సులభంగా జీర్ణం అవుతాయి. వీటిల్లో ఉండే ఫైబర్ మలబద్దకాన్ని తగ్గిస్తుంది. కడుపు ఉబ్బరం, అజీర్తి నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. జీర్ణాశయంలో ఎంజైమ్‌లు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అందులో ఉండే పోషకాలను సైతం శరీరం సులభంగా శోషించుకుంటుంది. దీని వల్ల పోషకాహార లోపం తగ్గుతుంది.

### బరువు తగ్గేందుకు..

మొలకెత్తిన మెంతులను తినడం వల్ల క్యాలరీలు చాలా తక్కువగా, ఫైబర్ అధికంగా లభిస్తాయి. దీని వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువును తగ్గించుకోవాలనుకునే ప్రణాళికలో ఉన్నవారు రోజూ మొలకెత్తిన మెంతులను తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. ఈ మెంతుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అలాగే విటమిన్ సి కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

### గుండె ఆరోగ్యానికి..

మొలకెత్తిన మెంతులను తినడం వల్ల శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. గుండె పోటు ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు. అలాగే వీటిల్లో ఉండే పొటాషియం శరీరంలో రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. మెంతుల్లో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాచి. అందువల్ల వీటిని మొలకెత్తించి తింటే శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. ఇలా మొలకెత్తిన మెంతులను తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# నగర ప్రవేశం



నాకు హైదరాబాదులో ఇంటర్మీడియెట్ సీటు వచ్చిందన్నప్పటి నుండీ.. ఇంట్లో సందడి మొదలైంది. సందడి కన్నా.. దిగులు ఎక్కువ. ఓ రెండ్రోజులు సంతోషంగా ఉన్నా.. అమ్మా నాన్నల్ని, నానమ్మని, ఇల్లునూ, పరిసరాలనూ వదిలి వెళ్లాలనేటప్పటికి ఎక్కడలేని బెంగ పట్టుకుంది. నానమ్మ నాతో.. "ఇక్కడ దగ్గరగ హన్మకొండల్నన్న, జనగామలనన్న చదువుకోరాదా? నువ్వు పోతె ఇల్లంత చీకటి అయితది. మేము గుడ్డి దీపాలోలే ఎట్లుండాల్నే?" అన్నది. ఆ మాటల్లోని కవిత్వం నాకప్పుడు అర్థం కాలేదు కానీ, వేదన మాత్రం నా మనసును తాకింది. జనగామ అయితే ఆడపిల్లలకోసం ప్రత్యేకంగా కాలేజీ లేదు. మావాళ్లు అలా చేర్పించే ప్రసక్తే లేదు. ఇక హనుమకొండలో ఉన్న ఒకేఒక దగ్గరి బంధువు.. మా చిన్నాయన కూతురు లచ్చక్కే! ఆమె దగ్గర అప్పటికే అక్క ఉంది. మా ఇద్దరినీ విడిగా పెట్టేంత డబ్బూ, ధైర్యమూ, హంగూ.. మా అమ్మానాన్నలకు లేవు. అమ్మకు చదువంటే చాలా ఇష్టం. నన్ను వదిలి ఉండలేకపోయినా ఆ దిగులును పైకి కనిపించనీయలేదు. నేను వెళ్లనంటానేమో!.. అనుకుని ఆ ప్రసక్తే మా మధ్య రాకుండా చూసింది. పైగా మంచి కాలేజీ అని కూడా కావచ్చు. అప్పటికి వారం రోజులుగా సమయం దొరికినప్పుడల్లా అమ్మ నాకు సుద్దులు చెబుతూనే ఉంది. పెద్దవాళ్ల పట్ల మర్యాదగా ఉండాలనీ, వాళ్లు వస్తే లేచి నిలబడాలనీ, నమస్కారం చేయాలనీ, ఏ విషయంలోనూ ఎవరితోనూ వాదించవద్దనీ, వాళ్లు పెట్టేదాకా ఆకలి అవుతుందని అడగొద్దనీ, ఏది పెడితే అది తినాలనీ, ఎదుటి వాళ్ల వస్తువులు ముట్టుకోవద్దనీ, ఎంతో అవసరమైతే అడిగి వాళ్లిస్తేనే తీసుకోవాలనీ, గదుల్లోకి అడక్కుండా వెళ్లొద్దనీ, నేను వాళ్ల దగ్గర ఉండటం.. కేవలం వాళ్ల ఔదార్యమే తప్ప మన హక్కు కాదనీ, మరీ ముఖ్యంగా అడుగడుగునా చూడటానికి తను పక్కన ఉండదు గనుక.. నేను మర్యాదగా, విధేయతతో, సంస్కారంతో మెలగడం నా చేతుల్లోనే ఉంది గనుక.. ఎట్టి పరిస్థితుల్లోనూ తనకు మాట తెచ్చేలా ఉండొద్దనీ.. ఇలా చాలా చెప్పింది. ఇవన్నీ అక్కకు కూడా చెప్పిందా!? అని నాకు డౌట్ వచ్చింది. నాన్న రోజొకసారైనా.. "బుజ్జీ! నువ్వు కూడ పోతవా?" అనేవాడు. నాకు ఎంతో బాధ కలిగేది. కానీ, దాన్ని వ్యక్తపరచడం రాదు. "ఏం కాదులే నాన్నా! బాధపడకు" అని ఓదార్చడమూ రాదు. నా బట్టలూ, కావలసిన వస్తువులూ, కొన్ని పుస్తకాలూ సర్దుకున్నాను. మా ఇంట్లో మంచి బ్యాగులు కానీ, సూట్‌కేసులు కానీ లేవు.

మూడు సందుకలు, కొన్ని చేతి సంచులు తప్ప! మా అమ్మ ఎప్పుడో కొన్న బిస్తర్ (హోల్డాల్)లో పక్కబట్టలు, తొడుక్కునే బట్టలు సర్దుకున్నాను. నన్ను మొదటిసారి దింపడానికి నాన్నే వచ్చాడు. అమ్మ చేసిన పిండివంటలు ఓ పెద్ద సంచీలో సర్ది ఇచ్చింది. ఇల్లు వదిలి వస్తుంటే అమ్మ కళ్లనిండా నీళ్లు పొంగివచ్చాయి. నాకూ ఏడుపు ఆగలేదు. మొదటిసారిగా ఈ ఊర్లో ఎందుకున్నామా!? అనిపించింది. రైల్లో కూడా మాటిమాటికీ కళ్లు ఒత్తుకుంటూనే ఉన్నాను. నాన్న మౌనంగా ఉన్నాడు. నారాయణగూడలోని దీపక్ మహల్ సినిమా టాకీసు ఎదురు సందులో.. ఇంకా చెప్పాలంటే కేశవ మెమోరియల్ స్కూల్ ఎదురుగా ఉండే సందులో నాయనమ్మ, చిన్నాయనలు ఉండే ఇంటికి వెళ్లాం. నాన్న ఎవరింటికైనా వెళ్లడం చాలా అరుదు. అందులోనూ అమ్మను మేనమామ వాళ్లే పెంచారు గనుక.. ఒకరకంగా ఆమెకు అది పుట్టిల్లు గనుక.. వాళ్లు నాన్నను అల్లుడిగానే చూసేవారు. ఆరోజు ఉండి, మర్నాడు ఉదయాన్నే నాన్న వెళ్లిపోయాడు. వెళ్లేముందు నా చేతికి నూటాయాభై రూపాయలిచ్చి.. "జాగ్రత్త! ఫుజూల్ ఖర్చులు పెట్టకు. ఫీజు కట్టి, పుస్తకాలు కొనుక్కో! మిగతావి దాచుకో!" అని చెప్పాడు. నాన్న వెళ్లేటప్పుడు మళ్లీ ఏడుపొచ్చింది, కానీ ఆపుకొన్నాను. రెడ్డి కాలేజీ అంత గొప్పదని నాకు అందులో చేరేదాకా తెలియదు. ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ ఆలీ ఖాన్ వద్ద.. నిజాం ప్రభుత్వంలో కొత్వాలుగా పనిచేసిన మొదటి హిందూ వ్యక్తిగా, జంట నగరాల కోసం ఎన్నో మంచిపనులు చేసిన వాడిగా రాజా బహదూర్ వెంకట రామారెడ్డి ఆనాటి వారికి చిరపరిచితులు. కొత్వాలు అంటే పోలీస్ కమిషనర్ అట. ఆయన దూర ప్రాంతాల నుండి వచ్చే గ్రామీణ మగపిల్లల కోసం హైదరాబాదులో రెడ్డి హాస్టల్ ప్రారంభించి.. ఎందరో చదువుకునేలా చేశాడట. ఆ తరువాతి రోజుల్లో ఆయన పేరుమీద రెడ్డి సొసైటీ వారు నారాయణగూడ, బర్కత్‌పురా మధ్యలో ఆడపిల్లల కోసం రాజా బహదూర్ వెంకట రామారెడ్డి ఉమెన్స్ కాలేజీనీ, దానికి అనుబంధంగా ఒక హాస్టల్‌నూ స్థాపించారు. అదే మా కాలేజీ. మా కాలేజీకి అప్పట్లో చాలా పేరుండేది. ఆ కాంపౌండ్ బయట మగపిల్లలు కాసేపు నిలబడ్డానికే భయపడేవారని అనేవారు. అందులో చదివే ఆడపిల్లలు ఫైర్ బ్రాండ్స్‌గా ఉంటారని అనుకునేవారు. అప్పట్లో ఆడపిల్లల కోసం ప్రత్యేకంగా మా కాలేజీతోపాటు రాంకోఠిలో ఎగ్జిబిషన్ సొసైటీ వారు నడిపే వనితా మహా విద్యాలయ, సుల్తాన్ బజార్ ఎదురుగా కోఠీ ఉమెన్స్ డిగ్రీ కాలేజీ, సికింద్రాబాద్‌లో కస్తూరిబా కాలేజీ ఉండేవి. మాడపాటి హనుమంతరావు స్కూలు అమ్మాయిలు.. ఎక్కువగా మా కాలేజీలోనే చేరేవారు. అలా.. హైదరాబాద్‌లో నా ఇంటర్ చదువు మొదలైంది.

# ఎరువులపై కేంద్రం విధానం మారాలి



దేశవ్యాప్తంగా అన్ని రకాల ఎరువులను కలిపి సుమారు 6 కోట్ల 20 లక్షల మెట్రిక్ టన్నులు వినియోగిస్తున్నారు. ఇందులో తెలంగాణ వినియోగం సుమారు 44 లక్షల మెట్రిక్ టన్నులు, అంటే జాతీయ స్థాయిలో 7 శాతానికి సమానం. అలాగే మొత్తం దేశంలో రెండు సీజన్లు కలిపి ఒక సంవత్సరంలో సాగవుతున్న విస్తీర్ణం 54 కోట్ల 84 లక్షల ఎకరాలు, అందులో తెలంగాణ వాటా 4 శాతం మాత్రమే. అంటే, 4 శాతం సాగు విస్తీర్ణంతో ఉన్న తెలంగాణ, దేశ ఎరువుల వినియోగంలో 7 శాతం వాటా కలిగి ఉండటం వల్ల, రాష్ట్రంలోని సగటు ఎరువుల వినియోగం దేశ సగటుతో పోలిస్తే దాదాపు 80 శాతం అధికంగా ఉందని అర్థమవుతున్నది. అంతేకాక, వినియోగంలో వివిధ రకాల ఎరువుల మధ్య సమతుల్యత లోపించడమే కాకుండా, వాటి మధ్య వ్యత్యాసం కూడా స్పష్టంగా కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా వినియోగిస్తున్న ఎరువుల్లో 60 శాతం వరకు యూరియానే ఉంది. తెలంగాణ యూరియా వాటా సుమారు 43 శాతం. అయితే తెలంగాణలో గత 7, 8 సంవత్సరాల నుంచి ప్రతి ఏడాది యూరియా వినియోగం సుమారు ఒక లక్ష మెట్రిక్ టన్నులు పెరుగుతూ వస్తోంది. దీనికి ప్రధాన కారణాలు భూగర్భజలాల పరిమాణం పెరగడం, సాధారణ వర్షపాతం నమోదవడం వల్ల రెండవ పంట సాగు విస్తీర్ణం గణనీయంగా పెరగడమే. ఇటీవల యూరియా కొరతపై రైతుల్లో ఆందోళనకు అసలు కారణం యూరియా వినియోగం అనూహ్యంగా పెరగడం కాదు. సాధారణంగా, ప్రతి పంట సీజన్ ప్రారంభ దశలో యూరియా చాలా తక్కువ మోతాదులో వేయాలి. అయినా, చాలా సందర్భాల్లో రైతులు ముందస్తుగా ఎక్కువ మొత్తంలో యూరియాను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. అంతేకాకుండా, యూరియాకు ఉన్న నికర ధర ఇతర ఎరువులతో పోలిస్తే చాలా తక్కువగా ఉండటంతో, అవసరం ఉన్నా లేకపోయినా ఎక్కువగా వాడుతున్నారు. వాస్తవానికి, పంట సీజన్ తొలి మాసంలో ఎక్కువగా వాడాల్సిన ఎరువులు డీఏపీ, కాంప్లెక్స్, పొటాష్ వంటి పోషక ఎరువులే. కానీ, ఈ ఎరువుల ధరలు యూరియాతో పోలిస్తే దాదాపు 6 నుంచి 7 రెట్లు ఎక్కువగా ఉండటంతో, రైతులు యూరియాపై ఆసక్తి చూపుతున్నారు. ఈ ధరల వ్యత్యాసం వల్ల అవసరానికి మించి యూరియా వినియోగం పెరుగుతున్నది. ప్రస్తుతం 45 కిలోల యూరియా బస్తా ధర రూ.266 కాగా, ఇదే పరిమాణంలో డీఏపీ లేదా కాంప్లెక్స్ ఎరువులకు రూ.1500 నుంచి రూ.1800 వరకు ధర ఉంది. ఈ ధరల వ్యత్యాసానికి మూల కారణం కేంద్ర ప్రభుత్వపు లోపభూయిష్ట ఎరువుల ధరల విధానమే. దీనివల్ల యూరియా వినియోగం రోజురోజుకీ పెరుగుతున్నది. అదే సమయంలో, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల వినియోగం ఆ స్థాయిలో పెరగకపోవడంతో, ఎరువుల వినియోగంలో అసమతుల్యత పెరుగుతోంది. ప్రస్తుత ఎరువుల సబ్సిడీ విధానం ప్రకారం, యూరియాపై దాదాపు 90శాతం సబ్సిడీ ఇస్తున్నారు. అదే సమయంలో డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులపై 60శాతం నుంచి 65శాతం సబ్సిడీ మాత్రమే ఉంది. ఉదాహరణకు, 45 కిలోల యూరియా బస్తాకు వాస్తవ వ్యయం రూ.2800 ఉన్నా, రైతు ప్రస్తుతం చెల్లిస్తున్న ధర కేవలం రూ.266 మాత్రమేబీ మిగతా మొత్తం కేంద్ర ప్రభుత్వ సబ్సిడీయే. ఇదే యూరియాపై 1970లో కేవలం 10శాతం సబ్సిడీ ఉండేది. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. ఉదాహరణకు, ప్రస్తుతం ఒక కిలో నత్రజనిపై కేంద్ర ప్రభుత్వం రూ.43 సబ్సిడీ ఇస్తోంది. అదే సమయంలో, ఒక కిలో పొటాష్‌పై కేవలం రూ.2.40, ఒక కిలో సల్ఫర్‌పై రూ.2.60 మేరకే సబ్సిడీ ఉంది. ఈ విధమైన ధరల అసమతుల్యత, సబ్సిడీలో వ్యత్యాసం వల్ల, యూరియాపై రైతులు ఆధారపడుతున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం సహజ వ్యవసాయం, జీవన ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక మిషన్ ఏర్పాటు చేసింది. అయితే, ఈ ప్రయత్నంలో జీవన ఎరువుల వినియోగంపై సబ్సిడీ లేనందున, రైతులు ఆశించిన స్థాయిలో ఈ ఎరువుల వాడకం వైపు మళ్లడం లేదు. ఉదాహరణకు, ఒక 45 కిలోల యూరియా బస్తాలో ఉన్న నత్రజనిని జీవన ఎరువుల ద్వారా అందించాలంటే సుమారు 20 క్వింటాళ్లు వేయాలి. దీనివల్ల ఎక్కువ మంది రైతులు జీవన ఎరువుల వాడకం వైపు మొగ్గు చూపడంలేదు. ఇదే సమయంలో, సహజ వ్యవసాయంలో జీవన ఎరువుల వినియోగం తప్పనిసరి కావడం వల్ల, కేంద్ర ప్రభుత్వం సమర్థమైన ధరల విధానాన్ని రూపొందించకపోతే సహజ వ్యవసాయ లక్ష్యాలు సాధ్యం కావు. ఇటీవలి కాలంలో కొన్ని ఎరువు సంస్థలు నానో ఫర్టిలైజర్లను వినియోగంలోకి తెచ్చాయి. ఉదాహరణకు, అర లీటర్ నానో యూరియా ధర సుమారు రూ.225. ఇది 45 కిలోల యూరియా బస్తా ద్వారా వచ్చే నత్రజనిని పంటలకు సమానంగా అందించగలదని సంస్థలు చెబుతున్నాయి. అదే విధంగా, నానో డీఏపీ ధర అర లీటర్‌కు రూ.600గా ఉంది. ఇది 50 కిలోల డీఏపీ బస్తా ద్వారా వచ్చే పోషకాలను పంటలకు అందిస్తుందని అభిప్రాయం ఉంది. అయితే ఈ నానో ఎరువుల నాణ్యత, పనితీరుపై ఇంకా క్షేత్ర స్థాయిలో శాస్త్రీయ అధ్యయనాలు పూర్తి కాలేదు. దీని వల్ల రైతులలో నానో ఎరువుల సామర్థ్యంపై పూర్తిస్థాయిలో నమ్మకం ఏర్పడలేదు. పైగా, వీటిపై సబ్సిడీ లేదు. దాంతో వీటి వినియోగం ఆశించిన స్థాయిలో విస్తరించడం లేదు. యూరియాపై చెలరేగుతున్న గందరగోళంపై వెంటనే కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి ఎరువుల విధానాన్ని సమీక్షించాలి.

# సైకిల్ సవారీకి సిద్ధమా?



ఆరోగ్యం కోసం.. ఆనందం కోసం ఇప్పుడు చాలామంది సైకిల్ యాత్రలు చేస్తున్నారు. అబ్బాయిలే కాదు.. అమ్మాయిలూ రెండు చక్రాలపై సవారీకి ఆసక్తి చూపుతున్నారు. అందులోనూ ఒంటరిగా ప్రయాణించడానికీ ముందుకొస్తున్నారు. ఇలాంటి యాత్రలతో ప్రకృతిని ఆస్వాదించడంతోపాటు సరికొత్త అనుభవాలను మూట గట్టుకుంటున్నారు. అయితే.. సైక్లింగ్ యాత్రలో అనేక సవాళ్లు ఎదురవుతాయని నిపుణులు అంటున్నారు. అందుకే.. సోలో సైక్లింగ్ చేపట్టేముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. సోలో సైక్లింగ్‌కు వెళ్లేముందు.. సైకిల్ కండిషన్‌ను ఒకటికి రెండుసార్లు చూసుకోండి. అవసరమైతే టైర్లు, బ్రేకులు సహా ఇతర విడిభాగాలను మార్చుకోండి. హెల్మెట్లు, గ్లవ్స్‌తోపాటు ప్రథమ చికిత్స కిట్‌ను వెంట ఉంచుకోండి. రాత్రిపూట ప్రయాణించాల్సిన అవసరం ఏర్పడవచ్చు. కాబట్టి, సైకిల్ ముందు, వెనుక లైట్లతోపాటు రిఫ్లెక్టర్లనూ అమర్చుకోండి. సైకిల్ యాత్ర చేయాలంటే ఆరోగ్యంతోపాటు ఫిట్‌నెస్ కూడా ముఖ్యమే. కాబట్టి, మీరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారని నిర్ధారించుకోండి. లేకుంటే.. తగినంత విశ్రాంతి తీసుకోండి. పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్ సాధించినప్పుడే.. ప్రయాణానికి సిద్ధమవ్వండి. దారిలో బలవర్ధకమైన ఆహారం తీసుకోండి. హైడ్రేటెడ్‌గా ఉండేందుకు తగినన్ని నీళ్లు తాగుతూ ఉండండి. ఎక్కడికి వెళ్లాలి? ఏ మార్గం గుండా వెళ్లాలి? ఎక్కడ బస చేయాలి? అనే విషయాలను ముందుగానే నిర్ణయించుకోండి. ఇక మీరు ప్రయాణించే మార్గం గురించి సంపూర్ణ అవగాహన ఉండాలి. రోడ్ల స్థితిగతులు, ట్రాఫిక్, వసతి సౌకర్యాలు ఇతర అంశాల గురించి క్షుణ్నంగా తెలుసుకోండి. వాతావరణ పరిస్థితుల గురించి తెలుసుకోవడానికి తాజా వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించే యాప్స్‌ను మీ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోండి. భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వండి. టూర్‌కు సంబంధించిన అన్ని విషయాలను కుటుంబసభ్యులతో పంచుకోండి. ఎక్కడినుంచి ఎక్కడికి ప్రయాణిస్తున్నారు? ఎక్కడెక్కడ విశ్రాంతి తీసుకుంటారు? లాంటి సమాచారాలను ముందే తెలియజేయండి. అవసరమైన వస్తువులను మాత్రమే ప్యాక్ చేయండి. ఏమైనా మర్చిపోతే.. దారిలో కొనుగోలు చేయవచ్చు. కాబట్టి.. ప్రతిదీ తీసుకెళ్లాల్సిన అవసరం లేదు. ఫోన్ కోసం పోర్టబుల్ చార్జర్, పోర్టబుల్ వైఫై హాట్‌స్పాట్, లోకల్ మ్యాప్స్, జీపీఎస్ పరికరాలు వెంట ఉంచుకోండి. రాత్రిపూట సైక్లింగ్ చేయాల్సి వస్తే.. అందుకు తగిన దుస్తులను ధరించండి. ఇక సైకిల్‌కు సంబంధించిన ప్రాథమిక మరమ్మతులను నేర్చుకోండి. చిన్నచిన్న సమస్యలు ఎదురైతే.. మీరే రిపేర్ చేసుకునేలా ఉండాలి. దీనివల్ల సమయం ఆదా కావడంతోపాటు ఒత్తిడి ఉండదు. అందుకోసం వివిధ అవసరాలకు ఉపయోగపడే మల్టీ టూల్‌ను వెంట ఉంచుకోండి.

## ఈ దుంపను చాలా మంది తేలిగ్గా తీసుకుంటారు.. కానీ దీంతో కలిగే లాభాలు ఏమిటో తెలుసా..?



ప్రకృతిలో మనకు అనేక రకాల దుంపలు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో దుంప ఒక్కో ప్రత్యేకతను కలిగి ఉంటుంది. వాటిల్లో కంద కూడా ఒకటి. దీన్నే పులగంద అని కూడా అంటారు. ఆంగ్లంలో ఎలిఫెంట్ ఫుట్ లేదా ఎలిఫెంట్ యామ్ అని పిలుస్తారు. దీంతో అనేక రకాల వంటకాలను చేస్తుంటారు. కంద పులుసు, వేపుడు, టమాటా కూర వంటివి చేసి తింటారు. ఈ దుంప వాస్తవానికి ఎంతో రుచిగా ఉంటుంది. అయితే దీన్ని వండే ముందు బాగా కడగాల్సి ఉంటుంది. మీద ఉండే పొట్టు తీసి బాగా కడిగి అప్పుడే వండాలి. కందను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఇందులో ఉంటాయి. ఈ దుంపల్లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అనేక రకాల పోషకాలు లభిస్తాయి.

**జీర్ణ వ్యవస్థకు..**

100 గ్రాముల ఉడకబెట్టిన కందలో చాలా తక్కువ మొత్తంలో క్యాలరీలు ఉంటాయి. అలాగే సంక్లిష్టమైన పిండి పదార్థాలు, ఫైబర్, ప్రోటీన్లు, విటమిన్లు బి6, సి, బి9, బి1, బి2, బి3లతోపాటు పొటాషియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్, ఐరన్, జింక్, కాపర్, మాంగనీస్, ఫ్లేవనాయిడ్స్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఈ దుంపల్లో సమృద్ధిగా ఉంటాయి. కందను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకం తగ్గేలా చేస్తుంది. కంద ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తుంది. అంటే దీన్ని తింటే మన జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుందన్నమాట. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. కందను తింటే అజీర్తి ఉండదు. గ్యాస్ తగ్గిపోతుంది. పైల్స్ ఉన్నవారికి కంద ఎంతగానో మేలు చేస్తుంది. జీర్ణాశయం, పేగుల్లో ఉండే అల్సర్లు కూడా నయమవుతాయి.

**షుగర్, కొలెస్ట్రాల్‌కు చెక్..**

కంద గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. పేరుకు దుంప అయినప్పటికీ దీన్ని తింటే రక్తంలో షుగర్ స్థాయిలు పెరగవు. పైగా కందలో అల్లన్‌టోయిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకునేలా చేస్తుంది. దీంతో షుగర్ స్థాయిలు తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి కంద ఎంతగానో మేలు చేస్తుంది. కందలో అధికంగా ఉండే ఫైబర్ మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. కందలో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. శరీరంలో సోడియం స్థాయిలను నిర్వహిస్తాయి. దీంతో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గడంతోపాటు రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ, గుండె జబ్బులు ఉన్నవారికి కంద ఎంతగానో మేలు చేస్తుంది.

**బరువు తగ్గేందుకు..**

పేరుకు దుంప అయినప్పటికీ కందను తింటే చాలా తక్కువగా క్యాలరీలు లభిస్తాయి. పైగా ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల కందను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. కందను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఎంతగానో మేలు జరుగుతుంది. దీంతో బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. కందలో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. వీటి వల్ల శరీరంలో ఉండే వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. కందను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే నొప్పుల నుంచి బయట పడవచ్చు. కందలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, బీటా కెరోటిన్, ఫినోలిక్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఇలా కందతో మనం అనేక లాభాలను పొందవచ్చు.

# మొక్కతో లుక్!



అపార్ట్‌మెంట్ జీవనశైలి పెరిగాక మొక్కలు కూడా ఇంట్లోకే వచ్చేశాయి. దాంతో ఇంటివారు వాటిని సాధ్యమైనంత అందంగా కనిపించేలా అమర్చుకుంటున్నారు. చక్కని కుండీలను జతచేసి పూల మొక్కలు, క్రోటన్లలాంటివి పెంచుతున్నారు. అయితే పెట్టిన గదికి ఓ ప్రత్యేక ఆకర్షణగా ఇవి కనిపించాలంటే పరిమాణంలో కాస్త పెద్దగా ఉండే రకాలు ఎంచుకోవాలని చెబుతున్నారు గృహాలంకరణ నిపుణులు. అందుకోసం ఏయే మొక్కలు బాగుంటాయో కూడా సూచిస్తున్నారు.

**కార్న్ ప్లాంట్**

ఇంట్లో ఏ గదిలో పెట్టినా ముచ్చటగా కనిపించే వాటిలో కార్న్‌ప్లాంట్ కూడా ఒకటి. గణుపుల కాండంతో ఉండే వీటి ఆకులు పల్చగా పొడవుగా రేకల్లా పెరుగుతూ ఉంటాయి. ఎత్తు పెరుగుతున్న కొద్దీ ఆయా గణుపుల నుంచీ ఆకులు వస్తుంటాయి. సోఫా పక్కన లేదా గదిలో మంచం దగ్గర%ొ% ఇలా ఎక్కడ ఉంచినా ఆ చోటుకి మంచి లుక్‌ని తెస్తుందీ మొక్క.

**ఫిడెల్ లీఫ్ ఫిగ్**

పొడవాటి కాండంతో దానిపైన మరింత పొడవైన కొమ్మలతో, వెడల్పాటి ఆకులతో పెరిగే చెట్టు ఫిడెల్ లీఫ్ ఫిగ్. దీనికి ఎండ ఎక్కువగా కావాలి. నీళ్లు కూడా సమయానికి పోయాలి. అయితే దీని నిర్మాణం, ఆకుల ఆకృతిల వల్ల గదిలో ఏ మూల పెట్టినా అక్కడ ఐకాన్‌లా కనిపిస్తుంటుంది.


**రబ్బర్ మొక్క**

మందపాటి మెరిసే ఆకులతో ఉండే రబ్బర్ మొక్క కూడా ఇంటి అలంకరణకు చక్కగా ఉపయోపడుతుంది. ఎత్తుగా వెడల్పాటి ఆకులతో పెరిగే ఇది, గదికి బోల్డ్ స్టేట్‌మెంట్‌లా కనిపిస్తుంది. అంతేకాదు, గాలిని శుద్ధి చేసేందుకూ పనిచేస్తుంది.

**అరేకా పామ్**

సన్నటి పొడవాటి కొబ్బరి, ఈత చెట్ల తరహా ఆకుల నిర్మాణంతో ఉంటుంది అరేకా పామ్. దీన్ని పక్కల నుంచి కత్తిరిస్తూ ఉంటే ఎత్తుగా పెరుగుతూ అందమైన కొమ్మలను ఏర్పర్చుకుని గదికి ఆకర్షణగా మారుతుంది. పెద్దగా ఎండ తగలకపోయినా చక్కగా బతికేస్తుంది.


# గజగజ వణుకుతున్న 'దమ్మున్న' లాబీ!



'సమైక్య రాష్ట్రంలోనే మనం బాగున్నం' అన్నరు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి. అనడమే కాదు, సమైక్య 'దినాల' కోసం తీవ్రంగా శ్రమిస్తున్నరు. ఆయనకు మోదీ, చంద్రబాబు, రాధాకృష్ణల సంపూర్ణ సహకారం ఉన్నది. రాహుల్ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. తనకు మూటలు అందినప్పుడు ఆనందంగా, సరిపోనప్పుడు అలుకగా ఉంటున్నరు. మరిన్ని సంచుల కోసం రేవంత్ మీద ఒత్తిడి పెట్టడాన్ని 'రేవంత్-రాహుల్ మధ్య గ్యాప్'గా చూడకూడదు! సత్యభామ పారిజాత వృక్షం కోసం అలుగుతదే తప్ప కృష్ణుడిపై పగ కాదు కదా! మోదీ, రాహుల్, చంద్రబాబు రాజకీయ నాయకులు. రాజకీయ పార్టీల ప్రతినిధులు. వారు రాజకీయం చేయడం సహజం. రాధాకృష్ణకు ఏం రోగం? 'అక్షరంపై ఆంక్షలా?' అనడానికి ఆయనకున్న విశ్వసనీయత ఏమిటి? పసిబిడ్డ తెలంగాణను, తెలంగాణ శాసనసభ్యులను ఎంత అవమానకరంగా చిత్రించిన్రో మనం మరువగలమా? తెలంగాణ సమాజం ఆగ్రహిస్తే ఏడాదిన్నరకు పైగా బ్యాన్ అయిన విషయం ఆర్కే మరువగలడా? అసలు తెలంగాణ పుట్టుకే ఇష్టం లేదు కదా రాధాకృష్ణకు! డిసెంబర్ 9 ప్రకటన వెనక్కి వెళ్లిపోయినప్పుడు ఆయన సెలబ్రేట్ చేసుకున్నరు. తెలంగాణ బిల్లు పాస్ అయిన రోజు ఆయన ముఖం కందగడ్డలా ఉన్నదని ఆ ప్రతిక ఎడిటోరియల్ సిబ్బందే చెప్పిన్రు ఈ వ్యాస రచయితకు. ఇప్పుడేమో తన నిబద్ధతను శ్రీకృష్ణ కమిటీ మెచ్చుకుందని అబద్ధాలు రాస్తడు! 'తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేసి రాజకీయ లబ్ధి కూడా పొందాలనుకుంటే కాంగ్రెస్ నాయకులను ముందు పెట్టి, పోరాటం చేయాల్సిందిగా సూచించాల్సింది. ప్రత్యేక రాష్ట్రం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతోందని ప్రజల్లో నమ్మకం ఏర్పడ్డాక తెలంగాణ ఇచ్చి ఉంటే మీరు తెలివిగా ఆలోచించారని నమ్మేవాళ్లం' ఇది జైరాం రమేశ్‌తో తాను మాట్లాడిన విషయం అంటూ నిర్లజ్జగా రాసుకున్నడు రాధాకృష్ణ. నవీన ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు మొదటి టర్మ్‌లో ఆయనకు అనధికార సలహాదారు రాధాకృష్ణ. 'ఎన్టీఆర్ పేరు తీసేయండి', 'ఆ నా కొడుకులకు జీతాలు పెంచకండి' అంటూ దర్పం ఒలకబోస్తూ సలహాలు ఇవ్వడం చూడలేదా మనం? మీడియాకు రాజకీయ పార్టీలతో ఏమి పని? పత్రికా స్వేచ్ఛ అంటే ఏ పార్టీలను ఎట్లా తొక్కాలో సలహాలు ఇవ్వడమా? అమిత్ షా ప్రైవేట్‌గా వచ్చి ఎందుకు కలుస్తడు మిమ్మల్ని? మీరు ఎందుకు రాహుల్ గాంధీని కలుస్తరు? వైరి శిబిరాలు అని చెప్పుకొనే రెండు జాతీయ పార్టీలతో ఏకకాలంలో అంటకాగడం రాజకీయ వ్యభిచారం కదా! మీ అందరి లక్ష్యం తెలంగాణ వినాశనమే, సమైక్య పాలన పునఃస్థాపనయే కదా! కాబట్టే, మీ అందరి కొత్త బంటు అయిన రేవంత్ రెడ్డిని అన్ని పార్టీలు, మీడియా సంస్థలు ఏకమై జాకీలు పెట్టి లేపడానికి ప్రయత్నిస్తున్నయి. అయినా లాభం లేకపోగా, రోజురోజుకూ పాతాళంలోకి కూరుకుపోతున్నది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. అభివృద్ధి- సంక్షేమం అటకెక్కి, మోసపోయిన గ్రహింపు వచ్చిన జనం నిరసనలు నిత్యకృత్యమైనయి. గ్రామసభలు పోలీసు పహారా లేకుండా సాగడం లేదు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో సొంత పార్టీ కార్యకర్తనే ఆత్మహత్యకు పురిగొల్పే 'ప్రజా పాలన' నడుస్తున్నది. మాజీ నక్సలైట్, మంత్రి సీతక్కకు మావోయిస్టు పార్టీ నుంచే హెచ్చరిక లేఖ అందిందంటే ఈ ప్రభుత్వ సర్వభ్రష్టత అర్థమవుతుంది. ఆంధ్రజ్యోతి కూడా దాచాలన్నా దాగనంత గతకాలపు వెలుగుబీ ఇప్పటి చీకటి ప్రజల అనుభవంలోకి వచ్చింది. కాబట్టే, జనం తెలంగాణ భవన్‌కు క్యూ కడుతున్నరు. రేవంత్ రెడ్డి 'జై తెలంగాణ' అనకపోవడానికి తాత్విక భూమిక ఉన్నది. 'తెలంగాణ' అంటే 'కేసీఆర్' గుర్తొస్తరు. అంత అవిభాజ్యం ఆ రెండు పదాలు. కేసీఆర్ ఆనవాలు లేకుండా చేయాలన్న సంకల్పంతో ఉన్న రేవంత్ రెడ్డి తెలంగాణను కనుమరుగు చేస్తే కేసీఆర్ కనుమరుగు అవుతరు అనుకుంటున్నరు. కాబట్టే, సమైక్య పాలన మంచిగుంది అన్నరుబీ తెలంగాణ లోగో, తెలంగాణ తల్లి రూపం మార్చేసిన్రుబీ అందెశ్రీ గేయాన్ని ఆలపించ వీలులేనంతగా సినీ సంగీత మసిలో ముంచి తేల్చిన్రుబీ అడవితల్లి గురించి పాటలల్లిన గద్దర్ పేరిట అవార్డును గంధపు చెక్కలు స్మగ్లింగ్ చేసే పాత్రకు ఇచ్చిన్రుబీ 'ఒకే అంటే ఓయోకు రమ్మన్నాడే' పాటకు గద్దర్ పురస్కారం ఇచ్చిన్రు. ఇట్లా, ఒక్కొక్కరిని వెతికి వెతికి, వేటాడి వేటాడి ఆనవాలు తుడిచేస్తున్నరు.

తెలంగాణను బొంద పెట్టాలని ఎంతెంత ప్రయత్నాలు చేస్తున్నరో అంతకు రెట్టింపు ఎగిసి పడుతున్నది ప్రజా చైతన్యం. ఆ మేరకు బీఆర్ఎస్ ప్రభ పెరుగుతున్నది. ఇది అవశ్యం! ఎందుకంటే, తెలంగాణ అంటే బీఆర్ఎస్ పార్టీయే. మరో మాట లేదు. ఇదంతా తెలుసు రాధాకృష్ణకు. రెండేండ్ల రేవంత్ పాలన పెట్టిన గోస ఫలితంగా 'తెలంగాణ బీఆర్ఎస్ జాగీరు'గా మరల మారుతున్నది. బీఆర్ఎస్ పార్టీ బాధ్యతగల్ల 'జాగీర్దారు'గా తన ప్రజలకు రక్షగా నిలబడింది. ఆ కడుపు మంటే మొన్నటి చెత్త పలుకు! అధికారంలోకి వచ్చినకాడి నుంచి కాడి కిందపడేసి, పాలన అటకెక్కించి, కేసీఆర్ కుటుంబాన్ని, బీఆర్ఎస్ పార్టీని నిందలపాలు చేయడమే పనిగా పెట్టుకున్నరు దుష్ట చతుష్టయం. 'వారికి సమయం ఇద్దాం' అంటూ బీఆర్ఎస్ వంద రోజులు ఆగింది గానీ, వారు మాత్రం తెల్లారి నుంచే చీకటి పనులు మొదలు పెట్టిన్రు. కాళేశ్వరంపై ఎంత నిందలు వేసినా, అది అద్భుతం అన్నది సుప్రీం కోర్టు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల్లో వాస్తవం లేదు అన్నది 'హిందూ' పత్రిక. అయినా ఆగని విషమూక ఒక మహిళా జర్నలిస్టు బలవన్మరణాన్ని కూడా బురద జల్లుడుకు వాడుకున్నది. నికార్సయిన తెలంగాణ స్వరస్వేచ్ఛను మరణానంతరం వ్యక్తిత్వ హననం చేసిన్రు. సోషల్ మీడియా, యాంటీ సోషల్ మీడియా అన్నీ కలిసి ఈ దారుణాలు సాగించిన్రు. 'పొరపాటున పెట్టిన థంబ్ నెయిల్'గా వర్ణించిన ఆర్కే ఎంతటి కుసంస్కారి అన్నది తేటతెల్లమైంది. ప్రశ్నించే గాంభీర్య పోజు పెట్టిన పిరికి మేకపోతు జడిసింది. తన కార్యాలయాల ముందు బందోబస్తు పెట్టుకుంది. తెలంగాణ శత్రువులు అంతా ఒకటయిన్రు. మహాన్యూస్‌కు, ఆంధ్రజ్యోతికి క్యూ కట్టిన్రు. కేంద్రమంత్రి బండి సంజయ్ అన్ని విలువలు ఒదిలేసిన్రు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సొంత మట్టి బిడ్డలపై దాడులు చేస్తా అంటున్నడు. మీడియాకు గాని, రాజకీయ నాయకులకు గాని ఇంతటి బలుపు కలుగడానికి కారణం ఏమిటి? నియంత్రించే వ్యవస్థలు నిదురపోతున్నయా? ఎవరి శృంఖలాలను ఛేదించుకుని స్వతంత్ర్యం పొందినమో, వారికే ఈ గడ్డను తిరిగి అప్పజెప్పడాన్ని ఎట్టి పరిస్థితిలోనూ అనుమతించబోము. అందుకు ప్రయత్నాలు చేసే ఎవరినైనా ఉపేక్షించబోము. ఆంధ్రా మూక చేస్తున్న దాడి కేసీఆర్‌పైనే అన్నట్టు చూడకండి. అది తెలంగాణపై దాడి. మన అస్తిత్వంపై యుద్ధం. మన సర్వ నాశనమే వారి పంతం. అందరూ ఒక్కటిగా నిలబడి తాకట్టులోని తెలంగాణను విముక్తం చేయాలి. 'తెలంగాణ బీఆర్ఎస్ జాగీరా అన్నోడు రేపు హైదరాబాద్ తెలంగాణ జాగీరా అంటడు' అన్న నెటిజన్ శ్రీశైలం యాదవ్ ఆందోళన మనందరికీ వార్నింగ్ బెల్! చివరగా రాధాకృష్ణకు, ఇంకా అతనిలాంటి నీచులకు ఒక హెచ్చరిక! మొన్న బనకచర్ల గాని, ఇప్పుడు మత్స్య బోర్డు తరలింపు గాని బీఆర్ఎస్ ఉన్నంతవరకు సాగవు. నీళ్లు బాబుకు, నిధులు రాహుల్‌కు, నియామకాలు ఆంధ్రా లాబీకి నడువవు. తెలంగాణ 'జాగీర్'దార్ పార్టీ కాపాడుకుంటది తెలంగాణను. ఇక్కడి బిడ్డల పట్ల గుండె నిండా తడి ఉన్నది మాకు. దొంగల నుంచి, దోపిడీదారు ల నుంచి రక్ష మేమే. తెలంగాణ మా జాగీర్! మీ భయం కూడా అదే!! అంటరు బ్రెజిల్ రచయిత పాలో కోయిలో. అందర్నీ ప్రేమిస్తది తెలంగాణ. అట్లని అస్తిత్వంపై దాడి జరిగితే ఊకోదు. కత్తి ఎత్తుతది. తెలుసుకొని మసులుకొండి! పదకొండు అక్షౌహిణుల సైన్యం ఉన్నా, తాము గెలవలేమని ఎరుక ధృతరాష్ట్రునికి. అవతల ఏడు అక్షౌహిణులే ఉన్నా, కృష్ణుడు ఉన్నడు, ధర్మం ఉన్నదనీ ఎరుకే. అధర్మానికి భయమెక్కువ. వణుకూ ఎక్కువ. మిడతల దండు లాంటి ఆంధ్రా లాబీ అండదండగా ఉన్నా ఆర్కేకు వణుకు మొదలైంది. దీనికి ఒక లాజికల్ ఎండ్ చూపించాల్సింది మనమే! జై తెలంగాణ!!

# పుచ్చగింజలలోని పప్పును రోజూ తినండి.. ఎన్నో అద్భుతమైన లాభాలు కలుగుతాయి..!



పుచ్చకాయలను తిన్న వెంటనే ఎవరైనా ఏం చేస్తారు..? ఆ కాయల్లో ఉండే విత్తనాలను పడేస్తారు. అయితే పుచ్చకాయల్లో ఉండే విత్తనాలు కూడా మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. పుచ్చకాయ విత్తనాల్లో పప్పు ఉంటుంది. ఈ పప్పును తింటే అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పుచ్చ గింజల పప్పులో మన శరీరానికి కావల్సిన అనేక ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఈ పప్పును తినడం వల్ల పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. పుచ్చ గింజల పప్పును ఒక గుప్పెడు మోతాదులో తింటే సుమారుగా 150 క్యాలరీల మేర శక్తి లభిస్తుంది. ఆరోగ్యకరమైన కొవ్వులు 14 గ్రాములు, పిండి పదార్థాలు 5 గ్రాములు, ఫైబర్ 3 గ్రాములు, బి విటమిన్లు నియాసిన్, ఫోలేట్, థయామిన్, బి6, విటమిన్ ఇ, మెగ్నిషియం, ఐరన్, జింక్, ఫాస్ఫరస్, మాంగనీస్, కాపర్, పొటాషియం అధికంగా లభిస్తాయి.

**ప్రోటీన్లు అధికం..**

పుచ్చ గింజల పప్పులో అనేక ప్రోటీన్లు ఉంటాయి. ఇవన్నీ వృక్ష సంబంధ ప్రోటీన్లు. కనుక నాన్ వెజ్ తినని వారు ప్రోటీన్లను ఈ పప్పు ద్వారా పొందవచ్చు. ఇవి కండరాల మరమ్మత్తులకు, నిర్మాణానికి సహాయం చేస్తాయి. కోల్పోయిన శక్తిని తిరిగి పొందేలా చేస్తాయి. కణజాల అభివృద్ధికి దోహదం చేస్తాయి. కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. పుచ్చ గింజల పప్పులో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. మన శరీరంలో ఉండే కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తాయి. దీంతో బీపీ తగ్గుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. రోజూ పుచ్చ గింజల పప్పును తింటే హృదయ సంబంధ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఈ పప్పు ఎంతగానో మేలు చేస్తుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది.

**డయాబెటిస్ ఉంటే..**

పుచ్చ గింజల పప్పులో జింక్, ఐరన్, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. రోగ నిరోధక వ్యవస్థ కణాలు నిర్మాణం అయ్యేలా చేస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. రోగాలను తగ్గేలా చేస్తుంది. గాయాలు, పుండ్లు త్వరగా నయం అవుతాయి. సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు, జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. పుచ్చ గింజల పప్పులో ఉండే ప్రోటీన్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు షుగర్ ఉన్నవారికి ఎంతగానో మేలు చేస్తాయి. ఈ పప్పును తింటే షుగర్ లెవల్స్ పెరగవు. పైగా ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఎలాంటి జంకు లేకుండా పుచ్చ గింజల పప్పును రోజూ గుప్పెడు మోతాదులో తినవచ్చు. దీంతో షుగర్ నియంత్రణలో ఉంటుంది.

**ఎముకల ఆరోగ్యానికి..**

పుచ్చ గింజల పప్పులో మెగ్నిషియం, ఫాస్ఫరస్, కాపర్ అధికంగా ఉంటాయి కనుక ఈ పప్పును తింటే ఎముకల సాంద్రత పెరుగుతుంది. ఎముకలు నిర్మాణమవుతాయి. విరిగిన ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. వృద్ధాప్యంలో ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధ వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చు. ఈ పప్పును తింటే అందులో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్ధకం తగ్గేలా చేస్తుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. పుచ్చ గింజల పప్పును రాత్రి పూట గుప్పెడు మోతాదులో నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో తినాలి. దీంతో శరీరానికి శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. రోజంతా శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. నీరసం, అలసట ఉండవు. ఇలా పుచ్చ గింజల పప్పు మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు. కాబట్టి వీటిని రోజూ తినాలి.

# వర్షాకాలంలో రోజూ తేనెను తప్పనిసరిగా తీసుకోవాల్సిందే.. ఎందుకంటే..?

ప్రకృతి మనకు అందించిన అనేక సహజసిద్ధమైన ఆహారాల్లో తేనె కూడా ఒకటి. ఆయుర్వేదంలో తేనెకు ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. అనేక రకాల వ్యాధులను నయం చేసేందుకు ఔషధంగా తేనెను ఉపయోగిస్తారు. ఇతర మూలికలతో దీన్ని కలిపి తీసుకుంటారు. తేనెలో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. అయితే వర్షాకాలంలో రోజూ తేనె తీసుకోవాలని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. తేనెలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఈ సీజన్‌లో మనకు కలిగే వ్యాధులను తగ్గించడంలో సహాయం చేస్తాయని అంటున్నారు. తేనెను రోజూ ఉదయం పరగడుపున ఒక టీస్పూన్ మోతాదులో తీసుకోవచ్చు. లేదా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి తాగవచ్చు. రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కలిపి కూడా తేనెను తీసుకోవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి.

**రోగ నిరోధక శక్తికి..**

తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు, అనేక రకాల బి విటమిన్లు, విటమిన్ సి, క్యాల్షియం, కాపర్, ఐరన్, మెగ్నిషియం, మాంగనీస్, ఫాస్ఫరస్, పొటాషియం, జింక్ వంటి మినరల్స్ సమృద్ధిగా లభిస్తాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. రోజూ ఉదయం పరగడుపునే తేనె తీసుకోవడం వల్ల శరీరం వ్యాధి నిరోధకశ శక్తిని పెంచుకుని రోగాలు, ఇన్ఫెక్షన్లపై పోరాటం చేస్తుంది. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. తేనె దగ్గుకు సహజసిద్ధమైన ఔషధంగా పనిచేస్తుంది. ఈ సీజన్‌లో చాలా మంది దగ్గు సమస్యతో బాధపడుతుంటారు. అలాంటి వారు పూటకు ఒక టీస్పూన్ చొప్పున తేనెను తీసుకుంటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. అలాగే జలుబు, గొంతులో గరగర, మంట, గొంతు నొప్పి వంటి సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

**జీర్ణ సమస్యలకు..**



వర్షాకాలంలో కలుషిత ఆహారం, నీరు వంటివి తీసుకోవడం వల్ల ఫుడ్ పాయిజనింగ్ అవుతుంది. విరేచనాలు తలెత్తుతాయి. అయితే తేనె వీటికి చక్కని పరిష్కారంగా పనిచేస్తుంది. తేనెను తీసుకుంటే జీర్ణ వ్యవస్థలో ఉండే క్రిములు నశిస్తాయి. దీంతో ఫుడ్ పాయిజనింగ్ నుంచి కోలుకుంటారు. జీర్ణ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణాశయంలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. వర్షాకాలంలో వచ్చే జీర్ణ సమస్యల నుంచి సురక్షితంగా ఉండవచ్చు. తేనె మన శరీరానికి సహజసిద్ధంగా శక్తిని అందిస్తుంది. ఉదయం తేనెను తీసుకోవడం వల్ల శరీరం ఉత్సాహంగా మారుతుంది. చురుగ్గా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. రోజంతా శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. నీరసం, అలసట తగ్గుతాయి. రోజంతా తిరిగే వారు లేదా శారీరక శ్రమ చేసేవారు ఉదయం తేనె తీసుకుంటే నీరసం, అలసట రాకుండా చూసుకోవచ్చు.

**శ్వాసకోశ సమస్యలకు..**

తేనెలో సహజసిద్ధమైన యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల శరీరంలో ఉండే బ్యాక్టీరియా, ఫంగస్ నశిస్తాయి. ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. గాయాలు, పుండ్లు త్వరగా మానిపోతాయి. చర్మ సమస్యలు, ఇన్‌ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు. వర్షాకాలం సీజన్‌లో చాలా మందికి చర్మ సమస్యలు వస్తుంటాయి. కానీ తేనె తీసుకుంటే చర్మానికి రక్షణ లభిస్తుంది. శ్వాసకోశ సమస్యలను తగ్గించడంలో తేనె అద్భుతంగా పనిచేస్తుంది. తేనెను తీసుకుంటే దగ్గు, జలుబు తగ్గిపోతాయి. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గాలి సరిగ్గా లభిస్తుంది. ఈ విధంగా ఈ సీజన్‌లో తేనెను తీసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## ఇండియన్ రైల్వే సంచలన నిర్ణయం..

# వారి కోసం స్పెషల్ కంపార్ట్‌మెంట్స్



ఈ కంపార్ట్‌మెంట్‌లో సౌకర్యవంతమైన సీటింగ్ విధానాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇందులో మూడు సీట్ల బెంచీలు, రెండు సీట్ల బెంచీలు ఉన్నాయి. మొత్తం 13 సీట్ల కెపాసిటీతో, రద్దీ టైమ్‌లో మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తుంది. స్టెయిన్‌లెస్ స్టీల్ ట్యూబులర్ పార్టిషన్లు ఏర్పాటు చేశారు.. భారత రైల్వే.. ప్రపంచంలోనే ఇది నాలుగో స్థానంలో ఉంది. భారత్‌లో అతిపెద్ద రవాణా వ్యవస్థ ఇది. ప్రతి రోజు లక్షలాది మంది రైళ్లలో ప్రయాణిస్తున్నారు. అయితే ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతూనే ఉంటుంది. ఇండియన్ రైల్వేస్ ) రోజూ కోట్లాది మందిని గమ్యస్థానాలకు చేర్చుతోంది. ఇక రైల్వే శాఖ వృద్ధులు, దివ్యాంగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారిస్తోంది. వారి కోసం ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తుంటుంది. తాజాగా సెంట్రల్ రైల్వే జోన్, ముంబైలోని సబర్బన్ రైలు నెట్‌వర్క్‌లో వృద్ధుల కోసం ప్రత్యేక కంపార్ట్‌మెంట్‌ను ఏర్పాటు చేసి సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

**సీనియర్ సిటిజన్ల కోసం స్పెషల్ కంపార్ట్‌మెంట్:** ఇక రైలులో ప్రయాణించే వృద్ధులకు స్పెషల్ కాంపార్ట్‌మెంట్‌ను ఏర్పాటు చేయనుంది. ముంబై సబర్బన్ నెట్‌వర్క్‌లోని 'ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ రైలులో ఈ సదుపాయం కల్పించనున్నట్లు సెంట్రల్ రైల్వే తెలిపింది. రైల్వే బోర్డు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ప్రయాణికుల రద్దీ సమయాల్లో వయసు పైబడిన వారికి ప్రయాణాన్ని సౌకర్యంగా చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. అయితే ఇది ఒక పైలట్ ప్రాజెక్ట్ మాత్రమే. ఇది విజయవంతం అయితే త్వరలో దశల వారీగా దేశ వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ముంబై వైపు నుంచి ఆరో కోచ్‌లోని లగేజ్ వ్యాన్‌ను సీనియర్ సిటిజన్ల విభాగంగా మార్చారు. ఈ కంపార్ట్‌మెంట్‌ను మాతుంగ వర్క్‌షాప్‌లో తయారు చేశారు. వృద్ధులు ఈజీగా రైలు ఎక్కడానికి, దిగడానికి వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సౌకర్యవంతమైన సీటింగ్ ఏర్పాట్లు: ఇదిలా ఉండగా, ఈ కంపార్ట్‌మెంట్‌లో వృద్ధులకు సౌకర్యవంతమైన సీటింగ్ విధానాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇందులో మూడు సీట్ల బెంచీలు, రెండు సీట్ల బెంచీలు ఉన్నాయి. మొత్తం 13 సీట్ల కెపాసిటీతో, రద్దీ టైమ్‌లో వృద్ధులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తుంది. స్టెయిన్‌లెస్ స్టీల్ ట్యూబులర్ పార్టిషన్లు ఏర్పాటు చేశారు. వీటిలో ఐ-లెవల్ ప్యానెల్స్, అలాగే పట్టుకోవడానికి వీలుగా గ్రాబ్ పోల్స్ ఉంటాయి. నిలబడినప్పుడు లేదా కదులుతున్నప్పుడు పట్టుకోవడానికి వీలుగా డోర్ వద్ద ఖర్నాల్ వర్టికల్ గ్రాబ్ పోల్స్ కూడా ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో సేఫ్టీని పెంచడానికి డోర్ ఫ్రేమ్స్ కింద ఎమర్జెన్సీ నిచ్చెనలు కూడా అమర్చారు.

# 50 శాతం సుంకాలతో బ్రెజిల్‌పై అమెరికా రివెంజ్

## బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ఆతిథ్యమిచ్చిన బ్రెజిల్



రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా. ట్రంప్ రాజా తలచుకుంటే సుంకాలకు కరువా. టారిఫ్‌ల కొరడాతో ఛెళ్లుఛెళ్లుమని బాదేస్తున్న అమెరికా అధ్యక్షుడు.. బ్రెజిల్‌కి బంపరాఫర్ ఇచ్చారు. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ఆతిథ్యమిచ్చిన ఆ దేశంపై 50 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. మీటింగ్ పెట్టినందుకు... రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా. ట్రంప్ రాజా తలచుకుంటే సుంకాలకు కరువా. టారిఫ్‌ల కొరడాతో ఛెళ్లుఛెళ్లుమని బాదేస్తున్న అమెరికా అధ్యక్షుడు.. బ్రెజిల్‌కి బంపరాఫర్ ఇచ్చారు. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ఆతిథ్యమిచ్చిన ఆ దేశంపై 50 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. మీటింగ్ పెట్టినందుకు, తనను తిట్టినందుకు పన్నులేశారంటే బాగోదుగా.. అందుకే మరో సాకు వెతుక్కున్నారు ట్రంప్. నవ్విపోదురుగాక అన్నట్లే ఉంది ట్రంప్ వ్యవహారం. బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారోని వేధిస్తున్నారనే ఆరోపణలతో ఆ దేశంపై 50 శాతం సుంకం విధించారు. ఈమధ్యే అమెరికా విధానాలను వ్యతిరేకించే బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనంగా 10 శాతం అదనపు సుంకం విధిస్తానని ట్రంప్ హెచ్చరించారు. దీనికి బ్రెజిల్ ప్రెసిడెంట్ సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు. ఈ ప్రపంచానికి చక్రవర్తి అవసరం లేదంటూ బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా గట్టి కౌంటర్ ఇచ్చారు. దీంతో ట్రంప్ ఇగో హర్ట్ అయింది. బ్రెజిల్‌పై విధించిన 50 శాతం సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు అమెరికా అధ్యక్షుడు. స్వేచ్ఛా ఎన్నికలపై బ్రెజిల్ దాడులు చేస్తోందని ఆరోపించిన ట్రంప్.. దీనికి ప్రతీకారం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. బోల్సోనారోపై జరుగుతున్న విచారణని నిలిపివేయాలని డిమాండ్‌చేశారు. బ్రెజిల్ వాణిజ్య విధానాలపై ఎంక్వయిరీ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. అయితే కెనడా తర్వాత అమెరికాకు అతిపెద్ద ఉక్కు ఎగుమతిదారుగా ఉన్న బ్రెజిల్.. ట్రంప్ చర్యలను చట్టపరంగానే ఎదుర్కుంటామంటోంది. మరోవైపు.. బ్రెజిల్‌లోని యూఎస్ రాయబార కార్యాలయం బోల్సోనారోకు మద్దతు ప్రకటించింది. బోల్సోనారో, ఆయన కుటుంబసభ్యులు అమెరికాకు బలమైన భాగస్వాములని ఓ ప్రకటన విడుదల చేసింది. వారిపై, ఆయన అనుచరులపై జరుగుతున్న రాజకీయ హింస సిగ్గు చేటని, ప్రజాస్వామ్య సంప్రదాయాలను అగౌరవపరచడమేనని విమర్శించింది. దీన్ని బ్రెజిల్ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ ప్రకటనపై విచారణకు రావాలని యూఎస్ రాయబారిని ఆదేశించింది. 2020లో బ్రెజిల్‌లో జరిగిన ఎన్నికల్లో బోల్సోనారో ఓడిపోయారు. ఆ సమయంలో దేశంలో జరిగిన హింసాత్మక ఘటనల్లో ఆయన పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మాజీ అధ్యక్షుడితో పాటు మరో 33 మందిపై అభియోగాలు నమోదయ్యాయి. అక్కడి సుప్రీంకోర్టు ప్యానెల్‌లో జరుగుతున్న విచారణలో కుట్ర నిజమని తేలితే శిక్ష పడుతుంది.

# మీరు పెట్రోల్ బంకుల్లో ఇంధనం వేసుకుంటున్నారా?

## ఇవి తప్పకుండా తెలుసుకోండి.. లేకుంటే భారీ నష్టమే!



ఎందుకంటే పెట్రోల్, డీజిల్‌లో కల్తీ కేసులు చాలా వెలుగులోకి వచ్చాయి. మీరు మీ కారులో కల్తీ పెట్రోల్-డీజిల్ ఉపయోగిస్తే, ఇంజిన్ జీవితకాలం తగ్గిపోతుంది. ఇతర భాగాలు కూడా ప్రతికూలంగా ప్రభావితమవుతాయి. అందువల్ల ఇంధన బంకులో పెట్రోల్-డీజిల్ నింపేటప్పుడు కొన్ని.. ఈ రోజుల్లో చాలా బంకుల్లో పెట్రోల్, డీజిల్ కల్తీ జరుగుతుంది. కల్తీపై వాహనదారులు ఆందోళనకు దిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఏదైనా వాహనం ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడానికి అనేక విషయాలను జాగ్రత్తగా చూసుకోవాలి. లేకుంటే ఖర్చులు బాగా పెరిగిపోయే ప్రమాదముంది. వీటిలో ఒకటి పెట్రోల్-డీజిల్. వాహనాలు పెట్రోల్, డీజిల్ శక్తితో మాత్రమే నడుస్తాయి. అందువల్ల మీరు మీ కారులో గానీ, బైక్‌లో గానీ బంకుల్లో పెట్రోల్-డీజిల్ వేసుకునేటప్పుడు కొన్ని విషయలను తెలుసుకోవడం చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు. ఎందుకంటే పెట్రోల్, డీజిల్‌లో కల్తీ కేసులు చాలా వెలుగులోకి వచ్చాయి.

మీరు మీ కారులో కల్తీ పెట్రోల్-డీజిల్ ఉపయోగిస్తే, ఇంజిన్ జీవితకాలం తగ్గిపోతుంది. ఇతర భాగాలు కూడా ప్రతికూలంగా ప్రభావితమవుతాయి. అందువల్ల ఇంధన బంకులో పెట్రోల్-డీజిల్ నింపేటప్పుడు కొన్ని విషయాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యమంటున్నారు టెక్ నిపుణులు. అనేక ఇంధన బంకులలో లాభాల కోసం పెట్రోల్, డీజిల్‌ను కల్తీ చేస్తున్నారు. దీనివల్ల వినియోగదారులకు నష్టం వాటిల్లుతోంది. ఇంధన కేంద్రాలు చౌకైన, సులభంగా లభించే ద్రవాన్ని కలిపి పెట్రోల్, డీజిల్ పరిమాణాన్ని పెంచుతాయి.

పెట్రోల్లో ఏం కలుపుతారు?: సాధారణంగా నాఫ్తాను పెట్రోల్‌లో కలుపుతారు. నాఫ్తా ఒక పెట్రోకెమికల్, పెట్రోల్ లాగా కనిపిస్తుంది. అయితే, దాని ధర తక్కువగా ఉంటుంది. అందుకే దానిని పెట్రోల్‌లో కలిపి అమ్ముతారు. ఇంజిన్ జీవితకాలం తగ్గడం ప్రారంభమవుతుంది. ? వాహనం అకస్మాత్తుగా ఆగిపోతుంది. ? సైలెన్సర్, స్పార్క్ ప్లగ్ దెబ్బతింటాయి. ? వాహనం పికప్ తగ్గుతుంది.

ఎల్లప్పుడూ గుర్తింపు పొందిన ఇంధన స్టేషన్ నుండి మాత్రమే పెట్రోల్ లేదా డీజిల్ వేసుకోండి. ఇంధనం నింపే ముందు మీటర్‌ను తనిఖీ చేయండి. ప్రిస్క్రిప్షన్ తీసుకోకుండా వెళ్లవద్దు.

పెట్రోల్, డీజిల్ సాంద్రతను ఎలా తనిఖీ చేయాలి? ? శుభ్రమైన కంటైనర్‌లో ఇంధనాన్ని పోయాలి. ? పెట్రోల్-డీజిల్ నమూనాలో హైడ్రోమీటర్‌ను వేయండి. ? పెట్రోల్ సాంద్రత 730 నుండి 800 మధ్య ఉంటుంది. అటువంటి ఇంధనాన్ని స్వచ్ఛమైనదిగా పరిగణిస్తారు. ? డీస్నీటి సాంద్రత 730 కంటే తక్కువ, 800 కంటే ఎక్కువ ఉంటే, అటువంటి ఇంధనం కల్తీ కావచ్చు. ? డీజిల్ సాంద్రత 830 నుండి 900 మధ్య ఉంటుంది.

# అదృష్టం అంటే ఇదేనేమో.. కేవలం లక్ష పెట్టుబడితో రూ.1.5 కోట్ల రాబడి



ఈ కంపెనీ షేరు ధర ప్రస్తుతం 1100 పైన నడుస్తోంది. కానీ ఒకప్పుడు ఈ షేరు రూ.10 కంటే తక్కువ ధరకే లభించేదని మీకు తెలుసా ? ఇప్పుడు ఈ షేరులో సకాలంలో పెట్టుబడి పెట్టి ఓపికగా ఉన్న వారికి.. స్టాక్ మార్కెట్లో హెచ్చుతగ్గులు సర్వసాధారణం. కానీ దీర్ఘకాలంలో భారీ లాభాలను ఇచ్చే కొన్ని స్టాక్‌లు ఉన్నాయి. అలాంటి వాటిలో ఒకటి మద్యం తయారు చేసే అసోసియేటెడ్ ఆల్కహాల్స్ అండ్ బెవరేజెస్ లిమిటెడ్. ఈ కంపెనీ స్టాక్ గత కొన్ని సంవత్సరాలుగా పెట్టుబడిదారులకు మల్టీబ్యాగర్ రాబడిని ఇచ్చింది. ఈ స్టాక్‌లో లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టిన ఎవరైనా నేడు లక్షాధికారి అయ్యారు. ఈ కంపెనీ షేరు ధర ప్రస్తుతం 1100 పైన నడుస్తోంది. కానీ ఒకప్పుడు ఈ షేరు రూ.10 కంటే తక్కువ ధరకే లభించేదని మీకు తెలుసా ? ఇప్పుడు ఈ షేరులో సకాలంలో పెట్టుబడి పెట్టి ఓపికగా ఉన్న వారికి కోట్ల విలువైన ఆస్తిగా మారింది. బుధవారం స్టాక్ మార్కెట్ స్వల్పంగా క్షీణించింది. అసోసియేటెడ్ ఆల్కహాల్స్ షేర్లు దాదాపు రూ.1,175.90 వద్ద ట్రేడవుతున్నాయి. గత ఒక సంవత్సరంలో ఈ స్టాక్ దాదాపు 74% రాబడిని ఇచ్చింది. ఒక సంవత్సరం క్రితం దీని ధర రూ,678 కాగా, ఇప్పుడు అది రూ.1180కి చేరుకుంది. ఈ కాలంలో ఈ స్టాక్ 52 వారాల గరిష్ట స్థాయి 1496కి కూడా చేరుకుంది. రెండు సంవత్సరాల గురించి మాట్లాడుకుంటే ఈ కాలంలో అది దాదాపు 180% రాబడిని ఇచ్చింది. అంటే, ఒక పెట్టుబడిదారుడు రెండు సంవత్సరాల క్రితం దానిలో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే నేడు దాని విలువ రూ.2.80 లక్షలు ఉండేది. మరోవైపు ఐదు సంవత్సరాలలో ఇది 368% వృద్ధిని నమోదు చేసింది. ఐదు సంవత్సరాల క్రితం రూ.1 లక్ష పెట్టుబడి ఇప్పుడు రూ. 4.68 లక్షలకు పెరిగింది .

**లక్ష ఉన్నవారు నేడు లక్షాధికారులు:** ఈ స్టాక్ 11 సంవత్సరాల పనితీరును పరిశీలిస్తే.. ఫిబ్రవరి 2014లో ఈ కంపెనీ వాటా కేవలం రూ.9 మాత్రమే. నేడు అదే వాటా రూ.1180కి చేరుకుంది. అంటే ఇది 13,000% కంటే ఎక్కువ రాబడిని ఇచ్చింది. అంటే 11 సంవత్సరాల క్రితం ఎవరైనా ఈ స్టాక్‌లో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే నేడు దాని విలువ రూ. 1.30 కోట్ల కంటే ఎక్కువగా ఉండేది. కేవలం లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టడం ద్వారా లక్షాధికారి కావడానికి ఇంతకంటే మంచి ఉదాహరణ మరొకటి లేదు.

# మగువలకు బిగ్ షాక్.. నేడు మళ్లీ పెరిగిన బంగారం ధర!







మగువలకు బిగ్ షాక్ తగిలింది. తగ్గుతూ వస్తుంది అనుకున్న బంగారం ధర నేడు మరోసారి పెరుగుతూ బంగారం ప్రియులను నిరాశకు గురి చేసింది. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనీకి లేదు. చాలా మంది ఎక్కువగా కొనడానికి ఇష్టపడే దాంట్లో బంగారమే ముందుంటుంది. మగువలకు బిగ్ షాక్..మళ్లీ పెరిగిన బంగారం ధర! మగువలకు బిగ్ షాక్ తగిలింది. తగ్గుతూ వస్తుంది అనుకున్న బంగారం ధర మరోసారి పెరుగుతూ బంగారం ప్రియులను నిరాశకు గురి చేసింది. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనీకి లేదు. చాలా మంది ఎక్కువగా కొనడానికి ఇష్టపడే దాంట్లో బంగారమే ముందుంటుంది. ఇక త్వరలో శ్రావణ మాసం కూడా ప్రారంభం అవుతుండటంతో చాలా మంది శుభకార్యాలు చేస్తుంటారు. దీంతో ఇప్పుడే గోల్డ్ కొనుగోలు చేయాలని భావిస్తుంటారు. ఇలాంటి సమయంలో బంగారం ధర పెరగడం వారికి నిరాశకు గురి చేస్తుంది. మగువలకు బిగ్ షాక్..మళ్లీ పెరిగిన బంగారం ధర! మగువలకు బిగ్ షాక్ తగిలింది. తగ్గుతూ వస్తుంది అనుకున్న బంగారం ధర మరోసారి పెరుగుతూ బంగారం ప్రియులను నిరాశకు గురి చేసింది. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనీకి లేదు. చాలా మంది ఎక్కువగా కొనడానికి ఇష్టపడే దాంట్లో బంగారమే ముందుంటుంది. ఇక త్వరలో శ్రావణ మాసం కూడా ప్రారంభం అవుతుండటంతో చాలా మంది శుభకార్యాలు చేస్తుంటారు. దీంతో ఇప్పుడే గోల్డ్ కొనుగోలు చేయాలని భావిస్తుంటారు. ఇలాంటి సమయంలో బంగారం ధర పెరగడం వారికి నిరాశకు గురి చేస్తుంది.

ప్రస్తుతం గోల్డ్ రేట్స్ అనేవి ఆకాశాన్నంటుతున్నాయి. రోజు రోజుకు ధరలు పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇప్పటికే గోల్డ్ రేట్స్ లక్షమార్క్ దాటిన విషయం తెలిసిందే. కాగా, నేడు బుధ వారం అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. జూలై 9, 2025న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.98,850 గా ఉండగా,22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.90,610గా ఉంది.

జూలై 9, 2025 మంగళ వారం (నిన్న)24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.98,840గా ఉండగా,నేడు రూ.10 పెరగడంతో గోల్డ్ రేట్ రూ.98,850గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర నిన్న రూ.90,600గా ఉండగా, నేడు రూ.10 పెరగడంతో గోల్డ్ రేట్ రూ.90,610గా ఉంది.

ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..



హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.98,850 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.90,610 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,19,800లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,850 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.90,610లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,19,800 లుగా ఉంది. వరంగల్ జిల్లాలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,850, 22 క్యారెట్ల ధర రూ.90,610లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,19,800లుగా ఉంది.

# హెచ్‌డీఎఫ్‌సీ వినియోగదారులకు బిగ్ రిలీఫ్.. బ్యాంకు కీలక నిర్ణయం..!

మీరు రుణం తీసుకోవాలని ప్లాన్ చేస్తుంటే, ఇది అనుకూలమైన సమయం కావచ్చు. ఈ తగ్గింపు కస్టమర్లకు స్వల్ప ఉపశమనం కలిగించవచ్చని నిపుణులు అంటున్నారు. కానీ వడ్డీ రేట్లలో హెచ్చుతగ్గులు, రుణ నిబంధనలను బట్టి వాస్తవ పొదుపులు మారవచ్చు. అలాగే.. దేశంలోని అతిపెద్ద బ్యాంక్ తన కస్టమర్లకు పెద్ద బహుమతిని ఇచ్చింది. మీరు బ్యాంక్ నుండి గృహ రుణం తీసుకుంటే మీకు పెద్ద ఉపశమనం లభిస్తుంది. బ్యాంక్ వడ్డీ రేట్లను తగ్గించింది. ఈ తగ్గింపు అమలులోకి వచ్చాయి. భారతదేశపు అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు తన(మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్ రేట్లను తగ్గించింది. దీని కారణంగా మీ గృహ రుణ %జువీ×% తగ్గనుంది. కొత్త వడ్డీ రేట్లు వివిధ కాలపరిమితి రుణ రేట్లపై వర్తిస్తాయని బ్యాంక్ తెలిపింది. HDFC బ్యాంక్ MCLRలో 30 బేసిస్ పాయింట్లు (0.05% నుండి 0.30% వరకు) తగ్గింపును ప్రకటించింది. ఈ మార్పు గృహ రుణాలు, ఆటో రుణాలు, ఇతర రుణాల వడ్డీ రేట్లను ప్రభావితం చేస్తుంది. కొత్త రేట్లు జూలై 7, 2025 నుండి అమలులోకి వచ్చాయి.

1 సంవత్సరం గతంలో ఇది 9.10% ఉండగా, ఇప్పుడు అది 8.80%కి తగ్గింది (30 బేసిస్ పాయింట్ల తగ్గింపు)

6 నెలల గతంలో ఇది 8.95%గా ఉండగా, ఇప్పుడు అది 8.75%కి తగ్గింది (20 బేసిస్ పాయింట్ల తగ్గింపు)

3 నెలల గతంలో ఇది 8.70%, ఇప్పుడు అది 8.65%కి తగ్గింది (5 బేసిస్ పాయింట్ల తగ్గింపు)

1 నెల గతంలో ఇది 8.60% ఉండగా, ఇప్పుడు అది 8.55%కి తగ్గింది (5 బేసిస్ పాయింట్ల తగ్గింపు)

**గృహ రుణాలు, ఇతర రుణాలపై ప్రభావం:** గృహ రుణాలు సాధారణంగా 1-సంవత్సరంతో అనుసంధానిస్తారు. ఈ తగ్గింపు గృహ రుణ వినియోగదారులపై అత్యధిక ప్రభావాన్ని చూపుతుంది. ఇది మాత్రమే కాదు, వడ్డీ రేట్లు తగ్గడం వల్ల గృహ రుణాలు ఇప్పుడు మరింత సరసమైనవిగా మారతాయి. ఆటో రుణాలు, వ్యక్తిగత రుణాలు వంటి ఇతర రుణ సౌకర్యాల ఖర్చు కూడా తగ్గవచ్చు. అయితే, గృహ రుణం తీసుకొని ఫ్లోటింగ్ రేటుపై ఉన్నవారికి వారి నెలవారీ తగ్గవచ్చు. రూ. 50 లక్షల గృహ రుణంపై 0.30% తగ్గింపు రుణ కాలపరిమితిని బట్టి నెలవారీ లో రూ. 1500-2000 వరకు ఆదా అవుతుంది. ఈ తగ్గింపు రుణ వినియోగదారులకు



ఉపయోగమే. ఎందుకంటే రుణ ఖర్చును తగ్గిస్తుంది. ఈ నిర్ణయం ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యత పెరుగుదలకు, వినియోగదారుల వ్యయాన్ని ప్రోత్సహించడానికి సంకేతం కావచ్చు. అయితే, రెపో రేటుతో అనుసంధానించిన రుణాలు ఉన్నవారికి ఈ తగ్గింపు ప్రయోజనం లభించదు. మీరు రుణం తీసుకోవాలని ప్లాన్ చేస్తుంటే, ఇది అనుకూలమైన సమయం కావచ్చు. ఈ తగ్గింపు కస్టమర్లకు స్వల్ప ఉపశమనం కలిగించవచ్చని నిపుణులు అంటున్నారు. కానీ వడ్డీ రేట్లలో హెచ్చుతగ్గులు, రుణ నిబంధనలను బట్టి వాస్తవ పొదుపులు మారవచ్చు.

# రూ.50 వేలకే అద్భుతమైన ఎలక్ట్రిక్ స్కూటర్.. లైసెన్స్ అవసరం లేదు.. ఇబ్బంది లేదు.. మైలేజీ అదుర్స్!



ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ పనితీరు మునుపటి కంటే మరింత మెరుగ్గా మారింది. ఉపయోగించిన నగరాల ప్రకారం.. దీనిని 3 మోడళ్లలో విడుదల చేశారు. ప్రత్యేకత ఏమిటంటే కొత్త ఈవా 2025 గరిష్ట వేగం గంటకు 25 కి.మీ. అలాగే.. ఎలక్ట్రిక్ వాహనాల హవా పెరిగిపోతోంది. మార్కెట్లో రోజురోజుకు సరికొత్త ఎలక్ట్రిక్ స్కూటర్లు అందుబాటులోకి వస్తున్నాయి. జలియో-ఇ మొబిలిటీ తన ఈవా ఎలక్ట్రిక్ స్కూటర్ కొత్త అప్‌డేట్ వెర్షన్‌ను విడుదల చేసింది. ఫేస్‌లిఫ్ట్ మోడల్‌తో ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ పనితీరు మునుపటి కంటే మరింత మెరుగ్గా మారింది. ఉపయోగించిన నగరాల ప్రకారం.. దీనిని 3 మోడళ్లలో విడుదల చేశారు. ప్రత్యేకత ఏమిటంటే కొత్త ఈవా 2025 గరిష్ట వేగం గంటకు 25 కి.మీ. అలాగే ఇది ఒకే ఛార్జ్‌పై 120 కి.మీ వరకు ప్రయాణించగలదు. ఈ వేగంతో స్కూటర్‌ను నడపడానికి డ్రైవింగ్ లైసెన్స్ అవసరం లేదు. దానిని వద్ద నమోదు చేసుకోవలసిన అవసరం కూడా లేదు. ఈవా ఎలక్ట్రిక్ స్కూటర్ 150 %ఎఎ% మంచి గ్రౌండ్ క్లియరెన్స్ కలిగి ఉంది. ఇది కఠినమైన రోడ్లపై కూడా సులభంగా ప్రయాణిస్తుంది. ఈ స్కూటర్ పవర్‌ఫుల్ 60/72 దీూణజ మోటారును కలిగి ఉంది. ఇది పూర్తిగా ఛార్జ్ అయిన తర్వాత 1.5 యూనిట్ల విద్యుత్తును వినియోగిస్తుంది. ఈ స్కూటర్ 85 కిలోల బరువు ఉంటుంది. అలాగే 150 కిలోల వరకు భారాన్ని మోయగల సామర్థ్యం ఉంటుంది. అంటే దానిపై ఇద్దరు వ్యక్తులు హాయిగా ప్రయాణించవచ్చు.

**ఎలక్ట్రిక్ స్కూటర్ 120 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదు:** ఈ స్కూటర్‌ను కంపెనీ లిథియం-అయాన్, జెల్ బ్యాటరీ వేరియంట్లలో అందిస్తోంది. లిథియం-అయాన్ వేరియంట్లలో60V/30AH మోడల్ ధర రూ.64,000. ఇది 90-100 కి.మీ. అయితే 74%ఎ/32గూ౧% వెర్షన్ రూ.69,000 ధర గల మోడల్ 120 కి.మీ. జెల్ బ్యాటరీ వేరియంట్లలో 60V/32AH మోడల్ ధర రూ.50,000, ఇది 80 కి.మీ. అలాగే 72 వెర్షన్ ధర రూ.54,000. ఇది 100 కి.మీ.

**ఛార్జింగ్ సమయం, ఫీచర్లు:** స్కూటర్ ఛార్జింగ్ సమయం బ్యాటరీని బట్టి మారుతుందని గమనించాలి. లిథియం-అయాన్ బ్యాటరీ ఛార్జ్ చేయడానికి దాదాపు నాలుగు గంటలు పడుతుంది. జెల్ బ్యాటరీ పూర్తిగా ఛార్జ్ కావడానికి 8 నుండి 10 గంటలు పడుతుంది. హైడ్రాలిక్ షాక్ అబ్జార్బర్‌లు అందించింది కంపెనీ. ఇది డిజిటల్ డిస్‌ప్లే, డేటైమ్ రన్నింగ్ లైట్లు, కీలెస్ డ్రైవ్, యాంటీ-థెఫ్ట్ అలారం, పార్కింగ్ గేర్, ఛార్జింగ్ పోర్ట్, ప్యాసింజర్ ఫుట్‌రెస్ట్ వంటి అనేక సౌకర్యాలను కలిగి ఉంది. స్కూటర్ మునుపటిలాగే నీలం, బూడిద, తెలుపు, నలుపు రంగు ఎంపికలలో అందుబాటులో ఉంది.

**ఎలక్ట్రిక్ స్కూటర్ వారంటీ:** మంచి విషయం ఏమిటంటే కంపెనీ ఈ స్కూటర్‌పై రెండేళ్ల వారంటీని, అన్ని బ్యాటరీ వేరియంట్‌లపై ఒక సంవత్సరం వారంటీని ఇస్తోంది. ఈ కంపెనీ ZELIO E మొబిలిటీ 2021 లో ప్రారంభమైంది. అలాగే ఇప్పటివరకు దీనికి 2 లక్షలకు పైగా కస్టమర్లు ఉన్నారు. దీనికి ఇప్పటివరకు దేశంలో 400 డీలర్ స్టోర్‌లు ఉన్నాయి. 2025 చివరి నాటికి డీలర్‌షిప్‌ల సంఖ్యను 1,000 కి పెంచాలని కంపెనీ కోరుకుంటోంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com